ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 295, పేజీలు : 10+4 వెల : 6.50


ఢిల్లీ లిక్కర్ కేసు.. అభిషేక్‌కు 14 రోజుల

## జ్యుడీషియల్ కస్టడీ

2లో

ఎంపి రఘురామకృష్ణంరాజుకు

## సిట్ నోటీసులు




మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌ని జాగ్రత్తగా చదవండి.




ఇసి గోయల్ నియామకం తీరు

## సరైనదేనా?

### కేంద్రాన్ని మళ్లీ ప్రశ్నించిన 'సుప్రీం'

**న్యూఢిల్లీ, నవంబరు 24:** కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ల నియామకంలో వ్యవహరిస్తున్న తీరుపై రెండు రోజులుగా నిప్పులు చెరుగుతున్న సుప్రీంకోర్టు గురువారం మరోసారి అదేస్థాయిలో స్పందించింది. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌ను నియమిస్తూ కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పు బట్టింది. కేంద్రఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌ను మెరుపు వేగంతో నియమించాల్సిన అవసరం ఏమొచ్చిందని సుప్రీంకోర్టు కేంద్రాన్ని నిలదీసింది. ఎన్నికల కమిషనర్ల స్వతంత్ర ప్రతిపత్తిని విచారణ జరుపుతున్న ఐదుగురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం వరుసగా మూడవ రోజు ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల కమిషనర్‌గా మాజీ ఐఎఎస్ అధికారి అరుణ్‌గోయల్ నియామకానికి సంబంధించిన ఫైల్లను తమ ముందు ఉంచాలని బుధవారం ఆదేశాలు ఇచ్చింది. దీంతో కేంద్రం గురువారం సదరు ఫైళ్లను సుప్రీంకోర్టుకు అందించింది. ≫2

# వేడి, వాడిగా అసెంబ్లీ!



### ఇడి, ఐటి దాడుల నేపథ్యంలో వచ్చేనెల నిర్వహణకు సిఎం కెసిఆర్ సిద్ధం

### వారం రోజులు సమావేశాలు

### ఆర్థిక ఆంక్షలపై సర్కార్ ఆగ్రహం

### రూ.40వేల కోట్ల ఆదాయం తగ్గడంపై ప్రభుత్వం అసంతృప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్24:** రాష్ట్రంలో రాజకీయ అలజడి కొనసాగుతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఓ వైపు ఎమ్మెల్యేలకు ఎర కేసు,ఇంకోవైపు ఢిల్లీ మద్యం కేసు,మధ్యలో ఐటీ,ఈడీల దాడులు, విచారణలతో రాష్ట్రంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర వైఖరిని అసెంబ్లీ వేదికగా ఎండగట్టాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా వచ్చే నెల (డిసెంబర్)లో వారం రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని సిఎం కెసిఆర్ ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేంద్ర ఆంక్షలపై సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చించాలని భావిస్తున్నారు. ఆ మేరకు సమావేశాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డిని సిఎం ఆదేశించారు.కేంద్రం విధించిన ఆంక్షల కారణంగా రాష్ట్ర ఆదాయం రూ.40వేల కోట్ల వరకు తగ్గుతోందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అడ్డుకట్ట వేస్తోందని టిఆర్ఎస్ సర్కార్ ఆరోపిస్తోంది. దీంతో అన్ని విషయాలు ప్రజలకు తెలియజేసేందుకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. ఒక మంత్రి గ్రానైట్ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ జరపగా, అది ముగియకముందే మరో మంత్రి లక్ష్యంగా పెద్ద ఎత్తున ఆదాయపన్ను శాఖ దాడులు జరగడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. మరో మంత్రి కుటుంబ సభ్యులను,వ్యక్తిగత సహాయకుడిని కూడా ఈడీ విచారించింది.మరికొందరిపైనా ఈ సోదాలు కొనసాగే అవకాశం ఉందని టిఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత రాష్ట్ర రాజకీయాలు మరింం వేడెక్కే అవకాశం ఉంటుందని అందరూ భావించగా, అందుకు భిన్నంగా ఈడీ, ఐటీ,సిట్ కార్యకలాపాలు తీవ్రమయ్యాయి. సిబిఐ అడుగు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి అవసరం కావడంతో అది నేరుగా కేసులు నమోదు చేయలేకపోతుందని,లేకుంటే ఆ సంస్థ కూడా రాష్ట్రంలో చురుగ్గా ఉండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో డిసెంబర్‌లో జరగబోయే అసెంబ్లీ సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశం ఉంది. అసంబద్ధ ఆర్థిక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి,రాష్ట్రాల భవిష్యత్తుకు,ప్రగతికి ఆటంకంగా మారింది. ప్రతి ఆర్థిక సంవత్సరానికి ముందు కేంద్రం విడుదల చేసే బడ్జెట్ గణాంకాలను అనుసరించి రాష్ట్రాలు తమ తమ బడ్జెట్‌ను రూపొందించుకుంటాయి. ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు ప్రతి రాష్ట్రానికి ≫2



## ఇక బడుల్లో బయోమెట్రిక్

### 1 నుంచి అన్ని విద్యా సంస్థల్లో కొత్త విధానం

### మొదటి విడతలో ఉద్యోగులు, సిబ్బందికి అమలు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల్లోనూ డిసెంబర్ 1 నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్ తమప్పనిసరిగా అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఏడాది మొదటి దశలో కొన్ని సంస్థల్లో ఉద్యోగులు, సిబ్బందికి అమలు చేయనున్నారు. తరువాత విద్యార్థులకు కూడా అమలు చేయనున్నారు. అయితే ఇది కేంద్రం సూచించిన నేపథ్యంలో అన్ని విద్యా సంస్థల్లో అమలు చేయనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బయోమెట్రిక్ అటెండెన్స్‌ను ఉద్యోగులు, సిబ్బందితోపాటు.. విద్యార్థులకు కూడా అమలు చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ 1 నుంచే రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో కూడా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని ఈ నెలకొద్ది రోజుల క్రితం జరిగిన ఇంటర్ బోర్డు ≫2

## హైకోర్టు జడ్జిల బదలీకి సిఫారసు



### తెలంగాణ, ఎపి, తమిళనాడు నుంచి న్యాయమూర్తుల బదలీలు

### జస్టిస్ అభిషేక్‌రెడ్డిని మార్చవద్దని హైకోర్టు లాయర్ల ధర్నా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్24:** దేశంలోని పలు హైకోర్టుల జడ్జీలను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు హైకోర్టులకు చెందిన ఏడుగురు జడ్జీలను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం గురువారం నాడు సిఫారసు చేసింది.

తెలంగాణ హైకోర్టు నుంచి న్యాయమూర్తి జస్టిస్ కన్నెగంటి లలితను కర్ణాటక హైకోర్టుకు, తెలంగాణ హైకోర్టుకు చెందిన మరో జడ్జి జస్టిస్ నాగార్జున్‌ను మద్రాసు హైకోర్టుకు, మరో జడ్జీ జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డిని పట్నా హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. ఏపీ హైకోర్టు నుంచి న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్‌ను మద్రాసు హైకోర్టుకు,ఏపీ హైకోర్టుకు చెందిన మరో జడ్జి జస్టిస్ డి.రమేష్‌ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. మద్రాస్ హైకోర్టు నుంచి న్యాయమూర్తి జస్టిస్ వి.ఎం.వేలుమణిని కోల్‌కత్తా హైకోర్టుకు, మరో జడ్జీ జస్టిస్ టి.రాజాను రాజస్తాన్ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం పేర్కొంది. తెలంగాణ హైకోర్టు నుంచి జస్టిస్ అభిషేక్‌రెడ్డిని బదిలీ చేయొద్దని కోరుతూ హైకోర్టు లాయర్లు ధర్నాలు చేశారు, ఆందోళనలు చేపట్టారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా కలిసి వినతిపత్రం అందజేశారు. అయినప్పటికీ అభిషేక్‌రెడ్డి బదిలీ తప్పలేదు.

## స్వాధీనం సొమ్ము రూ.15 కోట్లు



### మల్లారెడ్డితో పాటు 16 మందికి ఐటీ నోటీసులు

### 28, 29 తేదీల్లో హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశం

### సోదాల్లో లభించిన సమాచారం ఇడికి అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్24:** తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఆస్తులపై జరిగిన ఆదాయ పన్ను శాఖ సోదాల్లో దాదాపు రూ.15 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఐటీ వర్గాలు వెల్లడించాయి. 22వ తేదీ ఉదయం మొదలైన ఐటీ సోదాలు గురువారం మధ్యాహ్నం ముగిశాయి. రెండున్నర రోజుల పాటు కొనసాగిన సోదాల్లో మల్లారెడ్డి వ్యాపార లావాదేవీల్లో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నట్టు గుర్తించామని ఐటీ వర్గాలు తెలిపాయి. మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, పీజీ సీట్ల విషయంలో విద్యార్థుల నుంచి దాదాపు రూ.135 కోట్ల డొనేషన్ల కింద వసూలు చేసినట్లు ఐటీశాఖ తెలిపింది. ఐటీ వర్గాల వెల్లడించిన ప్రాథమిక సమాచారం మేరకు మెడికల్,డెంటల్,ఫార్మసీ,ఇంజనీరింగ్ కాలేజీలు,ఆసుపత్రులు, స్థిరాస్థి వ్యాపారం తదితర ఆస్తులపై మల్లారెడ్డి సంస్థలకు చెందిన కార్యాలయాలు, సీఈవోలు,డైరెక్టర్లు,మల్లారెడ్డి కుమారులు, అల్లుడు, బంధువులు, స్నేహితుల ఇళ్లతో పాటు క్రాంతి బ్యాంకు చైర్మన్ ఇళ్లలోనూ తనిఖీలు నిర్వహించారు. సొసైటీ కింద నడుస్తున్న మల్లారెడ్డి విద్యా సంస్థల్లో నిబంధనలు తుంగలో తొక్కి కార్యకలాపాలు నిర్వహించినట్టు ప్రాథమికంగా గుర్తించారు. మల్లారెడ్డికి చెందిన అన్ని కాలేజీల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయని ఐటీ శాఖ వెల్లడించింది. 400 మందికి పైగా ఐటీ సిబ్బంది 65 బృందాలుగా ఏర్పడి... మల్లారెడ్డి ఆస్తులపై ఐటీ సోదాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్,ఒడిశా, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున అధికారులను ఐటీ శాఖ రప్పించింది. మరోవైపు సోదాలు ముగియడంతో ఈనెల 28,29(సోమ,మంగళవారాల్లో) తేదీల్లో హాజరై విచారణను ఎదుర్కోవాలని, ఐటీ అధికారుల ఎదుట హాజరు కావాలని మంత్రి మల్లారెడ్డితో పాటు 16 మందికి ఐటీ అధికారులు నోటీసులు ఇచ్చారు. మంత్రి మల్లారెడ్డి,ఆయన సోదరులు,కుమారులు, అల్లుడుతో పాటు ఇతర కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు,విద్యా సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఐటీ శాఖ సమన్లు జారీ చేసింది. పెద్ద సంఖ్యలో సమన్లు ఇవ్వాల్సి ఉండటంతో మరికొందరికి వేరే తేదీల్లో హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఆస్తుల లావాదేవీలతోపాటు ఆర్థిక లావాదేవీలవ్యవహారాలపై వీరందరినీ ఐటీ అధికారులు ≫2

### బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో

## మల్లారెడ్డిపై ఫిర్యాదు

2లో

విధులకు ఆటంకం కలిగించినందుకు ఫిర్యాదు చేసిన ఐటి అధికారులు

## ఐటి దాడులు నాకు కొత్తకాదు

### -మీడియాతో మంత్రి మల్లారెడ్డి



గురువారం మీడియాతో మంత్రి మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంవర్ 24 ప్రభాతవార్త:** నాకు ఐటీ దాడులు కొత్తేమి కాదని, 1994, 2008లలో తపై ఐటీ దాడులు జరిగాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. తాజాగా జరిగిన దాంతో మొత్తం మూడుసార్లు తనపై ఐటీ దాడులు జరిగాయని చెప్పారు. బోయిన్‌పల్లి జయానగర్ కాలనీలోని తన నివాసంలో విలేకరులతో ఆయన అల్లుడు, వ్యాపార భాగస్వాములపై ఐటీ దాడులు జరిగిన నేపథ్యంలో గురువారం మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి మంత్రి మల్లారెడ్డి మాట్లాడారు. గతంలో జరిగిన దాడులతో పొల్చితే ఈసారి జరిగిన దాడులు తీవ్ర మనస్తాపానికి గురిచేశాయని చెప్పారు. తనపై దాడులు చేయడంతోపాటు సీఆర్‌పీఎఫ్ బలగాలలో భయబ్రాంతులకు గుచిచేశాయని ఆరోపించారు. మూడు రోజుల పాటు జరిగిన దాడులలో కేవలం 28 లక్షలు మాత్రమే నతవద్ద లభించాయని, కోట్ల రూపాయలు లభిస్తాయని అధికారులు ఆశించారన్నారు.

బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు. తన కుమారుడితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. తన ఆస్తులపై దాడులు చసే సమయంలో తాను భార్యతో పాటు విదేశాల్లో ఉన్నానని మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. వృద్ధులైన తన తల్లితండ్రులను కూడా సోదాల పేరుతో ఇబ్బందులు పెట్టారని తెలిపారు. తన కుమార్తే కన్నీళ్లు పెట్టుకున్నా పట్టించుకోలేదని తెలిపారు.

# ఫారెస్టు అధికారి బలి.. ప్రభుత్వ వైఫల్యమే

### అనర్థాలకు దారి తీస్తున్న ప్రభుత్వ నాన్చుడు ధోరణి

### ఇడి, ఐటి, జిఎస్‌టి దాడులతో ప్రజాసమస్యలు పక్కదారి పట్టిస్తున్న బిజెపి, టిఆర్ఎస్

### మర్రి శశిధర్‌రెడ్డి వ్యాఖ్యలు సమర్థనీయం కాదు

### సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క



**హైదరాబాద్, నవంబరు 24 ప్రభాతవార్త:** పోడు భూముల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ పరిష్కరించని కారణంగానే ఫారెస్టు అధికారి ప్రాణం పోయిందని, ఇది ఖచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమేనని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం నాన్చుడు ధోరణితో కాలయాపన చేయడం వల్ల ఆ సమస్య జఠిలంగా మారి ఎంత ప్రమాదంగా మారుతుందో ఈ సంఘటన ఉదాహరణ అని వివరించారు. పోడు రైతులకు చట్టబద్దంగా హక్కులు కల్పించాలని రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి అసెంబ్లీ లోపల, బయట తమ గళం వినిపించినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా పెడచెవి పెట్టడంతో సిన్సియారిటీ కలిగిన ఫారెస్టు అధికారి ప్రాణం బలిగొనడానికి కారణమైందన్నారు. భూమికి మనిషికి అవినాభావ సంబంధంఉందన్నారు. అడవిలో పుట్టిన బిడ్డలకు అడవిపై హక్కులేదని అనడం సరైంది కాదన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చట్ట ప్రకారం చేయాల్సిన తంతు చేయకపోవడంతో వల్లనే వారిసమస్య పరిష్కారానికి జాప్యం అవుతుందన్నారు. ఎమ్మెల్యేలు చైర్మన్‌గా ఉండేటటువంటి లాండ్ అసైన్డ్ కమిటీ సమావేశాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ నుంచి జరగడం లేదన్నారు. ఈ కమిటీలను ప్రభుత్వం రద్దు చేయడం వల్ల అనేక సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకునివచ్చిన ధరణి వల్ల పార్టు ≫2




గురువారం గోవాలో జరిగిన 'ఇఫీ' చిత్రోత్సవాల్లో మీడియాతో తమిళ, హిందీ చిత్రాల దర్శకులు

# బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో మంత్రి మల్లారెడ్డిపై ఫిర్యాదు

## విధులకు ఆటంకం కలిగించినందుకు ఫిర్యాదు చేసిన ఐటి అధికారులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంబర్ 24 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో మంత్రి మల్లారెడ్డిపై ఫిర్యాదు చేసిన ఐటీ అధికారులు 342,353,201, 203,504,506,353,379 ఆర్‌బైసీ 34ఐపీసీ సెక్షన్‌ల కింద కేసు నమోదు, ఐటీ సోదాలో సేకరించిన డక్యూమెంట్స్, పంచనామా, సెల్‌ఫోన్స్, లాప్‌టాప్స్ లాక్కున్న మంత్రి మల్లారెడ్డి, డ్యూటీలో ఉన్న అధికారి విదులకు అటంకంపై కేసు నమోదు జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మంత్రి మల్లారెడ్డి ఆస్తులపై ఆదాయపుపన్ను శాఖ అధికారుల సోదాలు ముగిశాయి. రెండున్నర రోజులపాటు 400 మంది అధికారులు 65 బృందాలుగా ఏర్పడి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తనిఖీలు రెండున్నర రోజులా పాటు కొనసాగాయి. పలు చోట్ల కీలకమైన దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లు కొన్నింటిని తెరిచినప్పటికి మరికొన్ని తెరవాల్సి ఉందని ఐటీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న దస్త్రాలను పరిశీలిన చేయగా అక్రమ లావాదేవీలు ఉన్నట్లు ప్రాథమికంగా తెల్చారు. ప్రధానంగా ట్రస్టుకింద నడుస్తున్న విద్యాసంస్థల్లో నిర్దేశించిన ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేసిన అధారాలలు లభించినట్లు పేర్కొన్నాయి. ప్రధానంగా నిర్ధేశిత ఫీజుకంటే ఎక్కువ వసూలు చేసిన మొత్తాలను, నగదు రూపంలో తీసుకున్నట్లు తెలిపాయి. ఆ మొత్తాన్ని స్థిరాస్తి వ్యాపారం, మాల్లారెడ్డి, నారాయణరెడ్డి ఆస్పత్రులకు మళ్లించినట్లు ప్రాథమికంగా బయటపడినట్లు వెల్లడించాయి. మల్లారెడ్డి వ్యాపార లవాదేవీలకు సంబంధించిన ఇప్పటి వరకు పరిశీలించిన మేరకు వస్తున్న ఆదాయానికి, చెల్లిస్తున్న పన్నులకు తేడా ఉన్నట్లు గుర్తించినట్లు ఐటీ వార్గలు వివరించాయి. మల్లారెడ్డి ఇల్లు, ఆయన బందువులు, కుటుంబ సభ్యుల ఇళ్లల్లో, కుమారులు, అల్లుడు ఇళ్లల్లో , విద్యాసంస్థలు, ఆస్పత్రులు, కార్యాలయాల్లో, వాటికి సంబంధించిన డైరెక్టర్‌లు, సీఈఓల ఇళ్లల్లోనూ తనిఖీలు నిర్వహించాయి. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న వాటికి సంబంధించి మంత్రి మల్లారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులకు సమన్లు జారీ చేసినట్లు తెలిపాయి. ఈ నెల 28, 29 తేదీల్లో హాజరైవివరణ ఇవ్వాలని ఐటీ వర్గాలు ఆదేశించినట్లు వెల్లడించాయి. స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్లు, కంప్యూటర్‌లు, హార్డ్‌డిస్క్‌లు,పెన్‌డ్రైవ్‌లు తదితరఎలక్ట్రానిక్ పరికరాలను అన్నింటిని అసెస్‌మెంట్ విభాగానికి అందజేయనున్నట్లు పేర్కొన్నాయి. మరోవైపు మంత్రి మల్లారెడ్డి, ఐటీ అధికారులు పరస్పరం ఫిర్యాదులపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంత్రి మల్లారెడ్డిపై ఐటీ అధికారి ఇచ్చిన ఫిర్యాదుతో పలు సెక్షన్‌ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. భద్రారెడ్డి ఫిర్యాదుతో ఐటీ అధికారి రత్నాకర్‌పై కేసు నమోదు అయ్యింది. ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్న చాలా ఆధారాలతో కూడిన ల్యాప్‌టాప్‌ను మంత్రి మల్లారెడ్డి తప్పించి పనికిరాని ల్యాప్‌టాప్‌ను ఐటీ అధికారులు మరిచిపోయారని పోలీసులకు అందజేయడం పట్ల అధికారులు సీరియస్‌గా ఉన్నారు. బోయిన్‌పల్లి పోలీసులు జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి దుండిగల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు.

# ప్రభుత్వ వైఫల్యమే

≫ బిలో ఉన్న రైతులు భూమిపైన హక్కులు లేవన్న భయంతో బతుకుతున్నారన్నారు. భూమికి మనిషికి ఉన్న బతుకుదెరువు సమస్యలను కాలయాపన చేస్తూ నాన్చి నాన్చి పెండింగ్‌లో పెట్టడం వల్ల అనర్థాలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల చీఫ్ సెక్రటరీని కలిసి భూమి లేని నిరుపేదలు, భూమి ఉన్న రైతులు సమస్యలను పరిష్కరించాలని చెప్పామన్నారు. భూ సేకరణ చేసనప్పటికీ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయని దుస్థితిలో ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం రాష్ట్రంలోని అన్ని మండలాల్లో బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వమే కండ్లు తెఇరి వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, జిల్లా, స్థాయిలో పెద్దఎత్తున నిరసన, ఆందోళలన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రండి ప్రజల కోసం నిలబడుదాం, ప్రజా సమస్యల కోసం పోరడదాం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యన్ని ఎండగట్టడానికి మీడియా కలిసి రావాలని మార్పుకు నాంది పలుకారని విజ్ఞప్తి చేశారు. పాలకులు వైఫల్యాలు, సమస్యలపై ప్రజలు ఆలోచన చేయకుండా ఉండటానికి ఈడి, ఐటి, జిఎస్‌టి పేరుతో పరస్పర దాడులతో కుట్రపూరితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, మీడియాను, మేధావులను సామాజిక వేత్తలను రాజకీయ నాయకులను పక్కదారి పట్టిస్తున్న వైనం చాలా బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనూ ఐటి, ఈడి దాడులు జరిగాయన్నారు. రోటీన్‌గా రెగ్యులర్‌గా విధినిర్వహణలో జరేగటటువంటి రైడ్స్‌ను టిఆర్ఎస్, బిజెపిలు రాజకీయం చేస్తున్నాయన్నారు.

జాతిపిత మహాత్మగాంధీని చంపిన గాడ్సేను పార్టీ బిజెపి అని పలుమార్లు విమర్శించిన మర్రిశశిధర్‌రెడ్డి కాంగ్రెస్ వీడి బిజెపిలోచేరడాన్ని తీవ్రంగా ఖండించారు. పార్టీని వీడే క్రమంలో ఆయనకాంగ్రెస్ నాయకత్వంపై చేసిన విమర్శలను సైతం ఖండించారు. బిజెపి దేశానికి అత్యంత ప్రమాదకరమైన పార్టీ అని మర్రి శశిధర్‌రెడ్డి విస్మరించడం బాధకరం అన్నారు. నాకు భేషజాలాలు లేవు, ఎవరితో వైషమ్యాలు లేవు అభిప్రాయ బేధాలతో ఉన్న మనస్థాపానికి గురైన నాయకులతో ఎవరితోనైనా సిఎల్‌పి నేతగా మాట్లాడుతాను, ఏమైనా అభిప్రాయబేధాలు ఉంటే మాట్లాడుకుని పరిష్కరించుకుందాం. ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. జగ్గారెడ్డి అభిప్రాయాలను నేను గౌరవిస్తాం. నేను జగ్గారెడ్డితో మాట్లాడుతా, జగ్గారెడ్డి ఏమైనా సమాచారం. ఇచ్చి వారితో మాట్లామంటే మాట్లాడుతా, నా దగ్గరకు జగ్గారెడ్డి ఏ విషయం తెచ్చినా నేను స్వీకరిస్తా ఆయన తీసుకొచ్చిన పనిచేస్తా, జగ్గారెడ్డి ఆశించారు. విధంగా నేను పని చేయలేకపోతే ఆయన అనుకున్నది నేను చేస్తా, నేను ఆయన ఆశించిన వివిధంగా చేయకపోతే కొత్త వ్యక్తులను పెట్టుకోవచ్చని పిసిసి, సిఎల్‌పి నేతలపై జగ్గారెడ్డి చేసిన వ్యాక్యాలు గురించి స్పందించారు.

# ఇసి గోయల్ నియామకం తీరు సరైనదేనా?

≫ ఎన్నికల కమిషనర్ నియామకం కోసం షార్ట్ లిస్ట్ చేసిన నలుగురిలో ఒకరిని న్యాయమంత్రి ఎంపిక చేస్తారని, మే 15వ తేదీ నుంచి కేంద్ర ఎన్నికల కమిషనర్ పోస్టు ఖాళీగా ఉందని, నాటి నుంచి నవంబరు 18వ తేదీ వరకు ఏం జరిగిందో చెప్పాలని రాజ్యాంగ ధర్మాసనం ఏజీని నిలదీసింది. కానీ ఈ నెల 18న అరుణ్ గోయల్ పేరుపై ప్రతిపాదన రాగానే అదే రోజు కేంద్రం ఆమోదించాల్సిన అవసరం ఏమొచ్చిందని కేంద్రాన్ని సుప్రీంకోర్టు సూటిగా ప్రశ్నించింది. ప్రధాన మంత్రి కూడా అదే రోజు ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపడాన్నీ తప్పుబట్టింది. తాము కేంద్రంతో ఘర్షణ కోరుకోవడం లేదని కానీ ఇదంతా తప్పని అనిపించడం లేదా అని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.

ఈ సందర్భంగా తాము అరుణ్ గోయల్ అర్హతల గురించి ప్రశ్నించడం లేదని, కేవలం ఆయన నియామకం జరిగిన తీరుపైనే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. వ్యక్తిగత కేసులు తీసుకోవడం సరికాదని అటార్నీ జనరల్ ఆర్ వెంకట రమణి వ్యక్తంచేసిన అభ్యంతరాలను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే సుప్రీం ప్రశ్నలకు అటార్నీ జనరల్ స్పందిస్తూ ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియలో ఎక్కడా తప్పు జరగలేదు. గతంలో కూడా 12 నుంచి 24 గంటల్లో నియామకాలు జరిగిన సందర్భాలున్నాయి. న్యాయశాఖ ప్రతిపాదించిన నాలుగు పేర్లను డిఒపిటి డేటాబేస్ నుంచే తీసుకున్నారు. ఆ వివరాలన్నీ బహిరంగంగానే అందుబాటులో ఉన్నాయి. ఇక పేరు ఎంపిక సమయంలో సీనియార్టీ, పదవీ విరమణ వయసు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వయసుకు బదులుగా బ్యాచ్ ఆధారంగా సీనియార్టీని పరిగణిస్తారు అని బదులిచ్చారు. సుప్రీం తీరుతో ఎగ్జిక్యూటివ్‌లోని చిన్న చిన్న విషయాలను కూడా సమీక్షిస్తారా అనే ప్రశ్న తలెత్తుతోందని ఏజీ అన్నారు. ధర్మాసనం ఈ కేసులోని పూర్తి అంశాలను పరిశీలించాలని ఏజీ కోరారు. ప్రస్తుతం ఈ కేసులో వాదనలు కొనసాగుతున్నాయి.

# వేడి, వాడిగా అసెంబ్లీ!

≫ ఆనవాయితీగా ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితులను ముందస్తుగా కేంద్రం వెల్లడిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే తెలంగాణకు ఇచ్చే ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితిని 54వేల కోట్లుగా కేంద్రం ప్రకటించింది. దీనిని అనుసరించి తెలంగాణ రాష్ట్రం బడ్జెట్‌ను రూపొందించుకున్నది. కాగా,కేంద్రం అకస్మాత్తుగా తెలంగాణ రాష్ట్ర ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితిని 39వేల కోట్లకు కుదించింది. తద్వారా రాష్ట్రానికి అందాల్సిన 15వేల కోట్ల నిధులు తగ్గాయి. అంతే కాకుండా ఆర్థికంగా పటిష్టంగా ఉన్న రాష్ట్రాలకు అదనంగా 0.5శాతం నిధుల సేకరణకు ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితి ఉంటుంది. ఆర్థికంగా అత్యంత పటిష్టంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తామంటే 0.5శాతం రుణ పరిమితికి అనుమతిస్తామనే వ్యవసాయ వ్యతిరేక రైతాంగ వ్యతిరేక నిబంధనను ముందుకు తెచ్చి బలవంత పెట్టింది. ఎన్ని కష్టాలైనా భరిస్తాం కానీ తెలంగాణ రైతులకు, వ్యవసాయానికి నష్టం చేసే కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలకు వొప్పుకోబోమని సిఎం కెసిఆర్ కేంద్రానికి ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీంతో సుమారు 6వేల కోట్ల రూపాయలను రాష్ట్రం కోల్పోయింది. తద్వారా అవి 15వేల కోట్లు ఇవి 6వేల కోట్ల రూపాయలు వెరసి కేంద్ర ప్రభుత్వ సంకుచిత విధానాల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన 21వేల కోట్ల రూపాయల నిధులు ఆగిపోయి,రాష్ట్రం ఆర్థికంగా నష్ట పోయింది. అక్కడితో ఆగకుండా రాష్ట్రానికి రావాల్సిన 20వేల కోట్ల బడ్జెటేతర నిధులను కూడా రాకుండా కేంద్రం నిలిపివేయించింది. అట్లా, కేంద్రం అనాలోచిత విధానాలు, పూర్తి ఆర్థిక అజ్ఞానంతో కూడిన నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్రానికి దాదాపు 40వేల కోట్లకు పైగా నిధులు రాకుండా పోయాయి. ఇంకా దారుణం ఏంటంటే, తెలంగాణ ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే పలు ఆర్థిక సంస్థలతో చేసుకున్న ఒప్పందాల ప్రకారం నిధులను సమీకరిస్తున్నది. ఆ నిధులను కూడా కక్ష సాధింపు నిబంధనలతో రాకుండా కేంద్రం నిలిపివేయించింది. వెంటనే అప్రమత్తమైన సిఎం కెసిఆర్ ఆదేశాలతో ఆయా సంస్థలతో ప్రభుత్వాధికారులు నిరంతరం సంప్రదింపులు జరిపారు. రుణాల రూపంలో రాష్ట్ర ప్రగతి కోసం వారిచ్చిన నిధులను తప్పకుండా తిరిగి చెల్లించేంత ఆర్థిక పరిపుష్టి కలిగి ఉన్నామని,ఇట్లా ఒప్పందాల ఉల్లంఘన సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం వారికి నచ్చ చెప్పారు. అర్థం చేసుకున్న ఆర్థిక సంస్థలు రాష్ట్రం మీద భరోసాతో గతంలో చేసుకున్న ఒప్పందాల మేరకు నిధులను ఈ మధ్య కాలంలో విడుదల చేస్తున్నాయి.

ఇట్లా అడుగడుగునా తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక దిగ్బంధనం చేసి ప్రగతి పథంలో సాగుతున్న తెలంగాణ ప్రగతికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుపుల్లలు వేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపిస్తోంది. అనతికాలంలోనే అన్ని రంగాల్లో అత్యద్భుత ప్రగతితో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ ప్రతిభను పలచన చేయాలనే కుట్ర పూరిత వైఖరితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని స్పష్టమైతున్నది. ప్రతి ఏటా ఆయా రాష్ట్రాలు పొందుపరుచుకునే అంచనాలనుగుణంగానే ప్రగతి పద్దులు రూపొందించుకుంటాయి. కానీ కేంద్రం తన ఇష్టానుసారం అనుసరిస్తున్న అసమర్థ అనుచిత నిర్ణయాల వల్ల సమయానుకూలంగా నిధులు అందక అభివృద్ధి ఆగిపోయి రాష్ట్రాల ప్రగతి కుంటుపడే పరిస్థితులు దాపురిస్తున్నాయి. తద్వారా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలు దేశాభివృద్ధికే గొడ్డలిపెట్టుగా మారే ప్రమాదం పొంచి ఉన్నది. ఇటువంటి పూర్తి ఆర్థిక అజ్ఞానంతో కూడిన, అనాలోచితమైన,అసంబద్ధ నిర్ణయాల వల్ల ఒక్క తెలంగాణ ప్రగతిని మాత్రమే కాదు దేశ ఆర్థిక పరిస్థితిని కూడా కేంద్రం దిగజారుస్తున్నది,రాజకీయ ప్రేరేపితమైన తన కక్షపూరిత దిగజారుడు విధానాలతో దేశంలోని అన్ని రాష్ట్రాల గొంతును కోస్తూ,నష్ట పరుస్తూ,కేంద్రం సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నది, కేంద్రం అనుసరిస్తున్న ఇటువంటి అసంబద్ధ విషయాలను ఇటు రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నది. అందులో భాగంగా డిసెంబర్ నెలలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి అసెంబ్లీ వేదిక ద్వారా ప్రజలకు పూర్తి సమాచారాన్ని అందించి చర్చించాలని నిర్ణయించింది.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ అధ్యక్షతన జరిగిన ప్రీ-బడ్జెట్ సమావేశం దృశ్యం

# ఢిల్లీ లిక్కర్ కేసు.. అభిషేక్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్24:** ఢిల్లీ లిక్కర్ కేసులో అభిషేక్ బోయినపల్లి,విజయ్ నాయర్ బెయిల్‌పై స్టే ఇవ్వడానికి ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను డిసెంబర్ 5కి వాయిదా వేసింది. విజయ్ నాయర్, అభిషేక్‌రావుని ఢిల్లీ సీబిఐ స్పెషల్ కోర్టులో ఈడీ అధికారులు హాజరుపరిచారు.దీంతో అభిషేక్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. జైల్లో బుక్స్, మెడిసిన్,ఉలెన్ బట్టలు,కేటిల్ ఏర్పాటు చేయాలని జైలు అధికారులను సీబిఐ స్పెషల్ కోర్ట్ ఆదేశించింది. విజయ్ నాయర్‌ని మరో వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు అడిగారు. విజయ్ నాయర్ లాప్‌టాప్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామన్నారు. డేటా రికవరీ జరుగుతుందని... ల్యాప్‌టాప్‌లో చాలా కీలకమైన డాక్యుమెంట్స్,ఆధారాలు ఉన్నాయని చెప్పారు. లిక్కర్ స్కామ్‌లో విజయ్ నాయర్ లాప్ టాప్ రిపోర్ట్ చాలా కీలకమని తెలిపారు. 100 కోట్ల రూపాయలు చేతులు మారాయన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి ల్యాప్‌టాప్ రిపోర్టు శుక్రవారంనాడు రానుందని ఈడీ తరఫు న్యాయవాదులు చెప్పారు. డేటా అనాలసిస్ పేరుతో తన క్లయింట్‌ను ఇబ్బంది పెడుతున్నారని విజయ్ నాయర్ తరఫు న్యాయవాది వాదించారు. ఈడీ విచారణకు విజయ్ నాయర్ సహకరిస్తున్నారని.... ఫోన్ పాస్‌వర్డ్.. ల్యాప్‌టాప్ పాస్‌వర్డ్,ఈమెయిల్ పాస్‌వర్డ్ అన్నీ ఈడీ అధికారులకు చెప్పారన్నారు. కస్టడీలో రెండు,మూడు రోజులు ఈడీ అసలు ప్రశ్నించలేదని. ఇంకా కస్టడీ దేనికని వాదనలు వినిపించారు. ఇక శరత్ చంద్రారెడ్డికి బుక్స్,ఇంటి ఫుడ్ ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాదులు సిబిఐ న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. దీంతో పుస్తకాలను మాత్రమే ఇచ్చేందుకు సిబిఐ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇంటి భోజనం కుదరదని తేల్చి చెప్పిన న్యాయస్థానం... ఒకవేళ డాక్టర్లు సూచిస్తే మాత్రం ఆ భోజనం కూడా జైలు కిచన్‌లో తయారు చేసి అందించాలని ఆదేశాలు ఇచ్చింది.

# ఎంపి రఘురామకృష్ణంరాజుకు తెలంగాణ సిట్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్24:** వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ రఘురామకృష్ణరాజురకుర తెలంగాణ సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు 41ఏ సిఆర్‌పిసీ నోటీసులు జారీ చేసింది. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర కేసులో విచారణకు హాజరు కావాలని సిట్ పేర్కొంది. ఈనెల 29న బంజారాహిల్స్‌లోని సిట్ కార్యాలయంలో విచారణకు రావాలని సూచించింది. దర్యాప్తులో భాగంగా ఎంపీ రఘురామకు సంబంధించిన పలు కీలక విషయాలను సిట్ సేకరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయనకు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో రామచంద్రభారతి,నందకుమార్,సింహయాజీలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తర్వాత బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్, భారతీయ ధర్మజనసేన చీఫ్ తుషార్, కేరళ వైద్యుడు డాక్టర్ జగ్గుస్వామి, న్యాయవాది శ్రీనివాస్‌కు సిట్ నోటీసులు జారీ చేసింది. విచారణకు రావాల్సిందిగా కోరినా, శ్రీనివాస్ మినహా మిగిలిన ముగ్గురు హాజరవ్వలేదు. అనంతరం నందకుమార్ భార్య చిత్రలేఖ, న్యాయవాది ప్రతాప్‌కుమార్‌కు సిట్ నోటీసులు ఇచ్చింది.తాజాగా రామకృష్ణంరాజుకు 41ఏ సిఆర్‌పీసీ నోటీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలని కోరింది.

## వారం - వర్జ్యం

**25-11-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ

విదియ రా.12-44; జ్యేష్ఠ రా.07-50

వర్జ్యం లేదు

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**వృషభం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సంయమనంతో ప్రవర్తిస్తారు.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. ఆకస్మిక ధన లాభం.

**కర్కాటకం:** దేవాలయాలు సందర్శిస్తారు. వృత్తి వ్యాపారస్తులకు యథాతథం.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కన్య:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** వ్యవసాయదారులకు బాగుంటుంది. వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. ప్రయాణం లాభిస్తుంది.

**ధనుస్సు:** చిరకాల కోరిక తీరుతుంది. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**మకరం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. ఆర్థిక ఇబ్బందులను అధికమిస్తారు. గృహ ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇక బడుల్లో బయోమెట్రిక్

≫ ఎగ్జిక్యూటీవ్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా అన్ని ప్రైవేటు, ఎయిడెడ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు చేయాలని పేర్కొంటూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఈ నెల 17న విద్యాశాఖలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఇంటర్ విద్యాధికారులు(డీఐఈవో), జిల్లా నోడల్ అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు చేసేలా ఉత్తర్వులివ్వాలని.. వాటిని పర్యవేక్షించేలా చూడాలన్నారు. రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉద్యోగులు, సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ కోసం టీఎస్‌సీఎస్‌కు ఏడాదికి రూ. 55 లక్షలను అద్దె రూపంలో చెల్లించడానికి ఇంటర్ బోర్డు మీటింగ్‌లో అనుమతి తీసుకున్న విషయం తెలిసిందే.

# స్వాధీనం సొమ్ము రూ.15 కోట్లు

≫ విచారించనున్నారు. విద్యా సంస్థల్లో డొనేషన్లపై ప్రధానంగా ఆరా తీయనున్నట్లు తెలుస్తోంది. కాగా, మంత్రి మల్లారెడ్డి, కుటుంబ సభ్యుల బ్యాంక్ లాకర్ల కీస్‌ను ఐటీ అధికారులు తీసుకెళ్లినట్లు తెలిసింది. శుక్ర,శనివారాల్లో ఐటీ అధికారులు లాకర్లను ఓపెన్ చేయనున్నట్లు సమాచారం. కాగా, మల్లారెడ్డి సంస్థల్లో సోదాలు చేయడం ద్వారా లభించిన సమాచారాన్ని కేంద్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు అందజేసేందుకు ఆదాయ పన్ను శాఖ సన్నద్ధమైంది. ఈ మేరకు ఈడీకి ఐటీ లేఖ రాసినట్లు సమాచారం.

# కోర్టు పత్రాల చోరీ కేసు సిబిఐకి

**విజయవాడ,నవంబర్1,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు కోర్టులో పత్రాలు చోరీ కేసు విషయంలో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకొంది. కేసును సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పికె మిశ్రా ఆదేశాలు జారీ చేసారు.ఈ కేసులో రాష్ట్ర పోలీసుల దర్యాప్తు సరైన దిశలో జరగడం లదేని నెల్లూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి(పిడిజె) హైకోర్టు నివేదికను సమర్పించారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన హైకోర్టుకు తన నివేదికలో వివరించారు.ఈ నివేదిక ఆధారంగా హైకోర్టు సుమోటో పిల్‌గా పరిగణించింది.విచారణను చేపట్టింది.కేసును సిబిఐకి అప్పగించినా తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఏపీ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ రామ్ ఇప్పటికే ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు.ఆ సందర్భంలో ఇప్పటి వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీచేసింది.

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:24/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 123685
2nd Prize Rs.7000/- 48205
3rd Prize Rs.3500/-
03347 25966 26182 49141 49721
70077 75143 89645 90236 96376
4th Prize Rs.200/-
0106 0714 2317 2942 5005 5018 5580
7667 9009 9349
5th Prize Rs.100/-
1435 2365 2638 3334 3965 4514 5936
6605 6839 8077
6th Prize Rs.50/-
0101 1544 3181 4594 6261 7615 9244
0120 1669 3203 4606 6315 7690 9351
0145 1683 3390 4811 6333 7719 9375
0286 1692 3463 4833 6430 7742 9530
0400 1828 3486 5039 6442 7885 9710
0437 1913 3599 5124 6732 8057 9779
0601 1933 3899 5289 6762 8378 9794
0684 2089 3987 5295 6870 8439 9843
0688 2226 3988 5341 7171 8708 9931
0824 2354 4121 5509 7295 8759 9965
0867 2460 4248 5738 7311 8954
0911 2660 4344 5884 7363 9007
0966 2712 4527 5900 7391 9041
1251 2900 4540 5902 7464 9065
1429 3089 4545 5921 7614 9088

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 979169
2nd Prize Rs.7000/- 88481
3rd Prize Rs.3500/-
07138 11351 26747 43494 43958
44929 49095 89804 95786 98660
4th Prize Rs.200/-
1620 2794 2984 4307 4497 4674 4877
5827 6458 9521
5th Prize Rs.100/-
2474 4398 4427 6085 6142 7316 7528
8947 9006 9806
6th Prize Rs.50/-
0042 1497 3113 4742 5707 6913 8538
0120 1564 3137 4781 5751 7050 8624
0148 1595 3172 4814 5925 7084 8644
0215 2228 3215 4906 5929 7111 8676
0284 2230 3326 4925 5930 7197 9027
0561 2521 3560 5167 6046 7230 9136
0574 2533 3605 5261 6055 7448 9203
0681 2626 3806 5262 6258 7458 9547
0717 2639 3927 5314 6265 7901 9823
0808 2697 4011 5322 6321 7923 9890
0823 2778 4041 5334 6512 7975
0827 2841 4153 5388 6586 8031
1143 2991 4236 5422 6592 8099
1271 3055 4273 5503 6841 8429
1352 3082 4474 5516 6880 8487

## ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:24/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 963798
2nd Prize Rs.7000/- 90007
3rd Prize Rs.3500/-
12452 20492 38277 56335 72913
79025 81941 85118 89350 92174
4th Prize Rs.200/-
0304 1568 1732 3473 3561 4556 5476
6403 7460 8506
5th Prize Rs.100/-
0908 1995 2432 2848 3560 3589 3756
3884 8421 9282
6th Prize Rs.50/-
0060 1334 2771 4460 5940 7980 9090
0099 1337 2862 4500 6001 8140 9104
0105 1361 2903 4523 6080 8159 9190
0127 1383 3001 4591 6238 8224 9193
0137 1488 3328 4730 6503 8404 9294
0358 1658 3519 4785 6638 8416 9646
0437 1753 3547 4836 6651 8502 9771
0513 1827 3579 4847 6844 8505 9793
0687 2320 3605 4973 7472 8545 9849
0707 2382 3635 5303 7553 8570 9969
0803 2540 3688 5335 7622 8635
0857 2563 3943 5485 7634 8665
1088 2586 4103 5624 7659 8887
1105 2613 4152 5791 7689 8912
1244 2697 4346 5812 7694 9002

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 482321
2nd Prize Rs.7000/- 01216
3rd Prize Rs.3500/-
05288 05334 05899 07660 08088
10196 19849 37850 51260 97875
4th Prize Rs.200/-
0534 1566 3896 4019 4854 5450 6073
6608 8466 9109
5th Prize Rs.100/-
0662 0836 1747 2243 3453 3781 4566
4877 4985 7265
6th Prize Rs.50/-
0129 1570 2916 4418 5775 7200 8462
0222 1771 2934 4431 5816 7287 8820
0289 1794 3047 4463 5873 7414 8931
0305 1878 3116 4657 5944 7427 9301
0615 1984 3146 4808 6019 7587 9391
0627 2064 3174 4954 6034 7590 9505
0655 2182 3412 5063 6113 7604 9721
0858 2187 3536 5359 6389 7677 9758
0923 2249 3566 5411 6445 7770 9850
0930 2330 3653 5506 6570 7833 9981
0947 2394 3725 5567 6573 7943
1001 2470 3771 5592 6576 8040
1100 2661 4132 5599 6814 8263
1164 2689 4249 5600 6833 8269
1407 2909 4342 5720 7023 8326

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:24/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 545247
2nd Prize Rs.7000/- 88087
3rd Prize Rs.3500/-
00283 01682 05425 17161 46696
58129 63491 64708 82258 92565
4th Prize Rs.200/-
1724 1776 2933 3073 3566 5101 5670
7296 7436 8951
5th Prize Rs.100/-
0403 0971 2530 2690 5889 6572 8437
8832 9443 9589
6th Prize Rs.50/-
0124 1564 3015 4692 6042 6889 8293
0134 1596 3327 4740 6063 7065 8397
0142 1859 3409 5068 6072 7068 8446
0198 1879 3484 5132 6079 7079 8469
0205 1937 3518 5150 6109 7184 8833
0546 1997 3533 5224 6151 7243 8988
0917 2165 3593 5334 6185 7446 9152
1015 2170 3646 5371 6385 7500 9530
1083 2197 3659 5392 6394 7722 9729
1111 2216 3727 5395 6395 7855 9972
1187 2300 3833 5458 6439 7912
1201 2337 3872 5630 6451 7950
1367 2511 4077 5673 6468 8133
1421 2629 4108 5810 6539 8252
1477 2995 4357 5842 6561 8276

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 341862
2nd Prize Rs.7000/- 85930
3rd Prize Rs.3500/-
03910 04291 18569 34612 37122
37149 50935 56895 67281 69934
4th Prize Rs.200/-
0521 1351 1881 2553 3083 3956 4367
5386 5814 7905
5th Prize Rs.100/-
0150 2016 4928 5615 6051 7427 9062
9272 9421 9756
6th Prize Rs.50/-
0268 1430 2886 4545 6904 7786 9139
0322 1488 2899 4935 6930 7839 9151
0332 1540 2906 4951 6939 7958 9238
0548 1670 2950 5073 7077 8139 9254
0695 1750 3139 5162 7115 8180 9260
0769 1939 3302 5613 7124 8204 9316
1034 1948 3359 5614 7148 8462 9361
1049 2170 3457 6209 7203 8469 9446
1050 2267 3517 6341 7250 8473 9524
1224 2274 3579 6348 7267 8493 9682
1312 2415 3590 6585 7373 8709
1319 2567 3755 6646 7495 8844
1343 2580 3762 6680 7531 8847
1394 2614 3991 6881 7584 8895
1409 2846 4077 6887 7613 8910

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:24/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 347380
2nd Prize Rs.7000/- 93688
3rd Prize Rs.3500/-
03982 10042 20474 38046 40784
57896 60459 72519 73650 82819
4th Prize Rs.200/-
0149 2143 3648 4000 4235 5940 6156
7917 7995 9641
5th Prize Rs.100/-
0831 2021 3188 3655 4099 4376 4895
5619 5967 6714
6th Prize Rs.50/-
0164 1373 2675 4279 6131 7741 8920
0226 1471 2726 4368 6197 8051 8987
0297 1568 3011 4608 6256 8062 9093
0342 1963 3063 4683 6313 8176 9339
0392 2067 3303 4775 6369 8222 9417
0406 2088 3374 4855 6538 8347 9513
0457 2173 3421 4959 6660 8364 9744
0502 2205 3543 4999 6670 8383 9775
0512 2206 3610 5103 6800 8503 9837
0600 2303 3719 5245 6810 8506 9851
0992 2324 3850 5262 7061 8537
1195 2414 3909 5266 7189 8761
1210 2523 4036 5438 7459 8794
1225 2546 4068 5545 7611 8802
1246 2556 4232 6031 7709 8804

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 751964
2nd Prize Rs.7000/- 73142
3rd Prize Rs.3500/-
10443 30169 70305 73489 74583
88402 94131 95884 98384 99090
4th Prize Rs.200/-
0133 1764 2201 3177 3477 5810 6995
8617 8687 9269
5th Prize Rs.100/-
0125 3453 4579 4702 5460 5754 7765
8596 8899 9339
6th Prize Rs.50/-
0079 1641 3110 5366 6647 7884 9482
0092 1746 3204 5498 6765 7932 9513
0109 1748 3398 5618 6871 7991 9514
0128 1840 3567 5780 6887 7998 9521
0257 1908 3592 5796 6914 8006 9710
0316 2075 3607 5801 6924 8076 9767
0351 2206 3643 5866 7066 8124 9888
0438 2349 3736 5976 7195 8261 9928
0510 2460 3748 6222 7322 8738 9931
0848 2695 3795 6261 7354 8763 9956
0953 2769 3844 6330 7356 8873
1036 2871 4920 6335 7488 8879
1354 3037 4997 6414 7775 9234
1501 3054 5126 6473 7810 9342
1528 3059 5266 6503 7834 9446

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:24/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 522835
2nd Prize Rs.7000/- 36878
3rd Prize Rs.3500/-
01744 04317 23892 26104 28916
44050 61162 85340 86358 93484
4th Prize Rs.200/-
0723 2832 3009 3635 3729 5345 5769
8319 8812 9036
5th Prize Rs.100/-
0656 2564 3305 3666 5109 6798 7285
7409 9473 9602
6th Prize Rs.50/-
0094 1245 2772 4376 5812 7026 8653
0119 1313 2817 4566 5930 7039 8739
0150 1487 3214 4572 6000 7283 8817
0153 1588 3224 4655 6020 7545 8910
0191 1612 3326 4690 6171 7712 9134
0199 1624 3488 4983 6188 8090 9432
0267 1721 3578 5040 6269 8199 9533
0454 1724 3603 5042 6327 8207 9891
0529 1767 3629 5248 6561 8219 9954
0591 1768 3642 5298 6630 8238 9998
0664 1913 3788 5355 6666 8489
0702 2178 4068 5604 6697 8515
0823 2182 4072 5630 6721 8539
0927 2390 4195 5656 6892 8581
1188 2496 4347 5749 6936 8600

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 937483
2nd Prize Rs.7000/- 53106
3rd Prize Rs.3500/-
02116 24493 30558 36695 53910
56304 58513 62183 80485 84009
4th Prize Rs.200/-
0071 2086 2718 3276 6370 8871 8936
9519 9664 9744
5th Prize Rs.100/-
5102 5547 6270 6422 6782 7802 8004
8549 8750 9543
6th Prize Rs.50/-
0044 1394 2442 4239 5739 7757 9295
0134 1452 2462 4317 6143 7785 9358
0246 1459 2535 4330 6237 7845 9389
0293 1475 2577 4554 6363 7853 9415
0392 1799 2658 4834 6451 8031 9417
0431 2012 2947 4910 6865 8076 9649
0702 2030 2959 5038 6892 8085 9699
0708 2135 3047 5136 6932 8173 9738
0727 2141 3151 5207 7186 8472 9759
0784 2161 3295 5320 7368 8558 9877
0790 2216 3438 5344 7524 8645
0912 2237 3848 5468 7567 8654
1027 2365 4024 5516 7604 8763
1277 2390 4127 5618 7704 8771
1296 2437 4234 5674 7725 9156

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:24/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 913219
2nd Prize Rs.7000/- 79126
3rd Prize Rs.3500/-
13627 24428 35246 46307 46845
57122 68427 79541 81786 92660
4th Prize Rs.200/-
0156 1073 2635 2704 3131 4644 7178
8398 8885 9442
5th Prize Rs.100/-
0323 0743 3741 4516 5145 5291 6762
7537 9120 9229
6th Prize Rs.50/-
0063 2484 3719 4657 6262 7409 8270
0137 2792 3804 4887 6277 7440 8307
0140 2865 3811 4936 6314 7492 8706
0370 2869 3876 5001 6319 7503 8876
0903 2921 4002 5017 6388 7560 8883
1199 2941 4075 5057 6466 7712 8953
1249 2989 4119 5080 6541 7898 9220
1366 3098 4371 5086 6588 7932 9458
1619 3144 4383 5151 6632 7948 9544
1905 3239 4396 5206 6732 7966 9660
1957 3253 4471 5509 6745 7994
1958 3375 4507 5649 6857 8109
2071 3377 4548 5935 7067 8166
2247 3449 4577 5975 7172 8225
2315 3566 4591 6000 7403 8262

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 745432
2nd Prize Rs.7000/- 89142
3rd Prize Rs.3500/-
12300 23537 34480 45859 56438
67508 78219 89334 91107 91413
4th Prize Rs.200/-
0068 0356 1280 3719 3738 5963 6545
7207 9707 9925
5th Prize Rs.100/-
0166 0554 1152 2792 3009 4662 5187
6532 7928 9330
6th Prize Rs.50/-
0073 1983 2986 4884 6589 7761 8797
0081 1993 3002 5366 6616 7892 8807
0496 2114 3142 5389 6709 7908 8889
0500 2119 3293 5490 6762 8036 9029
0622 2193 3378 5560 6838 8056 9051
0648 2215 3430 5568 6845 8127 9114
0692 2287 3514 5569 6887 8172 9649
0904 2372 3726 5774 6967 8257 9756
1068 2382 3754 5782 7344 8286 9892
1164 2454 3821 5995 7430 8337 9978
1252 2596 3896 6043 7503 8432
1777 2675 3900 6275 7547 8557
1790 2774 4340 6318 7591 8579
1800 2857 4347 6477 7678 8604
1843 2866 4518 6478 7688 8615

# విద్యుత్ బకాయిలుంటే 25 శాతం పవర్ కట్

- వారానికే డిస్కంల నుండి బిల్లు వసూలు
- కరెంటు ఉత్పత్తి సంస్థకు గ్రిడ్ కంట్రోలర్ ఆదేశాలు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** బొగ్గు వ్యయం పెరిగిన నేపథ్యంలో అందుకు సరిపడినంత నిధులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని దేశంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు (జెన్‌కోలు) గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా (జిసిఐ) స్పష్టం చేసింది. ఇందుకు అనుగుణంగా విద్యుత్ కొనుగోలుదారుల (విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు)) నుండి విద్యుత్ సరఫరా చేసినందుకు గాను అందుకు అయ్యే సొమ్మును ఇక నుండి వారం వారం విధిగా వసూలు చేసుకోవాలను ఆదేశించింది. దీని ప్రకారం విద్యుత్ సరఫరా చేసినందుకుగాను ఉత్పత్తిదారులకు సంబంధిత డిస్కంలు తమ ప్రొవిజనల్ బిల్లులో 15 శాతం ఒక వారం రోజుల్లోగా చెల్లించాల్సి ఉంటుంది. ఒక వేళ ఈవిధంగా చెల్లింపులు చేయకుంటే ఉత్పత్తి సంస్థలు 15 శాతం విద్యుత్‌ను ఎలక్ట్రిసిటీ ఎక్స్ఛేంజీలకు విక్రయించుకోవచ్చని పేర్కొంది. మరోపక్క విద్యుత్ కొనుగోలుకు సంబంధించి పవర్ ఎక్స్ఛేంజీలో నెల వారీ బకాయిలు ఉన్నట్లయితే అటువంటి రాష్ట్రాలకు సరఫరా చేసే కరెంట్‌లో 25 శాతం కోత పడనుంది. సరఫరా చేసిన రెండున్నర నెలల తర్వాత రాష్ట్రాల పంపిణీ సంస్థలు వాటిని చెల్లించనట్లయితే కరెంట్ ఉత్పత్తి సంస్థలు పంపిణీ లైసెన్స్‌దారులకు ఒప్పందం కుదుర్చుకున్న మేరకు విద్యుత్ సరఫరాలో 75 శాతం మాత్రమే సరఫరా చేస్తుంది. ఈ నేపథ్యంలోనే విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు తమ నెలవారీ బకాయిలు చెల్లించకుండా వాయిదా వేసిన పంపిణీ సంస్థలకు ఇప్పటికే విద్యుత్ సరఫరాను నియంత్రించడం ప్రారంభించినట్లు గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా అధికారవర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగానే మేఘాలయ, సిక్కిం రాష్ట్రాల డిస్కంలకు సరఫరా చేసే విద్యుత్‌లో 25 శాతం తగ్గించాయి. రాబోయే కొద్ది రోజుల్లో మరిన్ని రాష్ట్రాలకు సరఫరా చేసే విద్యుత్‌లో కోత పడే అవకాశం ఉన్నట్లు సమాచారం. నిబంధనల ప్రకారం జెన్‌కోలో తమ నెలవారీ బాకాయిలు చెల్లించని రాష్ట్రాల్లో కాంట్రాక్టుకు సంబంధిన ఒప్పందం ప్రకారం 25 శాతం డిస్కంలకు తగ్గించే వీలుంటుందని, ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు కోత పెడుతున్నట్లు పేర్కొంటున్నాయి. ఈ విధంగా కోత పెట్టిన 25 శాతాన్ని జెన్‌కోలు పవర్ ఎక్స్ఛేంజీ ద్వారా ఇతర రాష్ట్రాలకు విక్రయించుకునే వెసులు బాటు ఉంది. ఇందుకుగాను డిస్కంల విద్యుత్ బకాయిల చెల్లింపు స్థితి విషయంలో నిరంతర పరిశీలన చేయనుంది. అయితే ఆలస్య చెల్లింపు సర్‌చార్జి (ఎల్‌పిఎస్) నిబంధనల ప్రకారం బకాయిలు మరో 30 రోజులు కొనసాగితే అప్పుడు డిస్కంలతో జన్‌కోలు చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం 100 శాతం విద్యుత్‌ను సరఫరా చేయకుండా ఇతరులకు విక్రయించుకునే అవకాశం ఉన్నట్లు చెబుతున్నాయి. కాగా జెన్‌కోలు, డిస్కంలతో సహా దేశంలోని విద్యుత్ రంగంలో మొత్తం బకాయిలు 2.5 లక్షల కోట్ల రూపాయలు ఉన్నట్లు అంచనా. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్ కింద స్టేట్ రన్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (పిఎఫ్‌సి), దాని అనుబంధ సంస్థలు మొత్తంగా 1.45 లక్షల కోట్ల రూపాయల వరకూ రుణాలు అందచేయాలని భావిస్తున్నట్లు మింట్ నివేదించింది. ఇందులో భాగంగానే ఇటీవల జార్ఖండ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జమ్మూ కశ్మీర్‌లలో డిస్కంల బకాయిలను క్లియర్ చేసేందుకు దాదాపు 22 వేల కోట్ల రూపాయల మేర రుణాలు సమకూర్చాయి.



జంతర్‌మంతర్ ధర్నాలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, లింగయ్య యాదవ్ , గుజ్జ కృష్ణ తదితరులు

## కేంద్రం బిసి రిజర్వేషన్లను 27శాతం నుంచి 50శాతానికి పెంచాలి

### జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో ఎంపిలు ఆర్.కృష్ణయ్య, బడుగుల లింగయ్యయాదవ్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు సమర్ధిస్తూతీర్పు చెప్పి 50శాతం గరిష్ఠ పరిమితిని తొలగించినందున కేంద్రప్రభుత్వం జనాభా ప్రకారం బిసి రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ రంగాల్లో స్థానిక ఎన్నికల్లో 27శాతం నుంచి 5శాతానికి పెంచాలని, అలాగే చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టాలని, అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య,టిఆర్ఎస్ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం జాతీయ కన్వీనర్ గుజ్జ, ఉద్యోగసంఘాల నేత ముత్యంవెంకన్నగౌడ్, ఆళ్ల రామకృష్ణల అధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధులుగా ఎంపిలు ఆర్.కృష్ణయ్య, బడుగుల లింగయ్యయాదవ్, సిపిఐ జాతీయ నాయకులు కాంగో తదితరులు హాజరుకాగా ..ఏపీ,తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుంచి బిసిప్రతినిధులు భారీసంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 50శాతం గరిష్ఠ పరిమితిని తొలగించిన కేంద్రప్రభుత్వం బిసిలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. రెండు సంవత్సరాల క్రితం వైఎస్సార్‌సిపి పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టగా 14 పార్టీలు సంసిద్దత వ్యక్తం చేశాయన్నారు. టిఆర్ఎస్, టిడిపి, డిఎంకె, అన్నాడిఎంకే, సమాజ్‌వాదీపార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, బిఎస్‌పి, జనతాధళ్ (యునైటెడ్), జనతాదళ్ (డి), కాంగ్రేస్ పార్టీ, నేషనలిస్ట్ కాంగ్రేస్ పార్టీ, అప్నాదళ్, లోకదళ్‌పార్టీలు మద్దతు తెలిపాయన్నారు. ఒక్క బిజెపి పార్టీ మద్దతు ఇస్తే బిల్లు ఒక్కరోజులో పాసవుతుందన్నారు. మద్దతివ్వని ప్రతిపక్ష పార్టీలు సైతం బిజెపిని ఒప్పించండి మేం మద్దతిస్తామని అంటున్నాయని అన్నారు. కావున బిసి ప్రధాని అయిన నరేంద్రమోదీపై దేశంలోని బిసిలందరూ ఆశపెట్టుకున్నారని బిసిబిల్లుపెట్టకపోతే చరిత్ర ఆయన్ను క్షమించదన్నారు.

## పాస్‌పోర్టులో పూర్తి పేరు లేకపోతే.. నో ఎంట్రీ!

వాషింగ్టన్, నవంబరు 24: అంతర్జాతీయ ప్రయాణికుల ప్రవేశ నిబంధనల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కీలక మార్పులు చేసినట్లు తెలుస్తోంది. పాస్‌పోర్టుపై పూర్తి పేరు లేకుండా కేవలం ఒక పదంతో మాత్రమే పేరు ఉండేవారిని తమ దేశంలోకి అనుమతించబోమని అన్ని విమానయాన సంస్థలకు స్పష్టం చేసినట్లు తెలిసింది. దీనిపై తాజాగా ఎయిరిండియా, ఇండిగో వంటి భారత ఎయిర్‌లైన్లు ప్రయాణికులకు సమాచారమిచ్చాయి. యుఇఎ అధికారుల సూచనల ప్రకారం, టూరిస్టు లేదా ఇతర రకాల వీసాదారులైనా పాస్‌పోర్టుపై పూర్తి పేరు లేకుండా ఒకే పదంతో పేరు ఉంటే వారిని యుఎఇలోకి అనుమతించట్లేదు అని భారత ఎయిర్‌లైన్లు వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించాయి. పాస్‌పోర్టుపై ఒకే పదంతో పేరు ఉండే వారికి యుఎఇ వీసాలు జారీచేయట్లేదు. ఒకవేళ అలాంటి పాస్‌పోర్టుదారులకు ఇప్పటికే వీసా జారీచేసినప్పటికీ, అరబ్ దేశ ఇమ్మిగ్రేషన్ విభాగం అనుమతించట్లేదని విమానయాన సంస్థలు పేర్కొన్నాయి.

## ఆర్టీసిలో సమ్మెపై నిషేధం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ)లో సమ్మెపై నిషేధం విధిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్టీసీని అత్యవసర సర్వీసుల కింద పరిగణలోకి తీసుకున్నట్లు అందులో పేర్కొంది. ఈ నేపథ్యంలో సంస్థలో 6 నెలల పాటు సమ్మె చేయడాన్ని నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది. డిసెంబర్ 1వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని, మే 31వ తేదీ వరకూ ఈ నిషేధం అమల్లో ఉంటుందని తెలియచేసింది.

## ఉద్యోగుల గరిష్ట వేతన పరిమితిని పెంచనున్న ఇపిఎఫ్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థకు సంబంధించి ప్రభుత్వం త్వరలో ఓ గుడ్‌న్యూస్ చెప్పే అవకాశం ఉంది. పెన్షన్ స్కీమ్‌కు సంబంధించి ఉద్యోగుల గరిష్ట వేతన పరిమితిని పెంచే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం రూ.15 వేలుగా వేతన పరిమితిని రూ.21 వేలకు త్వరలోనే పెంచనుందని వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే ఉద్యోగులు, యజమానులు చెల్లించే వాటా పెరగనుంది. దీనివల్ల ఉద్యోగుల భవిష్యనిధి ఖాతాకు జమ అయ్యే మొత్తం ఆ మేర పెరగనుంది. ప్రస్తుతం ఇపిఎఫ్ఒ గరిష్ట వేతన పరిమితిని చివరిసారిగా 2014లో సవరించారు. అప్పట్లో రూ.6,500గా ఉన్న గరిష్ట వేతనాన్ని రూ.15 వేలకు పెంచారు. 20 మంది కంటే ఎక్కువ ఉన్న సంస్థలకు మాత్రమే ఈ నిబంధన వరిస్తుంది. తాజాగా ఆ పరిమితిని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం అధికవేతనం నిర్ణయించేందుకు ఒక కమిటీని ప్రభుత్వం నియమించే అవకాశం ఉంది. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి ఎప్పటికప్పుడు గరిష్ట వేతన పరిమితిని ఈ కమిటీ సమీక్షించనుంది. సాధారణంగా ఉద్యోగి వాటాగా వేతనంపై 12 శాతం, యజమాని వాటా 12 శాతం చెల్లిస్తారు. ఉద్యోగి వాటా పూర్తిగా ఇపిఎఫ్ ఖాతాలో జమవుతుంది. యజమాని వాటా నుంచి 8.33 శాతం పింఛను పథకంలో మిగతా మొత్తం ఇపిఎఫ్ ఖాతాలో జమవుతాయి. ప్రస్తుతం ఉన్న గరిష్ట వేతన పరిమితి ప్రకారం 8.33 శాతం కింద రూ.1250 ఇపిఎఫ్ ఖాతాలోకి వెళతాయి. మిగతా మొత్తం ఉద్యోగి ఖాతాలో జమవుతాయి. గరిష్ట వేతన పరిమితి పెరిగితే ఆ మేర ఉద్యోగి వాటా, యజమాని వాటా పెరుగుతుంది. పెన్షన్ ఖాతాలో ఎక్కువ మొత్తం జమ అవుతుంది. ఉదాహరణకు ఒక ఉద్యోగి వేతనం రూ.30వేలు ఉందనుకుందాం. ఇందులో ఉద్యోగి వాటా రూ.3600 ఇపిఎఫ్‌ఖాతాలో జమవుతాయి. యజమాని వాటా కింద రూ.3600 ఉంటాయి. గరిష్ట వేతన పరిమితి రూ.15వేలును పరిగణనలోకి తీసుకుంటే 8.33 శాతం కింద రూ.1250 ఇపిఎఫ్‌ఖాతాలోకి వెళతాయి. మిగతా రూ.2350 ఉద్యోగి ఖాతాలో జమవుతాయి. అంటే నెలకు ఉద్యోగి, యజమాని వాటా కింద ఇపిఎఫ్ ఖాతాలో రూ.5950 ఉంటాయి. గరిష్ట పరిమితిని 21 వేలు చేస్తే ఆ మేర ఇపిఎస్‌లో జమ అయ్యే సుమారు రూ.1750 కి పెరగనుంది.





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**రోడ్లు మరియు భవనముల శాఖ కార్యాలయం, హైదరాబాద్**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

ఇ-నిట్ నం.**30/SE/R&B/Elec/HYD/2022-2023** తేది: 23.11.2022

జగిత్యాల వెలగటూరు (మం) ఎండపల్లి (గ్రా) వద్ద R&B పై సైడ్ లైటింగ్ ఏర్పాటు. ECV:56.64 లక్షలు. టెండర్ స్వీకరణకు చివరి తేదీ/సమయం: 09.12.2022 మ.12.00గం. వద్ద. తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in సంప్రదించు నం.9440818170.

సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్

DIPR.No.2393-DP/CL/Advt/1/2022-23 తేదీ:24.11.2022



## ప్రజా ప్రకటన

కంపెనీ పేరు డో అగ్రో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి "కార్టివా క్రాప్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్" (CIN: U01110TG1994PTC151731) గా 01 నవంబర్, 2022 నుండి మారిందని ప్రజలకు తెలియచేస్తున్నాము. ఇంతకు ముందు చెప్పిన విధంగా మినహా మరొక మార్పు ఏమీ లేదు. కంపెనీ తమ భాగస్వాములు, కస్టమర్స్, వాటాదారులు మరియు సంబంధిత అందరికీ విలువనిస్తుంది మరియు కట్టుబడుతుంది.

రమేష్ కైలాసం, డైరెక్టర్ (డీఐఎన్ నంబర్ 06740019)

**కార్టివా క్రాప్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్**

(ఇంతకు ముందు డో అగ్రో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌గా పిలువబడేది)
12వ అంతస్థు, అట్రియా బ్లాక్, వీ-అసెండాస్, ప్లాట్ నంబర్ 17, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఅవుట్, మాధాపూర్, హైదరాబాద్, తెలంగాణా, భారతదేశం, 500081.

**సీఐఎన్ నంబర్ : U01110TG1994PTC151731**

**టెలిఫోన్ నంబర్: 040-61667000 వెబ్‌సైట్: www.corteva.com**

CORTEVA agriscience

™ ® Trademarks of Corteva Agriscience and its affiliated companies. © 2022 Corteva.

www.corteva.com




## అన్ని వంతెనలపై సర్వే నివేదిక ఇవ్వాలి

### మోర్బీ ఘటనపై గుజరాత్ హైకోర్టు ఆదేశం

**అహ్మదాబాద్, నవంబరు 24:** గుజరాత్‌లో మోర్బీ వంతెన కూలిన ఘటనపై గురువారం విచారించిన ఆ రాష్ట్ర హైకోర్టు రెండు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆ రాష్ట్రంలోని వంతెనలన్నీ సరైన స్థితిలోనే ఉన్నాయా..? లేవా..? అన్నదానిపై సర్వే నిర్వహించి తమకు నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వంతెన కూలిన ఘటనలో బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పరిహారం చాలా తక్కువగా ఉన్నదని అసంతృప్తి వ్యక్తం చేసింది. బాధితుల కుటుంబాలకు గౌరవప్రదమైన పరిహారం అందించాలని ఆదేశించింది. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు నెలకు రూ.3000 సాయం చాలా తక్కువని, ఆ మొత్తం వారి దుస్తులకు, పుస్తకాలకే సరిపోదని హైకోర్టు వ్యాఖ్యానించింది. మోర్బీ వంతెన కూలిన ఘటనలో ఏడుగురు చిన్నారులు తమ తల్లిదండ్రులను కోల్పోగా, మరో 12మంది తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరిని కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ సాయాన్ని ఒక్కొక్కరికి కనీసం రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలని హైకోర్టు సూచించింది. బాధితులకు అందించే పరిహారంపై వివరంగా అఫిడవిట్ సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అక్టోబర్ 30న మోర్బీ వంతెన కూలిన దుర్ఘటనలో 135మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## 581 కిలోల గంజాయిని 2 పోలీస్ స్టేషన్ల ఎలుకలు తినేశాయి!!

**మథుర, నవంబరు 24 :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని రెండు పోలీస్ స్టేషన్లలో భద్రపరిచిన 581 కిలోల గంజాయిని ఎలుకలు తినేశాయి. ఎలుకలు తిన్న గంజాయి విలువ రూ.60 లక్షలు ఉంటుందని అంచనా. మాదక ద్రవ్యాలకు సంబంధించిన కేసులను విచారించే ప్రత్యేక కోర్టుకు ఆ రాష్ట్ర పోలీస్ అధికారులు సమర్పించిన నివేదికలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. 2020లో ఓ కేసులో పోలీసులు స్వాధీనం చేసుకున్న 386 కిలోల గంజాయిని షేర్‌గఢ్ పోలీస్ స్టేషన్‌లో, మరో కేసులో 195 కిలోల గంజాయిని హైవే పోలీస్ స్టేషన్‌లో భద్రపరచగా ఎలుకలు తిన్నాయన్నది పోలీస్ అధికారుల కథనం. అంతేకాదు, ఎలుకలు చిన్నగా ఉంటాయి, వాటికి పోలీసులంటే భయమేమి ఉంటుందంటూ అధికారులు తమ నివేదికలో పేర్కొనడం కొసమెరుపు.. పోలీసులు చెప్పిన ఈ కథనానికి సాక్ష్యాలు చూపాలని విచారణ జరిపిన అదనపు జిల్లా జడ్జి ఆదేశించారు. తదుపరి విచారణను ఈ నెల 26కు వాయిదా వేశారు.


**RELIANCE Asset Reconstruction**

**రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
11వ అంతస్తు, నార్త్‌సైడ్, R-టెక్ పార్క్, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, గోరేగావ్ (East), ముంబాయి-400063

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు రూల్ 8 (1) చూడండి).**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్‌క్రింద 26.09.2022 తేదీ ఒప్పందం ప్రకారం RARC 074 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదువబడే విభాగం 13(12)క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 09.11.2021 తేదీ గల డిమాండ్ నోటీసును సదరు నోటీస్ స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా రుణగ్రహీత మరియు హామీదారులకు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. డిమాండ్ చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత మరియు హామీదారులు విఫలమైనందున సాధారణ ప్రజానీకం మరియు రుణగ్రహీత/ సహరుణగ్రహీత/హామీదారులకు ఇందుమూలముగా సూచించునది ఏమనగా దిగువ సంతకందారుడు సదరు నిబంధనల యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క 13 (4) సెక్షన్ క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇటుపై దిగువ పేర్కొన్న ఆస్తులను 101138000005, 101137000018 మరియు 244137000004- 21/11/2022 మరియు 101101001177 మరియు 244137000005- 21/11/2022, 244137000014, 244138000004-21/11/2022 స్వాధీనం చేసుకొన్నారు. సాధారణ ప్రజానీకం మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు, మరియు హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా దిగువ పేర్కొన్న ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలయినా రుణ మొత్తానికి మరియు అటుపై తదుపరి వడ్డీతో దిగువ పేర్కొన్న విధంగా మొత్తం కొరకు రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటారు.

సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి టైమ్‌కు సంబంధించి సదరు చట్టం యొక్క సెక్షన్-13 యొక్క సబ్ సెక్షన్-8 ఏర్పాటును రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

| రుణగ్రహీత/హామీదారులు | తనఖాపెట్టిన ఆస్తుల వివరణ | 1. స్వాధీనతా తేదీ 2. డిమాండ్ నోటీసు తేదీ 3. బకాయి మొత్తం (రూ.లలో) |
|---|---|---|
| రుణగ్రహీత పేరు/సహరుణగ్రహీత పేరు మరియు వారి చిరునామాలు: ఎమ్.అంబాదాస్, టి.రామచంద్రం, ఎమ్.రజిత, మైత్రి ఎడ్యుకేషనల్‌సొసైటీ- ఇం.నం.1-12-గజ్వేల్ సిద్దిపేట మెదక్ తెలంగాణ, ఇం.నం.2-86 ముత్రాజ్, పల్లెరోడ్, ప్రగతి క్యాంపస్, గజ్వేల్ మెదక్- 502278. రుణ అకౌంట్ నం.: **101138000005, 101137000018** మరియు **244137000004**, మంజూరైన రుణ మొత్తం **101138000005- రూ.39,79,641** (ముప్పై తొమ్మిది లక్షల డెబ్బై తొమ్మిది వేల ఆరు వందల మరియు నలభై ఒకటి రూపాయలు మాత్రమే) **101138000018- రూ.3,76,800** ( మూడు లక్షల డెబ్బై ఆరువేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే) **244137000004- రూ.7,53,600** (ఏడు లక్షల యాభై మూడు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) | **ఐటమ్ నం.1:** శ్రీ గంపా సుధాకర్‌కు చెందిన శ్రీ ఎమ్.అంబాదాస్‌చే కొనుగోలు చేయబడుతున్న తెలంగాణ సిద్దిపేట పట్టణ మరియు జిల్లా వద్ద వున్న సర్వే నం.1465లో 60 చ.గజాల (తూర్పు వైపు) లేదా 50.16 చ.మీటర్ల విస్తీర్ణం గల ఓపెన్ స్పేస్ అంతా. **సరిహద్దులు: ఉత్తరం:** 21 అడుగుల రోడ్డు. **దక్షిణం:** ఇతరుల భూమి. **తూర్పు:** ఇతరుల భూమి. **పడమర:** శ్రీ ఆంజనేయులు యొక్క ఓపెన్ స్పేస్ **ఐటమ్ నం.2:** తెలంగాణ సిద్దిపేట పట్టణం మరియు జిల్లా లింగారెడ్డిపల్లి (జి.పి) వద్ద వున్న సర్వే నం. 780/E, 780, 780/A & 780/AA లోని ప్లాట్‌నంబర్లు 35, 36 మరియు 37 ఒక్కొక్కటి 150 చ.గజాల విస్తీర్ణం మొత్తం. 450 చ.గజాల మొత్తం ఆస్తి అంతా. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం.18,19, మరియు 20. **దక్షిణం:** 21 అడుగుల వెడల్పు రోడ్డు. **తూర్పు:** 21 అడుగుల వెడల్పు రోడ్. **పడమర:** ప్లాట్ నం. 38. **తనఖాదారుని పేరు: ఎమ్.అంబాదాస్** | **1. 21.11.2022** **2. 23.04.2022** **3.రూ.54,78,701/-** (యాభై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల ఒకటి రూపాయలు మాత్రమే) బకాయి మరియు **18.04.2022** నాటికి, **19.04. 2021** నుండి వర్తించే వడ్డీతో సహా పూర్తిగా చెల్లింపు వరకు. |
| రుణగ్రహీత పేరు/సహరుణగ్రహీతలు వారి యొక్క చిరునామాలు: కరుణాకర్ రెడ్డి కయ్యాం,శ్రీమతి సరిత బట్టు, శివారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ- ఆర్‌హెచ్ నం.4-27, తీగుల్, జగదేవ్‌పూర్ మండలం, తీగుల్ మెదక్ తెలంగాణ- 502311. రుణ అకౌంట్ నం.: **101101001177** మరియు **244137000005**, మంజూరైన రుణ మొత్తం **101101001177- రూ.35,51,000** (ముప్పై అయిదు లక్షల యాభై ఒక్క వేయి రూపాయలు మాత్రమే) **244137000005- రూ.5,39,100** (అయిదు లక్షల ముప్పై తొమ్మిది వేల వంద రూపాయలు మాత్రమే). | తెలంగాణ మెదక్ జిల్లా తీగుల్ గ్రామం మరియు మండలం వద్ద వున్న సర్వే నం.639/A5 లోని ఎక.0.30 గుంటల విస్తీర్ణంలో కన్వర్టడ్ భూమి మరియు భవనములు మొత్తం ఆస్తి అంతా. **సరిహద్దులు: ఉత్తరం:** చాకలి బాలయ్య యొక్క భూమి. **దక్షిణం:** ఎడ్ల జనార్ధన్ రెడ్డి యొక్క భూమి. **తూర్పు:** బట్టు నారం రెడ్డి యొక్క భూమి. **పడమర:** 15 అడుగుల రోడ్. **తనఖాదారుని పేరు:** శ్రీ కయ్యాం కరుణాకర్‌రెడ్డి | **1. 21.11.2022** **2. 29.11.2021** **3.రూ.38,76,051/-** (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై ఆరు వేల యాభైఒక్క రూపాయి మాత్రమే) బకాయి మరియు **24.11.2022** నాటికి, **25.11. 2021** నుండి వర్తించే వడ్డీతో సహా పూర్తిగా చెల్లింపు వరకు. |
| రుణగ్రహీత పేరు/సహరుణగ్రహీత పేరు మరియు వారి చిరునామాలు: గోలి శ్రీనివాస్, టి.భాస్కర్, జి.మంజుల, టి.వాణి, విఘ్నేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ- ఇం.నం. 1-3-130, పారుపల్లి సిద్దిపేట, గీతాభవన్ దగ్గర మెదక్- 502103, ఇం.నం.1-3-130 పారుపల్లి వీధి, గీతాభవన్ దగ్గర, సిద్దిపేట, మెదక్- 502103. ఇం.నం. 12-4-93, పాతపోస్ట్ ఆఫీస్ ప్రక్కన, మెదక్ రోడ్, సిద్దిపేట, మెదక్-502103. రుణ అకౌంట్ నం.: **244137000014, 244138000004** మంజూరైన రుణ మొత్తం **244137000014- రూ.4,12,100** (నాలుగు లక్షల పన్నెండు వేల వంద రూపాయలు మాత్రమే) **244138000004- రూ.26,67,330** (ఇరవై ఆరు లక్షల అరవై ఏడు వేల మూడు వందల ముప్పై రూపాయలు మాత్రమే). | తెలంగాణ సిద్దిపేట జిల్లా మరియు మండలం, మదిర్ లింగారెడ్డి పల్లి గ్రామం, ప్రశాంతినగర్ వద్ద వున్న, 200 చ.గజాల విస్తీర్ణం బ్లాక్ 13, సర్వే నం. 1877, ప్లాట్ నం.198 మొత్తం అంతా. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 199, **దక్షిణం:** ప్లాట్ నం.197. **తూర్పు:** ప్లాట్ నం. 63.**పడమర:** 23 అడుగుల వెడల్పు రోడ్. **తనఖాదారుని పేరు: తమిశెట్టి భాస్కర్.** | **1. 21.11.2022** **2. 25.07.2022** **3.రూ.33,00,070/-** (ముప్పై మూడు లక్షల మరియు డెబ్బై రూపాయలు మాత్రమే) బకాయి మరియు **19.07.2022** నాటికి, **20.07. 2022** నుండి వర్తించే వడ్డీతో సహా పూర్తిగా చెల్లింపు వరకు. |

ప్రదేశం : తెలంగాణ
తేదీ : **25.11.2022**

సం/- అధీకృత అధికారి
రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరఫున



इंडियन बैंक Indian Bank ALLAHABAD

**SAM లార్జ్ బ్రాంచ్ ఢిల్లీ, మొదటి అంతస్తు, 17, పార్లమెంట్ వీధి, న్యూఢిల్లీ**
**ఫోన్: 011-23342168,**
**ఇ-మెయిల్ : armbdelhi@indianbank.co.in**

**SAM లార్జ్, ఢిల్లీ బ్రాంచితో M/s. Bee Pee పవర్ లిమిటెడ్ యొక్క రుణగ్రహీత కంపెనీ యొక్క సస్పెండ్ కాబడిన డైరెక్టర్లు మరియు స్టేక్ హోల్డర్లకు కారణం తెలపాల్సింగా జారీ చేయబడిన ప్రకటన**

To

M/s. Bee Pee పవర్ లిమిటెడ్, B-402, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, రోడ్ నెం.6, బంజారాహిల్స్, హైదరాబాద్-34
మరియు ఫ్లాట్ నెం. 115 & 116, 5వ అంతస్థు, మంధిని కాంప్లెక్స్, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్-38.
1. Mr. మద్దిపోడి వెంకట సత్యరాము (సస్పెండ్ కాబడిన డైరెక్టరు) 4-62, బొమ్మూరు, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్-533124.
2. Mr. గుద్దల సురేంద్రనాథ్, (సస్పెండ్ కాబడిన డైరెక్టరు) డోర్ నెం. 4-58-3, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-17, విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
3. Mr. భల్లమూడి రవికిషన్, (సస్పెండ్ కాబడిన డైరెక్టరు), డోర్ నెం. 56-10-14/1, విద్యానగర్, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్-533124.
4. Mr. ఉండవల్లి శేషువర్ధన్ (సస్పెండ్ కాబడిన డైరెక్టరు), 4-62, బొమ్మూరు, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్-533124.
5. Mrs. సరస్వతి గాలి, (సస్పెండ్ కాబడిన డైరెక్టరు), B-402, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, రోడ్ నెం.6, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
6. Mr. భానుప్రకాశ్ గాలి (సస్పెండ్ కాబడిన డైరెక్టరు) B-402, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, రోడ్ నెం.6, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
7. M. సత్యనారాయణ చౌదరి (ప్రధాన ప్రయోజనం పొందు యజమాని) డోర్ నెం. 4-62, పంచాయతీ వీధి, బొమ్మూరు, రాజమండ్రి (గ్రామీణం) తూ.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్-533124.

అయ్యా,

**విషయము: M/s. Bee Pee పవర్ లిమిటెడ్ విత్ SAM లార్జ్, ఢిల్లీ బ్రాంచి.- ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్‌గా వర్గీకరణ- కారణం తెలపాల్సింగా నోటీసు.**

ఈ యొక్క ప్రకటన ఉద్దేశ్యపూర్వక డీఫాల్టరర్ స్క్రీనింగ్ కమిటీ (WDSC) తన యొక్క ఆదేశాలు/నిర్ణయం తేది 04-11-2022 మరియు పైన తెలువబడిన స్క్రీనింగ్ కమిటీ యొక్క పరిశీలనల మేరకు దిగువ విధంగా జారీ చేయబడినది. ఏమనగా, మొదటి ఆరుగురు సస్పెండ్ కాబడిన డైరెక్టర్లు మరియు ఏడవ వ్యక్తి ప్రధాన లబ్దిదారుడైన యజమానిగా ఉండి మా బ్యాంకు నుండి రుణ సౌకర్యాన్ని పొందియున్నాడు. పైన తెలువబడిన రుణగ్రహీత కంపెనీ అనగా M/s. Bee Pee పవర్ లిమిటెడ్ 02/08/2010 తేదీన రూ.4,20,72,794 రుణ సౌకర్యాన్ని తెలువబడిన మంజూరు లేఖ మరియు మీ అందరి ద్వారా నిర్వహింపబడిన లేఖ ద్వారా మా యొక్క అంతర్జాతీయ ఫైనాన్స్ బ్రాంచి, 1వ అంతస్థు, 17 పార్లమెంటు వీధి, పరిశీలన మీదట మంజూరు చేయబడియున్నారు. సంస్థకు మంజూరు చేయబడిన పరిమితి దిగువ తెలువబడిన సెక్యూరిటీల ద్వారా సురక్షితం చేయబడియున్నవి. ఈ సౌకర్యము వడ్డీ, అదనపు వడ్డీ, జరిమానాపై వడ్డీ, అప్ ఫ్రంట్ ఫీజు, వ్యయాలు, ఛార్జీలు, ఖర్చులు మరియు అన్ని ఇతర మొత్తాలు సెక్యూరిటీ ట్రస్టీల ద్వారా రుణదాతలకు సురక్షితమై ఉంటాయి.

ఎ) రుణగ్రహీత యొక్క అన్ని స్థిరాస్తులు మరియు ఆస్తులు తనఖా పెట్టబడినవి మొదటి ఛార్జీగా ఉంటాయి. అనగా ఆంధ్రప్రదేశ్, గూడూరు సబ్ రిజిస్ట్రీ, మనుబోలు మండలం, పిడుగురాళ్ల గ్రామంలో గల 16.41 ఎకరాల విస్తీర్ణం గల భూమి మరియు ఈ ప్రాజెక్టుకు సంబంధించి భవిష్యత్తులో సేకరించబడే ఏదేని ఇతర ఆస్తి మరియు ఆస్తులతో కూడి ఉంటాయి.
బి) తాకట్టు/తనఖా అన్ని చరాస్థులకు సంబంధించి, చరాస్థిగా గల ప్లాంటు మరియు యంత్రాలతో పాటుగా యంత్రాల విడిభాగాలు, పనిముట్లు మరియు విడిభాగాలు రుణగ్రస్తులకు చెందినవి, ప్రస్తుతం గలవి మరియు భవిష్యత్తులో ఉండబోయే వాటిపై మొదటి ఛార్జీ.
సి) మొదటి ఛార్జ్/అన్ని అప్పులు, ఆదాయాలు (యూజర్ ఛార్జీలతో సహా) మరియు రుణగ్రహీతలకు సంబంధించిన స్వీకృతులు.
డి) రుణగ్రహీతకు చెందిన ట్రస్ట్ & రీటెన్షన్ అకౌంట్ (TRA), DSRA, FRA (ఫ్యూయెల్ రిజర్వు అకౌంట్)తో సహా రుణగ్రహీత యొక్క అన్ని బ్యాంకు ఖాతాలలో గల నిధులు.
ఇ) రుణగ్రహీతకు ప్రమోటర్లు/స్పాన్సర్లు షేర్ హోల్డింగ్ గల వారి 100% తనఖా పెట్టబడినవి.
ఎఫ్) రుణగ్రహీత యొక్క హక్కు, టైటిల్, లాభాలు మరియు రుణగ్రహీత యొక్క ప్రాజెక్టు ఒప్పందాలు, బీమా పాలసీలు మరియు బీమా ప్రక్రియలు మొ॥ అన్నీ ఫస్ట్ ఛార్జీలు.
జి) గుడ్‌విల్‌కు పరిమితం కానటువంటి ప్రాజెక్టు యొక్క అన్ని కనిపించని ఆస్తులపై ఫస్ట్ ఛార్జీ.
హెచ్) ప్రాజెక్టు యందు ప్రమోటర్లు/స్పాన్సరర్ల యొక్క అన్ని వ్యయాలు మరియు కొరతల పై వెచ్చించబడిన మొత్తాలు, ప్రాజెక్టు పూర్తి చేయుటకు వ్యయం చేయబడిన నగదు మరియు అన్ని పరిపాలక, సాంకేతికతలు మరియు ప్రాజెక్టు పూర్తి చేయుటకు ఆర్థిక సహకారములు మరియు రుణదాతలకు గల అన్ని అభ్యంతరములు మరియు ఏజెంట్లకు చెల్లించిన మొత్తాలు.
ఐ) రుణదాతల ద్వారా నిర్దేశించబడిన ఏదేని ఇతర సెక్యూరిటీలు. తనఖా ఒప్పందాలు/పత్రాలు పైన తెలిపిన విధంగా పేర్కొనబడిన సెక్యూరిటీ గ్రాంటు, రుణదాతల తరఫున సెక్యూరిటీ ట్రస్టీగా తెలువబడిన వన్నీ ఇక మీదట "ద సెక్యూరిటీ డాక్యుమెంట్లు"గా వ్యవహరింపబడతాయి. ఒకవేళ అవసరమైతే, రుణదాతలు రెండవ అప్పగింతగా మరియు SPV యొక్క ఆస్తులపై తెలువబడిన మెంబర్ యూనిట్లకు విధేయతగా అప్పగించగలరు.

పైన తెలువబడిన రుణగ్రహీతగా గల యూనిట్ వడ్డీని చెల్లించేందుకు మరియు ఇతర ఛార్జీలను మరియు అసలు మొత్తంలో కిస్తీలను రుణగ్రహీతల హామీదారుల ద్వారా మంజూరు టిక్కెట్టు మరియు రుణ ఒప్పందాల్లో వర్గీకరించిన విధంగా అంగీకరించిన మొత్తాలను చెల్లించమని కోరవచ్చును. ఏది ఏమైనప్పటికీనీ, రుణగ్రహీత బకాయి మొత్తాలను చెల్లించడంలో విఫలమయ్యారు మరియు రుణ ఒప్పందానికి సంబంధించి నిబంధనలను పాటించడంలో విఫలం చెందారు. కావున ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఇట్టి ఖాతా NPAగా వర్గీకరించబడినది.
ఖాతా యొక్క ఇట్టి పరిస్థితి దిగువ విధంగా పరిగణింపబడుచున్నది.

(రూ॥ కోట్లలో)

| వ.నెం. | NPA తేది | 08/11/2022 నాటికి బకాయిలు |
|---|---|---|
| 1. | 23.08.2012 | 4.98 |

రుణగ్రహీత కంపెనీ యొక్క సస్పెండ్ కాబడిన డైరెక్టర్లు మరియు ఇతర స్టేక్ హోల్డర్ల ద్వారా పొందబడిన వైఫల్యం దృష్ట్యా, ఈ కేసు 04.11.2022న WDSC ద్వారా పరీక్షింపబడినది. ఇట్టి పరిశీలనయందు రుణగ్రహీత కంపెనీ యొక్క సస్పెండ్ కాబడిన డైరెక్టర్లు మరియు ఇతర స్టేక్ హోల్డర్లు RBI ద్వారా నిర్దేశించబడిన మార్గదర్శకాల అమలులో విఫలం చెందినారు. రుణగ్రహీత కంపెనీ యొక్క సస్పెండ్ కాబడిన డైరెక్టర్లు మరియు ఇతర స్టేక్ హోల్డర్లు వివిధ ఉద్దేశ్యపూర్వక అక్రమాలకు/వైఫల్యాలకు ఉద్దేశ్యపూర్వకంగా పాల్పడినట్లు విల్‌ఫుల్ డీఫాల్టర్ స్క్రీనింగ్ కమిటీ ద్వారా గమనింపబడినది మరియు RBI ద్వారా జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం ఉద్దేశ్యపూర్వకంగా డీఫాల్టర్‌గా మారినట్లు వర్గీకరింపబడుచున్నది.

చర్య ప్రారంభ తేది :
➢ క్లాజు నెం. 2.1.3(బి) యందు 2.2.1(బి) ద్వారా చదువబడే నిధుల మళ్ళింపు
➢ RBI మాస్టర్ సర్క్యులర్ యొక్క క్లాజు 2.1.3(సి) నిబంధనల ప్రకారం నిధుల అక్రమ రవాణాకుగాను తేది: 01.07.2015 ప్రకారం ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్.

రుజువులు/ఉద్దేశ్యపూర్వక డీఫాల్ట్ సందర్భాలు :
నిధుల మళ్లింపు/అక్రమ రవాణా
M/s. సూరి & కంపెనీ తేది: 26.08.2015 యొక్క ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక యొక్క గమనికలు దిగువ విధంగా గలవు.

**1. ప్రాజెక్టు నిధుల వినియోగం మరియు లావాదేవీల వాస్తవాలు :**
❖ ఈ యొక్క రుణ సౌకర్యం క్రింద ఊహింపబడిన ప్రాజెక్టు ప్రారంభం కాలేదు. భూమిని సేకరించడం తప్పించి, ఎటువంటి ప్రధాన కార్యమూ చేపట్టబడలేదు. మంజూరు చేయబడిన రూ.4.20 కోట్లలో కేవలం రూ.1.82 కోట్లు మాత్రమే అసెట్ మేనేజర్ నుండి అభ్యర్థన మీదట పంపిణీ చేయబడినవి. కానీ, ఈక్విటీ కాంట్రిబ్యూషన్ యందు కొరత కారణంగా కంపెనీ యొక్క ప్రమోటరు Mr.MVS రాము ప్రాజెక్టు అమలు ప్రక్రియతో ముందుకు సాగలేకపోయారు.
❖ రుణదాతకు సమర్పించిన ప్రత్యేక ఆడిటర్ యొక్క 31.08.2010 నాటి యుటిలైజేషన్ ధృవపత్రం ప్రకారం రూ.30.00 కోట్లు స్వంత పెట్టుబడిగా చూపబడినవి. మిగతా రూ.2.07 కోట్ల పెట్టుబడి TRA ద్వారా మళ్లింపబడినది.
❖ FAR ప్రకారం, రూ.68.43 కోట్ల మొత్తం నిధిలో (స్వంత ఈక్విటీ రూ.30.00 కోట్లు+రూ.2.07 కోట్లు TRA వి మరియు పంపిణీ చేయబడిన రుణం రూ.36.36 కోట్లు అడ్వాన్సు మొత్తం రూ.53.42 కోట్లు (రూ.24.98 కోట్లు ఈక్విటీ నుండి మరియు రూ.28.44 కోట్లు బ్యాంకు రుణానికి చెందినవి)లు EPC కాంట్రాక్టర్లు M/s. ప్రథమ్ ఎన్విరోటెక్ ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్‌కు ఇవ్వబడినవి మరియు తదుపరి తిరిగి చెల్లించబడినవి మరియు ప్రమోటరు/రుణగ్రహీత EPC కాంట్రాక్టర్లకు మొత్తం అడ్వాన్సు EPC కాంట్రాక్టర్లకు వాపసు చేసినట్లుగా రూఢీ చేసియున్నారు. కానీ, అట్టి మొత్తం TRA ద్వారా చెల్లింపబడలేదు. ప్రాజెక్టు నిధి యొక్క మొత్తం రూ.68.43 కోట్లలో, (ఈక్విటీ- రూ.32.07 కోట్లు మరియు రుణం-రూ.36.36 కోట్లు), రూ.57.92 కోట్లు ప్రాజెక్టు కోసం వినియోగింపబడలేదు.

**2. గ్రూపు కంపెనీలకు నిధుల బదిలీ :**
❖ ప్రాజెక్టు యొక్క EPC కాంట్రాక్టు నిర్మాణం ప్రకారం రుణగ్రహీత EPC కాంట్రాక్టరు ప్రథమ్‌నకు ప్రాజెక్టు రుణం నుండి రూ.28.44 కోట్లను అడ్వాన్సు చెల్లింపుగా చేసియున్నారు. తిరిగి ప్రథమ్ నుండి 17.19 కోట్లను రుణగ్రహీత యందు ఆసక్తి కల్గిన డైరెక్టర్లకు చెల్లించినారు. ఈ విషయంలో, సర్వీసు ట్యాక్స్ డిపార్టుమెంటునకు చేసికొన్న అభ్యర్థనలో, రుణగ్రహీతకు చెందిన కొన్ని కంపెనీలకు నిర్దేశిత నిధులను ఎటువంటి కారణం చూపకుండానే రుణగ్రహీత ఆదేశాల మేరకు బదిలీ చేసినట్లుగా ప్రథమ్ పేర్కొన్నది. ఇట్టి వానికి చెలామణిలో గల ఎటువంటి సబ్ కాంట్రాక్టులు లేవని కూడా తెలుపడం జరిగినది. ఏదిఏమైనప్పటికీని, ఇట్టి బదిలీలకు సంబంధించి పత్రరూపేణా రుజువులు అనగా కాంట్రాక్టు తరహా, సరఫరాల పరిధి, సేవల పరిధి, సరఫరాలు చేపట్టిన కాలపరిమితులు, పూర్తి చేసిన సేవలు మొ॥ వాటి వివరములను రుణగ్రహీత ఎక్కడా పొందుపరచ లేదు. ఇట్టి పరిస్థితులలో, తీసుకొన్న రుణం అందు నిమిత్తం కాకుండా గ్రూప్ ఆఫ్ కంపెనీలకు బదిలీ చేయబడినట్లుగా ఆడిటర్ భావించుచున్నారు.

**3. ఒప్పందం నిబంధనల ఉల్లంఘన :**
❖ బ్యాంకుల నుండి తీసికొని వచ్చిన రుణ మొత్తాలను (PMDO రుణదాతల నుండి కాకుండా)/ థర్డ్ పార్టీల నుండి తీసికొని వచ్చిన రుణాల గురించి రుణగ్రహీత ఎక్కడా ప్రస్తావించలేదు. మరియు అసెట్ మేనేజరు/ రుణదాతల/PMDO నుండి ఎట్టి ఆమోదం పొందలేదు. ఇట్టిది సాధారణ రుణ ఒప్పందం యొక్క క్లాజు 7.3 యందు తెలువబడిన నిర్దేశితాలను ఉల్లంఘించడమే.

**4. థర్డ్ పార్టీ రుజువుల గమనికలు :**
❖ అసెట్ మేనేజరు ద్వారా తీసుకొనబడిన ప్రాజెక్టు స్థలం మరియు ఆస్తుల స్వతంత్ర మదింపు నుండి ప్రాజెక్టు యొక్క ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.1.81 కోట్లుగా డిసెంబరు 2013 నాటికి అంచనా వేయబడినది. PMDO రుణదాతచే ఇవ్వబడిన రూ.36.36 కోట్ల ఈక్విటీ పెట్టుబడిలో, రూ.2.07 కోట్లు TRA ద్వారా, సుమారు రూ.4.65 కోట్లు వడ్డీ మొత్తం మరియు రూ.2.86 కోట్లు ప్రాథమిక మరియు ప్రీ-ఆపరేటివ్ ఖర్చులుగా గలవు. ఇది వాస్తవమని భావించినప్పటికినీ, వడ్డీ మరియు ప్రీ-ఆపరేటివ్ ఖర్చులు ప్రాజెక్టు యొక్క పెట్టుబడి మొత్తంలో ప్రత్యక్ష పెట్టుబడి కాదు. PMDO రుణదాతల ద్వారా ప్రాజెక్టు ఆస్తులకు సమకూర్చబడిన నిధులు రూ.28.85 కోట్లుగా గలవు. అప్పటి తేదీ నాటికి నివేదిక ప్రకారం ప్రాజెక్టు యొక్క నిర్ధారిత విలువ రూ.1.81 కోట్లు మాత్రమేనన్నది గమనింపదగ్గ విషయం. అందువల్ల మిగతా మొత్తం రూ.27.04 కోట్లు ప్రాజెక్టు కోసం వినియోగింపబడలేదు. ఇప్పటికే గమనించినది ఏమనగా రూ.17.19 కోట్లు ప్రమోటర్లకు ఆసక్తి గల నిర్దేశిత పార్టీలకు అడ్వాన్సుగా చెల్లింపబడినవి. వాటి వివరములు :

(రూ॥ కోట్లలో)

| కంపెనీ పేరు | Bee Pee పవర్‌తో కామన్ డైరెక్టరు | కాంట్రాక్టరు లేదా LOI లభ్యత | మొత్తం |
|---|---|---|---|
| శ్రీ బాలాజీ ఇన్‌ఫ్రాకార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ | Mr.MVS రాము Mr. సురేంద్రనాథ్ గబ్బాల | అవును | 13.34 |
| PGM ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రై.లిమిటెడ్ | Mr.MVS రాము Mr. సురేంద్రనాథ్ గబ్బాల | అవును | 3.65 |
| మద్దిపూడి కన్సల్టెంట్స్ ప్రై.లిమిటెడ్ | Mr.MVS రాము Mr. సురేంద్రనాథ్ గబ్బాల | అవును | 0.20 |
| మొత్తం | | | **17.19** |

❖ ఇక, రుణగ్రహీత ప్రథమ్‌నకు అడ్వాన్సులుగా చెల్లించిన మొత్తాలు అన్నింటినీ వాపసు పొందినట్లుగా అంగీకరించియున్నారు. ఈ వాస్తవాన్ని రుణగ్రహీత తేది 28వ అక్టోబరు, 2011 నాటి ప్రథమ్‌కి రాసిన లేఖలో రూఢీ చేసియున్నారు. దీనిని అసెట్ మేనేజరుకు ఏ సందర్భంలోనూ తెలియజేయడం జరగలేదు.

ఇట్టి పరిస్థితులలో, ఈ ప్రాజెక్టు అమలుకు పొందిన రుణాలను వినియోగించకపోవడంతో పూర్తి మొత్తాన్ని TRA కి తిరిగి చెల్లించవలసిన బాధ్యత రుణగ్రహీతపై గలదు. TRA కి రుణంగా పొందిన మొత్తాలను తిరిగి చెల్లించకపోవుట అనునది నిధులు మళ్లింపబడినవన్నదానికి రుజువుగా నిలుస్తాయి.
కావున, పైన తెలుపబడిన వాని నుండి, నిధులు రుణగ్రహీత కంపెనీ మరియు దాని యొక్క డైరెక్టర్ల ద్వారా మళ్లింపబడినవి/బదిలీ చేయబడినవని రూఢీ చేస్తున్నాయి.
పైన తెలుపబడిన వాని ప్రకారం 2.2.1 (బి) ద్వారా చదువదగు క్లాజు 2.1.3 (బి) యందు నిధుల మళ్లింపు మరియు RBI మాస్టర్ సర్క్యులర్ నెం. RB/2015-16/100 DBR. నెం. CID. BC.22/20.16.003/2015-16, తేది: 01.07.2015 యొక్క క్లాజు 2.1.3(సి) ప్రకారం నిధుల రవాణా చేసినందుకుగాను, WDSC ద్వారా మీయందు ప్రతీ వ్యక్తీ, తెలుపబడిన నిధుల రవాణా/నిధుల మళ్లింపు/ఇందులో నిర్దేశించబడిన కారణాల ప్రకారం ఉద్దేశ్యపూర్వక డీఫాల్టర్లుగా ఎందుకు ప్రకటింపవద్దో కారణం తెలుపాల్సిన అవసరం కలిగి యున్నారు.
మీ యొక్క ప్రత్యుత్తరం మాకు 15.12.2022 లేదా అంతకు ముందుగా చేరునట్లుగా చూసుకొనగలరు, లేని పక్షంలో ఈ సమాధానం ఇచ్చేందుకు మీ వద్ద ఎటువంటి కారణం/సమాధానం లేదని భావిస్తూ ఈ యొక్క కమిటీ ఈ విషయంలో తమ వద్ద గల రికార్డుల ప్రకారంగా తదుపరి ప్రక్రియను చేపట్టడం జరుగుతుంది.

బ్రాంచి మేనేజరు
**విల్‌ఫుల్ డీఫాల్టర్ స్క్రీనింగ్ కమిటీ (WDSC) తరపున.**

వార్త


మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.

–బాల్జాక్

# మాదకద్రవ్యాల ముప్పు

మాదకద్రవ్యాల వ్యసనం వినాశానికి దారితీస్తుందని, దానిపై రాజీలేని పోరాటం చేసి సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉన్నదని పాలకులు ఏనాటి నుంచో చెప్తూనే ఉన్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో యేడాదియేడాదికి విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్రప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ, అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇక్కడా, అక్కడా అనికాదు. అనేక దేశాలతోపాటు ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ మారుమూల అటవీ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. మెక్సికోలోనే మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యాపారం యేటా ఇరవైవేల కోట్ల డాలర్లకుపైగా పెరిగిందని అనధికార అంచనా. ఇది యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘనిస్థాన్, ఇతర గల్ఫ్‌దేశాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఐక్యరాజ్యసమితికి చెందిన మాదకద్రవ్యాల నేరాల విభాగం లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా మత్తుమందు వినియోగదారుల సంఖ్య యేడాదికియేడాదికి పెరిగిపోతున్నదని, భారతదేశానికి సంబంధించి మత్తుబానిసలు దాదాపు పది, పన్నెండు కోట్ల వరకు ఉండవచ్చునని అంచనా. గల్ఫ్‌లోని ఒమన్‌లో సాగు ఆదిలో ఎనిమిది ఎకరాల్లో కట్ అనే మాదకద్రవ్యం మొక్క నేడు దాదాపు ఎనభై లక్షల ఎకరాలకు పెరిగిపోయింది. అంతర్జాతీయంగా పరిశీలించినా, ఒక్క హెరాయిన్ వాడకం దాదాపు రెండు వేల టన్నులకుపైగా మించి ఉంటుందని మాదకద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక గతంలో వెల్లడించింది. భారత్‌తోసహా బల్గేరియా, అమెరికా, మయన్మార్, అఫ్ఘనిస్థాన్, టర్కీ, తదితర దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్‌లో పదేళ్ల క్రితం హెరాయిన్ వినియోగం ఇరవై, ముప్పై టన్నులుకాగా ఇప్పుడు పది, ఇరవై రెట్లకు పెరిగిపోయింది. దేశంలో ప్రతి ఇరవై మందిలో ఒకరు ఆల్కహాల్, ప్రతి నలభై మందిలో ఒకరు ఈ మత్తుపదార్థాలకు అలవాటుపడుతున్నారని, ఇది అనేక అనర్థాలకు దారితీస్తున్నదని అధ్యయనాలు వివరిస్తున్నాయి. దీనికితోడు మెదడు, గుండె జీర్ణాశయం కాలేయం వంటి శరీర భాగాలపై ప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులు అవుతున్నారు. అన్నింటికంటే మించి నల్లమందుతో ఆరోగ్యాన్ని సర్వనాశనం చేసుకుంటున్న యువత ఐదుదేశాల్లో భారీగా ఉన్నట్లు బయటపడింది. ఈ జాబితాలో భారత్ కూడా ఉండడం గమనార్హం. బంగ్లాదేశ్, పాకిస్థాన్, కజికిస్థాన్ వంటి దేశాల్లో నిషేధ మత్తుమందులను దాదాపు ముప్పై కోట్ల మంది వాడుతున్నట్లు అంచనా. ఇక థాయిలాండ్ కంబోడియా, మయన్మార్ మాఫియా రాజ్యాంగత్రయంగా రూపాంతరం చెందాయి. ఆ దేశాల నుంచి అనేక రహస్య మార్గాల ద్వారా బంగ్లాదేశ్‌కు చేరుకొని అక్కడ నుండి సరిహద్దులు దాటి భారత్‌లోకి రవాణా అవుతున్నాయి. ఇప్పుడు మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద కేంద్రంగా రూపుదిద్దుకొన్నది. అన్నింటికంటే ముఖ్యంగా కొందరు విద్యార్థినీవిద్యార్థులను ఒక వ్యూహం ప్రకారం ఈ వ్యాపారంలోకి దింపుతున్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఐటి ఉద్యోగులు ఒకరు వైజాగ్ ప్రాంతం నుండి హాషిస్ ఆయిల్‌ను తీసుకువచ్చి అమ్ముతూ పట్టుబడ్డాడు. లీటరుకు మూడు లక్షలవరకు సంపాదిస్తున్న ఆ యువకుడుచివరకు పోలీసులకు చిక్కాడు. ఇక మరో యువకుడు డార్క్‌నెట్ ద్వారా ఎల్‌ఎస్‌టీ వ్యాపారం చేస్తూ హైదరాబాద్ నార్కో టిక్ విభాగానికి పట్టుబడ్డాడు. ఇలా తరుచుగా ప్రొఫెషనల్ కోర్సు చేసిన విద్యార్థినీ విద్యార్థులు ఈ మత్తుపదార్థాల రవాణాలో పాల్గొంటూ పట్టుబడుతూనే ఉన్నారు. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఆ దిశగా నడిపిసు_ౖండడం దురదృష్టకరం. పట్టణాలు, నగరాల్లోని పిల్లలను మాదకద్రవ్యాల మాఫియా ముఠాలు లక్ష్యాలుగా చేసుకొని వాళ్లను ఒక వ్యూహం ప్రకారం ఈ ఉచ్చులోకి దించుతున్నాయి. వారి ద్వారానే వ్యాపారాన్ని పెంచుకుంటున్నారు. బాలలహక్కుల పరి రక్షణకోసం ఏర్పాటు చేసిన జాతీయ సంఘం గతంలో వెలువరించిన నివేదికలో కొన్ని అంశాలు దిగ్భ్రాంతే కాదు ఆవేదన, ఆందోళన కలిగిస్తున్నాయి. పదిహేను నుంచి పంతొమ్మిదేళ్ల మగపిల్లలు దాదాపు ఇరవైతొమ్మిది శాతం పొగాకుకు, పదకొండు శాతం ఆల్కహాలుకు అలవాటు పడుతున్నారని స్పష్టంచేసింది. పదిహేనేళ్లలోపే ఒపియం, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాలు విరివిగా వాడుతున్నారని ఆ నివేదిక వెల్లడించింది. ఇంత ప్రమాదకరంగా మారుతున్న ఈ మాదకద్రవ్యాల విస్తరణను అడ్డుకొని యువతను కాపాడేందుకు ప్రభుత్వపరంగా ఆశించిన మేరకు చర్యలు తీసుకోవడం లేదు. కేసులు పెడుతున్నా, శిక్షలు పడినవారు జైళ్లకు వెళ్లితిరిగి వచ్చిమళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌కు సంబంధించి నైజీరియన్లు ఎక్కువగా పట్టుబడుతున్నారు. కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడు తున్నా పెద్దఎత్తున అరెస్టులు చేస్తున్నా ఈ వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతోకాకుండా ఆచరణలో చూపాల్సిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వంపైనే పూర్తిబాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా, త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్పా ఈ ముప్పు తప్పే అవకాశాలులేవు.

ప్రపంచంలో ప్రతి మనిషీ ఏదో ఒక విధంగా పనికి వస్తాడు. ప్రతి జీవితానికి ఓ అర్థం, పరమార్థం విధిగా ఉంటాయి.



నథానియల్ హాథోర్న్

మహాత్ముల జీవితాలు గుమ్మడి పాదుల వంటివి. అవి పుట్టిన స్థలం నుంచి చాలా దూరం పాకి అచ్చట కాయలనిస్తాయి.



శ్రీ మళయాళ స్వామి

# ప్రజావాక్కు



## రైల్వేఆస్తుల విక్రయం

రైల్వే భూములను లీజుపద్ధతిలో ప్రైవేట్ రంగానికి కట్టబెట్టేందుకు వీలుగా కేంద్రప్రభుత్వం జారీచేసిన జీవోపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రైల్వేలకు ఎక్కువ ఆదాయాన్నిసమకూర్చి, రమారమి లక్షపాతికవేల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో కేంద్రమంత్రివర్గం తీసుకున్న విధాన నిర్ణయం వలన భవిష్యత్తులో రైల్వేకు సంబంధించి ఒక్క భూమి కూడా మిగలదని, తక్కువ ధరలలో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలు ఈ భూములను చేజిక్కించుకునే విధానం ఎంతమాత్రం సరైనది కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లీజుకు తీసుకున్న సంస్థల నుండి వసూలు చేసే భూమి లైసెన్స్ రుసుము ఆరు శాతం నుంచి 1.5 శాతానికి గణనీయంగా తగ్గించారు. అంటే నామమాత్రపు రుసుముకే విలువైన రైల్వే భూమిని లీజుకు ఇవ్వదలచారన్న విషయంస్పష్టం అవుతోంది. రైల్వే ఆస్తుల గరిష్ట విలువ ఒక లక్షాపదిహేడువేల కోట్లు కాగా రైల్వే వద్ద 4.77 లక్షల హెక్టార్ల భూమి ఉందని సమాచారం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## దురాశ దుఃఖానికి చేటు

ఉత్తర భారతంలోని చాలా రాష్ట్రాలు బిజెపి గుప్పిట్లో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ చాలాఏళ్ల నుంచి అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణలోను పాగావేయాలని చూస్తోంది. అందుకు పకడ్బందీ ప్లాన్లు వేస్తూ ఇప్పటి నుంచే హడావుడి చేస్తోంది. ఆ పార్టీకి చెందిన నేతల మాటలు, చేతలు తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వచ్చేసినట్టుగా ఉంటున్నాయి. ఒక్క తెలంగాణలోనే కాదు అన్ని రాష్ట్రాలలోను తామే గెలవాలని అన్ని రాష్ట్రాలు తమకే దక్కాలని ప్రతిరాష్ట్రంలోను కాషాయ జెండా రెపరెపలాడాలని అనుకుంటున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## పేదలకు రక్షణ కరవే

ప్రభుత్వం అందించే అన్ని పథకాలు పొందుకుంటూ ఆ గ్రామ వాసులుగా గుర్తింపబడ్డ వారిమధ్య భూ వివాదాలుచోటు చేసుకుంటే ఆ వివాదాలను పరిష్కరించి న్యాయాన్ని అందించవలసిన అధికారులు, ప్రభుత్వం ఆ వివాదాలనే ఆసరాగా చేసుకొని సైబర్ నేరస్తులవలె గ్రామస్తులెవ్వరికి తెలియకుండా ఆరు నెలల క్రితమే ఒక ప్రైవేట్ కంపెనీకి మొత్తం ఆ గ్రామాన్ని డబ్బుకు అమ్మివేయడం కొత్తగా, వింతగా అనిపిస్తుంది. గ్రామస్తులకు చేసి ద్రోహంగానే భావించవలసి వస్తుంది. ప్రభుత్వాలే నేరాలకు మార్గాలు తెరవడం దిగ్భ్రాంతి కలిగించే విషయమే.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## పోలీసులకు వారాంతపు సెలవు ఇవ్వాలి

రాష్ట్రంలో గత అయిదు సంవత్సరాలుగా పోలీసు సిబ్బంది నియామకాలు చేపట్టలేదు. పలువురు సిబ్బంది కొవిడ్ తదితర కారణాలతో అసువులు బాశారు. మరికొంత మంది పదవీ విరమణ తదితరకారణాలతో ఉద్యోగాలనుంచి వైదొలిగారు. మరోవైపు నేరాలసంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. ఇక వి.ఐ.పి.లబందోబస్తు ప్రతిపక్షాలను కట్టడి చేయడం తలకు మించిన భారంగా పరిణమించింది. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో చాలాఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారు. మరి పోలీసు సిబ్బందికి ముఖ్యమంత్రి ఇప్పటికే రెండు సార్లు వారాంతపు సెలవులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినా అది అమలుకు నోచుకోలేదు. సర్వీసు నిబంధనల ప్రకారం వారు నోరు తెరిచి అడిగే పరిస్థితి లేదు. పోలీసు అధికారుల సంఘం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## వ్యవస్థలు బలోపేతం కావాలి!

సమర్థతే కాకుండా దృఢమైన వ్యక్తిత్వం కలవారినే ముఖ్య ఎన్నికల అధికారిగా నియమించాలన్న సుప్రీంకోర్టు సూచన ప్రతి ఒక్కరూస్వాగతించాలి. ఒక్క ఎన్నికల సంఘమేకాదు, రాజ్యాంగ వ్యవస్థలన్నీ కాలక్రమంలో బలోపేతం అవ్వాల్సి ఉంది. కానీ దురదృష్టవశాత్తు ఏ ప్రభుత్వంవచ్చినా వాటిని తన రాజకీయ అవసరాలకు దుర్వినియోగం చేయడం, బలహీనపరచడం పరిపాటి అయింది. బలహీన వ్యవస్థలతో నేరగాళ్లు చట్టంలో లోపాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం చూస్తున్నాం. ఈ పోకడలు మనప్రజాస్వామ్యవ్యవస్థ ఉనికికే ప్రమాదకరం. రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ రాజ్యాంగవ్యవస్థల బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలి. ఆ దిశగా గట్టి కృషి జరగాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## అంతా మన మంచికే

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాలా మంది పార్టీని వీడిపోయారు. వీరిలో కొంతమంది కూడా ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్‌కి అత్యంత సన్నిహితంగా మసలసినవారు. ఆయన ప్రచారం చేయడంవల్ల గెలిచినవారు, ఆయన ఇచ్చిన పదవులను అనుభవించినవారు, ఇప్పుడు బిజెపి, టిఆర్‌ఎస్ పార్టీలలో చేరి ఆ పార్టీ నాయకులకి గొడుగులు పడుతున్నారు. పార్టీని వీడిపోతున్న ఈ నాయకులకు ఏమాత్రం జనాకర్షణ లేదు. ఇలాంటి వారు పార్టీని వీడిపోవడమే మంచిది. సమర్థులు, నిజాయితీపరులు వారి స్థానంలోకి వచ్చే అవకాశం కలుగుతుంది.

-బి.పెంటయ్య, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# లక్ష్యానికి దూరంగా ఏకోపాధ్యాయ స్కూళ్లు

**సింగిల్ టీచర్ల సమస్యలు తీరాలంటే మరో టీచర్‌ను ఆ పాఠశాలలో నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న వివిధ విద్యా కార్యక్రమాలు నాడు, నేడు, జగనన్న విద్యాకానుక, ఆన్‌లైన్ స్టూడెంట్ అటెండెన్స్ విద్యార్థులమార్కుల ఆన్‌లైన్ ఎంట్రీ, టాయిలెట్స్, ఇన్స్పెక్షన్, మిడ్ డే మీల్ ఆన్‌లైన్ యాప్స్‌లో డేటా ఎంట్రీ ఇలాంటి పనులు రోజువారీ చేయాల్సిరావడం, టీచింగ్ ఎట్‌రైట్ లెవల్ వంటి అభ్య సన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఇన్ని పనుల భారంతో పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్యను అందించడం సింగిల్ టీచరుకు సాధ్యంకాదని అర్థమవుతున్నది.**

**ఆత్మకూరు భారతి**

ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే రెండోస్థానంలో నిలిచింది. గత ప్రభుత్వంలో ఇది 9.81 శాతంగా ఉన్నది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ టీచర్ స్కూళ్లను లేకుండా చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ వాటి సంఖ్య 18.94 శాతంగా దాదాపు రెట్టింపు అయింది. విద్యారంగానికి అధిక శాతం నిధులను కేటాయించి జగనన్న విద్యాకానుక, గోరుముద్ద, నాడునేడు అనిఅనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వ స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరత ఉంది. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18.94 శాతం, తెలంగాణలో 11.23శాతం ఏకోపాధ్యాయ పాఠశాలలున్నట్లు ఇటీవల కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జాతీయ స్థాయిలో సగటున 6.80 శాతం మేర ఇలాంటి సింగిల్ టీచర్స్ స్కూళ్లు ఉన్నట్లు వెల్లడించారు. కేంద్రమంత్రి సమాధానం ప్రకారం అరుణాచల్‌ప్రదేశ్ (21.85శాతం) తర్వాత అత్యధిక ఏకోపాధ్యాయ పాఠశాలలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉన్నాయి. తర్వాతి స్థానాల్లో గోవా (15.86శాతం), ఉత్తరాఖండ్ (13.70)శాతం, జార్ఖండ్ (13.58 శాతం) మధ్యప్రదేశ్ (12.81 శాతం) తెలంగాణ (11.23 శాతం) ఉన్నాయి. నూతన విద్యావిధానంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలోమీటరు పరిధిలోని మూడు, నాలుగు, ఐదు తరగతులు రాష్ట్రవ్యాప్తంగా ఏడువేలకుపైగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ స్కూళ్లలో ఒక టీచరు మాత్రమే పనిచేస్తున్నారు. దీంతో రెండు తరగతులకు అన్నీ సబ్జెక్టులు బోధించడంతోపాటు రోజువారీ ఆన్‌లైన్ పనులు అయిన అటెండెన్స్, మిడ్ డే మీల్ జగనన్న గోరుముద్ద ఇన్స్పెక్షన్, టాయిలెట్లు, నిర్వహణ ఫొటోలు తీయడం చేయవలసి వస్తోంది. దీంతో ఏకోపాధ్యాయులకు పని భారం పెరిగిందని చెప్పవచ్చు. అంతేగాక అన్నీ స్కూళ్లను నాడు నేడు స్కీమ్‌లోకి తీసుకురావడంతో ఏకోపాధ్యాయ స్కూళ్లలో పని చేసేవారు నాడునేడు పనులు చేస్తూ బోధనకు సమయం కుదరటం లేదు. దీంతో ఆయా స్కూళ్లలో బోధనకు కుంటుపడడంతో నాణ్యమైన విద్యను అందించడం సాధ్యంకావడం లేదు. అంతేగాక ఏకోపాధ్యాయ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులకు ఆరోగ్యం బాగాలేనప్పుడు, వ్యక్తిగత పనుల నిమిత్తం సెలవులు పెట్టాలంటే చాలా ఇబ్బందిగా మారుతోంది. సాధారణంగా సింగిల్ స్కూల్ టీచర్ ఉన్న పాఠశాలలో ఆ ఉపాధ్యాయులు సెలవు పెడితే దగ్గరలోని వేరే స్కూల్ నుండి ఆ పాఠశాలకు డిప్యూటేషన్ వేయాల్సి ఉంటుంది. ఈ పని మండల విద్యాశాఖాధికారి చేయాల్సి ఉంటుంది. కానీ పక్కనున్న స్కూళ్లలోకూడా దాదాపు సింగిల్ టీచర్స్ మాత్రమే ఉంటున్నారు. మరోవైపు హైస్కూల్ నుండి పంపిద్దామంటే అక్కడ నుండి టీచర్లను పంపడానికి ఆయా స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు ఇష్టపడడం లేదు. దీంతో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం మండల విద్యాశాఖాధికారులకు కష్టమవుతున్నది. కానీ అవసరాల నిమిత్తం అదే రోజున తమకు సెలవు



కావాలని ఉపాధ్యాయులు పట్టుబడుతున్నారు. దీంతో ఏంచేయాలో అర్థంకాక మండల విద్యాశాఖాధికారులు సతమతమవుతున్నారు. సింగిల్ టీచర్ల సమస్యలు తీరాలంటే మరో టీచర్‌ను ఆ పాఠశాలలో నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న వివిధ విద్యా కార్యక్రమాలు నాడు, నేడు, జగనన్న విద్యాకానుక, ఆన్‌లైన్ స్టూడెంట్ అటెండెన్స్ విద్యార్థులమార్కుల ఆన్‌లైన్ ఎంట్రీ, టాయిలెట్స్, ఇన్స్పెక్షన్, మిడ్ డే మీల్ ఆన్‌లైన్ యాప్స్‌లో డేటా ఎంట్రీ ఇలాంటి పనులు రోజువారీ చేయాల్సిరావడం, టీచింగ్ ఎట్‌రైట్ లెవల్ వంటి అభ్య సన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఇన్ని పనుల భారంతో పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్యను అందించడం సింగిల్ టీచరుకు సాధ్యంకాదని అర్థమవుతున్నది. కాబట్టి ప్రతి స్కూల్లో రెండో టీచరు పోస్టు ఏర్పాటు చేయడం లేదా అంగన్‌వాడీలతో సింగిల్ టీచర్ల స్కూళ్లతో విలీనం చేస్తే ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని కొన్నిఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. అంగన్‌వాడీల్లో సిబ్బంది కొరతలేదు. దీంతో ఈ రెండింటినీ విలీనం టీచర్లకు సెలవుల సంకటం తప్పుతుంది. కాగా ఇప్పటికే సింగిల్ టీచర్లపై బోధనేతర పనిభారం అధికంగా ఉంది. యాప్ ద్వారా పిల్లలహాజరు, బయోమెట్రిక్ నమోదు, మిడ్ డే మీల్ పర్యవేక్షణ, మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి పుస్తకాలు, క్వశ్చన్ పేపర్లు తీసుకురావడం లాంటి పనులతో సింగిల్ టీచర్లు బోధించే సమయం తగ్గిపోతోంది. దీంతో ఆ పిల్లల చదువుకుంటుపడుతోంది. అదే అంగన్‌వాడీలలో విలీనం చేయడమో, రెండో ఉపాధ్యాయ పోస్టు ఇవ్వడం చేయాలి. లేకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు. విద్యాసంవత్సరం సగంపూర్తయింది. అయినా పాఠశాలల్లో బోధకుల సమస్య కొలిక్కిరాలేదు. విద్యాశాఖ కొత్తగా ముఖ ఆధారిత యాప్ ద్వారా హాజరు విధానం ప్రవేశపెట్టింది. నిర్ణీత సమయంలో పనిచేసే పాఠశాల ప్రాంగణంలోనే అది నమోదవుతుంది. ఏకోపాధ్యాయులున్నచోట టీచర్ సెలవు పెట్టాలంటే ముందుగా మండల విద్యాశాఖాధికారికి తెలియచేయాలి. వాళ్లు సమీపంలోని ఇతర పాఠశాల నుంచి సర్దుబాటు చేస్తారు. ఎవరూ అందుబాటులో లేకపోతే క్లస్టర్ రిసోర్స్ పర్సన్ను ఆయా స్కూళ్లకు పంపుతారు. ఒకవేళ వేరేస్కూళ్ల నుంచి ఉపాధ్యాయులు లేదా సియార్పి వచ్చినప్పటికీ వాళ్లు ఆరోజు చేయాల్సిన రోజు వారి ఆన్‌లైన్ పనులు పూర్తి చేసివెళ్తున్నారు. కానీ బోధన చేసేందుకు అవకాశం లేదు. ప్రస్తుతం ఈ ప్రక్రియ సక్రమంగా జరగడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్ టీచర్స్‌లేని విధంగా స్కూల్స్ నడపాలి. ప్రతీ పాఠశాలలో కనీసంఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలాచర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయులకు బోధనా కార్యక్రమాలు తప్ప ఇతర పనులైన టాయిలెట్స్, మిడ్ డే మీల్ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించరాదు. అంగన్‌వాడి కేంద్రాలను స్కూళ్లకు కలిపి ఆయా అంగన్‌వాడి కార్యకర్తల సేవలు స్కూళ్లలో వినియోగించుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, అమ్మఒడిలాంటి కార్యక్రమాల అమలు బాధ్యతలు పూర్తిగా గ్రామ వార్డుసచివాలయం ఉద్యోగులకు అప్పగించి ఉపాధ్యాయులను కేవలం బోధనా కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలి. నాడు, నేడు పనుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలి. ●

# మహిళల హక్కుల పట్ల అవగాహన అవసరం



రామకిష్టయ్య సంగనభట్ల

ఆధునిక సమాజంలో గృహ హింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు నానాటికీ అధికం అవుతున్నాయి. ఆత్మనున్యతా భావానికిలోనై స్త్రీలు ఆత్మహత్యలు చేసుకోవడం కొనసాగుతూ ఉన్నాయి. వీటన్నింటిని అరికట్టే ప్రయత్నంలో 1999 డిసెంబరు 17వ తేదీన ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్నిచేసి, ప్రతియేడు నవంబరు 25న స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింసా వ్యతిరేక దినముగా పాటించాలని తీర్మానించింది. ఆనాది నుండి అబలలుగా ముద్రవేయబడిన ఆడవారికి అడుగువేస్తే ఆపద, గడియగడియకో గండం. అనుక్షణం ఆందోళన. మహిళలపై అణచివేతలు కొనసాగుతుండడం నిత్యకృత్యాలే అవుతున్నాయి. మహిళలకు రాజ్యాంగం ఎన్నోహక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన లేకపోవడం, కనీసం వాటి గురించి తెలియకపోవడంతో అతివలు మరింత అన్యాయాలకు గురవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా, ఆచరణలో సాధ్యంకాని పరిస్థితి. పుట్టకముందే భ్రూణహత్యలు, పుట్టిన తర్వాత వివక్షలు, మగువల జీవితాలను నరకప్రాయం చేస్తున్నాయి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగా భారతీయ శిక్షాస్మృతిలోని కొన్ని ప్రధాన సెక్షన్‌లుసెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం ఒక వ్యక్తిమీద దాడిచేస్తే సదరు వ్యక్తి చనిపోయినా శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజమాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారాలైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించకూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం స్త్రీశరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమానపరిచినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయవచ్చు. 376 సెక్షన్ కింద మహిళల అనుమతి లేకుండా సెక్సులో పాల్గొంటే అది అత్యాచారంగా భావించి అది చట్టరీత్యానేరం అవుతుంది. ఒకవేళ మైనర్ బాలిక ఆమె ఇష్టప్రకారమే చేసినా పురుషుడికి పోక్సో చట్టం కింద సుమారు పది సంవత్సరాల కఠిన కారాగారశిక్ష. భార్య ఉండగా మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్లజైలు శిక్షపడుతుంది. 498(ఏ) సెక్షన్ ఓ వివాహితను ఆమె భర్తకానీ, భర్త బంధువులు కానీ అదనపు కట్నం కింద ధన, వస్తు, ఆభరణాలుఅడిగితే




ఈ సెక్షన్ ప్రకారం శిక్షార్హులు. గృహిణులను శారీరకంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహించినా గృహ హింసా చట్టంకింద కేసు వేయవచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధించబడుతుంది. 509 సెక్షన్ మహిళలతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువులను ప్రదర్శించినా ఈచట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలుపాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండావారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా మహిళలను వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డి) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు మూడు నుంచి ఐదుఏళ్ల వరకు జైలుశిక్షపడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటిఉద్యోగులు కానీ, బాస్ కానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బందికరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలోసెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బలప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బి) ప్రకారం మూడు నుంచి ఏడేళ్ల జైలు శిక్షపడుతుంది. 13/2013 సవరణ చట్టంద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ విద్యార్థినికి సంబంధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలుతీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సి)సెక్షన్ కింద ఏడాదినుంచి మూడేళ్లవరకు జైలుశిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18యేళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతోపాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకుప్రోత్సహించినా, ప్రలోభపెట్టినా సెక్షన్ 366(ఏ)కింద పదేళ్లజైలుశిక్షతోపాటు జరిమానా విధించబడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒకచర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్తుడిపై సెక్షన్ 316ప్రకారం ప్రాణహరణకింద నేరం మోపబడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10ఏళ్లవరకు జైలుశిక్షపడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతివ్యక్తి నేరానికి పాల్పడినట్లే పరిగణించబడుతుంది. సెక్షన్376–బి కింద ప్రతి ఒక్కరికీ 20ఏళ్లు తగ్గకుండా జీవిత ఖైదు శిక్షవిధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈసెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే వ్యక్తికి సెక్షన్ 366 కింద పదేళ్ల జైలుశిక్షతోపాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీలపట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. ●

# ఎన్నికలపై డబ్బు ప్రభావం తగ్గించలేమా?

**కనుమ ఎల్లారెడ్డి**

ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు లాంటివి. ఎన్నిక వ్యవస్థ భారతదేశంలో స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ. ఎన్నికలు లేకపోతే ప్రజాస్వామ్యం మనుగడ ఉండదు. భారతదేశంలో ఎన్నికలు అనేవి ఓ ప్రహసనం లాంటివి. భారత్‌లో ఎన్నికలకు అయ్యే ఖర్చు అపారం. ఈ డబ్బుతో ఓ చిన్న దేశాన్ని బాగుపరచవచ్చు. ఇటీవల కాలంలో వచ్చిన మార్పులు మూలంగా ఎన్నికలు ప్రజలలో ఓ అభిప్రాయాన్ని కలిగిఉన్నారు. అదేమిటంటే డబ్బు ఈ రోజుల్లో ఎవరు ఎక్కువ వెదజల్లుతారో వారే విజయం సాధించడం జరుగుతోంది. డబ్బు ఇవ్వడం అనేది రాజకీయ పార్టీలే ప్రజలకు నేర్పించారు. గతంలో ఏ రాజకీయ పార్టీ నాయకులుకాని కార్యకర్తలు కాని ప్రజల గృహాలదగ్గరకు వచ్చి డబ్బు అందే ఏర్పాటు చేయలేదు. ఓట్లు వేయమనే అడిగేవారు. కాని రానురాను ఎన్నికలలో డబ్బే ప్రధాన పాత్ర పోషిస్తోంది. నాయకులు ఎలాంటి వాడో చూడడం లేదు. ఏ పార్టీవాళ్లు ఎక్కువ డబ్బిస్తేవాళ్లే గెలవడం కద్దు. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలు మొదటిసారిగా 1951లో జరిగాయి. అప్పుడు జాతీయ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పుడే రాష్ట్రాలలో ఎన్నికల పట్ల ప్రజలు అప్రమత్తమయ్యారు. ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ నుంచి నేటి నరేంద్రమోడీ వరకు ఈ ప్రస్థానం సాగింది. అయితే ఎవరూ ఎన్నికలలో సంస్కరణలు తీసుకురాలేదు. తీసుకువచ్చినా సంస్కరణలు సక్రమంగా అమలు కావడం లేదు. నెహ్రూ ప్రధానిగా ఉన్న కాలంలో కొన్ని సంస్కరణలు తీసుకువచ్చినా పాత సంస్కరణల స్థానంలో నూతన సంస్కరణలు రావడానికి అవకాశం ఉండాలి. ఎన్నికల సంఘంలో ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు సాధారణ కమిషనర్‌లు ఉంటారు. వీరి పదవీకాలం ఆరేళ్లు లేదా అరవై అయిదు సంవత్సరాలు. ఇందులో ఏది ముందు వస్తే అది. తరచి చూస్తే 2004 నుంచి ఒక్క సి.ఇ.సి కూడా తమ ఆరుసంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేయలేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్లను నియమించాలి అంటే ఓ వ్యవస్థ ఉండాలి. ఎన్నికల కమిషనర్ల నియామకానికి కొలీజియంలాంటి వ్యవస్థ ఏర్పాటు చేయాలి అనే అభిప్రాయం ఉంది. సర్వోత్తముడైన వ్యక్తిని ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఉండాలని చెప్పింది. ఎన్నికల ప్రధాన కమిషనర్ సంస్కరణలు ప్రోదిచేసే వ్యక్తి అయి ఉండాలని అభిప్రాయపడింది. ఇంతవరకు ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురాగలిగిన వ్యక్తి శేషన్. ఆయన ఒక్కరే చేసిన సంస్కరణలు ఆమోదింపదగినవి. ముఖ్యంగా ఓటర్లకు గుర్తింపు కార్డు ఆయన హయాంలో ప్రవేశపెట్టినదే. ఆ సంస్కరణే ఇప్పటికీ నడుస్తోంది. రాజ్యాంగం ఎన్నికల సంఘంపై అపారమైన అధికారాలను మోపింది. అధికారాలు అయితే ఇచ్చింది కానీ ఇప్పటికీ ఇంకా తగిన సంస్కరణలు



లేకపోవడం శోచనీయం. ఏదో ఎన్నికల సంఘానికి కమిషనర్‌గా ఉన్నాంఅని అదేమాకు క్రెడిట్ అనేవిధంగా నేటి ఎన్నికల సంఘం భావిస్తున్నట్లుగా ఉంది. ఎన్నికల కమిషన్ తీరును పరిశీలిస్తే 2004 ఉంచి ఒక్క సి.ఇ.సి కూడా ఆరు సంవత్సరాలు పదవీ కాలం పూర్తి చేయలేదు. వచ్చినవాళ్లు ఏదో స్వల్పకాలానికి నియమించబడి మొక్కుబడిగా చేస్తున్నారు. అందుకే ఎన్నికల సంఘానికి దృఢమైన వ్యక్తులు రావాలని, ఓ స్పష్టమైన విధానం ఉండాలని తెలుస్తోంది. ఇప్పుడు సంస్కరణలు చేయాలంటే కమిషన్‌కు కత్తి మీద సాము లాంటిదే. కమిషనర్లను నియమించేది రాష్ట్రపతి అయినా ప్రధానమంత్రి, మంత్రివర్గం ఎన్నిక చేయబడిన వారే ఉంటారు. కమిషనర్లు అందరూ ప్రధానికి దగ్గరవాళ్లే అని స్పష్టమవుతోంది. ప్రధాన కమిషనర్, సాధారణ కమిషనర్లు గల వ్యవస్థ 'నిర్వాచన్ సదన్'కు అత్యవసరమని కమిషనర్లు ఎంపిక సరైన విధానంలో రూపొందించాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణికి సూచించింది. ఎన్నికలలో అనేక లోపాలు ఉన్నాయి. ఇది తెలిసి చేస్తున్నారో, తెలియక చేస్తున్నారో అర్థంకావడం లేదు. భారతదేశంలో చాలావరకు ఎన్నికలలో డబ్బు విచ్చలవిడిగా పెడతారు. ఇంకా రిగ్గింగ్‌కు పాల్పడటం, ముఖ్యంగా మద్యం పంచడం మొదలగు వాటికి పాల్పడుతున్నారు. దీనిని అరికట్టాలి. ముఖ్యంగా కులం, మతం ఇవి ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయి. దానికితోడు ఓటర్లు కూడా తమ కులంవారికి, తమ మతం వారికే ఓటు వేస్తున్నారు. ఈ విధానం పోవాలి. నాయకుల గుణగణాలు ఓటర్లు చూడాలి. ఎన్నికల్లో ప్రధానంగా అంగబలం, ఆర్థికబలంఉన్నవారు పోటీ చేస్తుండడంతో ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యమైపోతుంది. ఎన్నికలలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని అరికట్టాలంటే ప్రజాస్వామిక వ్యవస్థలో ఎన్నికల సంస్కరణలు ప్రస్తుతం అవసరం. అందు నిమిత్తం కొన్ని కమిటీలు తార్కుండేకమిటీ, గోస్వామి కమిటీ నియమించడం జరిగింది. ఈ కమిటీ కొన్ని సూచనలు చేసింది. వాటిలో ప్రధానంగా ఓటు వయస్సు తగ్గించడం (21 నుంచి 18) ఓటర్లకు గుర్తింపు కార్డులు ఉండటం వల్ల బోగస్ ఓట్లు తగ్గించడం ముఖ్యంగా రిగ్గింగ్ జరగకుండా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇ.వి.ఎమ్) ప్రవేశపెట్టడం. ఇవన్నీ ఉత్తమోత్తమైన సంస్కరణలే అయితే ప్రధానంగా డబ్బుపంచడం ఆరికట్టలేకపోవడం ఎన్నికల విధానానికే అడ్డంకిగా ఉంది. ఎన్నికల్లో ఫలానా పార్టీ వారి డబ్బు దొరికింది అని వార్తులు వింటున్నామే కాని అవి ఏ పార్టీతాలూకు అనేది కచ్చితంగా తెలపడం లేదు. మీవంటే మీవి అని నాయకులు దుమ్మెత్తిపోసుకుంటారు. అది ఫలానా పార్టీ వారి డబ్బు అని చెబితే ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించాలి. లేకపోతే శాశ్వతంగా ఎన్నికలకు దూరంగా ఉంచాలి. అందుకు చట్టం రావాలి. తేవాలి. ఇటువంటి ప్రజోపకర చట్టాలు చేయరు. దీనికి ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే డబ్బు ప్రభావం చాలా వరకు తగ్గుతుంది. ఓటర్లకు కూడా ఓ భరోసా ఉంటుంది. ఎన్నికలలో మనదేశ గౌరవం ఇనుమడించాలి అంటే ఇంకా మరిన్ని సంస్కరణలు తీసుకురా వాల్సిన అవసరం ఉంది. అప్పుడే విశ్వంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్‌కు గౌరవం లభిస్తుంది. భారత్ తీసుకున్న సంస్కరణలు మిగతా దేశాలకు కూడా స్ఫూర్తిగా ఉంటాయి. ●

# మళ్లీ విజృంభిస్తున్న మీజిల్స్

## 13 మంది మృతి, ఒకరి నుంచి ఒకరికి వ్యాపించే వైరస్




**న్యూఢిల్లీ, నవంబరు 24:** తట్టు వ్యాధి మళ్లీ విజృంభిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా నియంత్రణలో ఉన్న ఈ వైరస్ మరోసారి పంజా పంజా విసురుతోంది. ముంబయి నగరంలో నెల రోజుల వ్యవధిలోనే ఈ వ్యాధి 13 మంది చిన్నారులను బలి తీసుకుంది. ఆ నగరంలో ఏకంగా 233 మీజిల్స్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వీటిలో గత రెండు నెలల్లోనే 200 కేసులు నమోదయ్యాయి. గడిచిన కొన్నేళ్లుగా ఈ స్థాయిలో కేసులు నమోదవడం ఇదే తొలిసారి. మహారాష్ట్రతో పాటు బీహార్, గుజరాత్, హర్యానా, జార్ఖండ్, కేరళ రాష్ట్రాల్లోనూ మీజిల్స్ కేసులు నమోదవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ మీజిల్స్ కేసులు నమోదయ్యాయి. కేసుల్లో పెరుగుదలకు కొవిడ్ సంక్షోభమే కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముంబయితోపాటు మాలేగావ్, భీవాండి, థాణె, నాసిక్, అకోలా, కళ్యాణ్ తదితర ప్రాంతాల్లో మీజిల్స్ కేసులు నమోదవుతున్నాయి. మీజిల్స్ బారిన పడి 8 నెలల చిన్నారి మృత్యువాతపడింది. దీంతో ముంబయిలో ఈ వ్యాధి కారణంగా మరణించిన వారి సంఖ్య 13కు చేరింది. మృతి చెందిన చిన్నారుల్లో 11 నెలల మధ్య వయసు వారు ముగ్గురు 1,2 సంవత్సరాల మధ్య వయసు వారు 8 మంది, 3,5 యేళ్ల మధ్య వయసు వారు ఇద్దరు ఉన్నారు. మహారాష్ట్రలో మీజిల్స్ కేసుల్లో గత కొన్నేళ్లుగా ఇది భారీ జంప్. 2021లో 10 కేసులు, 1 మరణం నమోదయింది. 2020లో 29 కేసులు నమోదయ్యాయి. 2019లో 37 కేసులు నమోదు కాగా, 3 మరణాలు సంభవించాయి. తట్టు, పొంగు, గవదబిళ్లలు, ఆటలమ్మ ఒకే వర్గానికి చెందిన వ్యాధులు. ఇటీవల వ్యాప్తి చెందుతున్న మంకీపాక్స్ వైరస్ వీటికి మరో రూపం. మారుతున్న కాలంతో పాటు వైరస్‌లు రూపాంతరం చెంది, కొత్త లక్షణాలతో వ్యాప్తి చెందుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో వ్యాక్సినేషన్ సరిగ్గా జరగకపోవడమే మీజిల్స్ వ్యాధి విజృంభించడానికి కారణం అని వైద్యాధికారులు తెలిపారు. కొవిడ్ సంక్షోభం కారణంగా చిన్నారులకు మీజిల్స్ వ్యాక్సిన్ వేయించేందుకు చాలా మంది తల్లిదండ్రులు ముందుకు రాలేదని, దీంతో ఆ వ్యాధి కేసులు పెరుగుతున్నాయని వెల్ల డించారు. ఇలాంటి చిన్నారుల 20 వేల మంది ఉన్నట్లు గుర్తించామని వారికి వ్యాక్సిన్ వేయించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# కాంగ్రెస్‌లో మోసగాడు సచిన్ పైలట్

## పదిమంది ఎమ్మెల్యేలు కూడా లేని పైలట్ ఎలా సిఎం అవుతారు?: రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్



**జైపూర్, నవంబరు 24:** కేవలం పది మంది ఎమ్మెల్యేల మద్దతుకూడా లేని సచిన్‌పైలట్‌ను కాంగ్రెస్ హైకమాండ్ ముఖ్యమంత్రిగా చేయలేదని రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్ తన ప్రత్యర్థి పైలట్‌పై విమర్శలు కురిపించారు. పార్టీలో మోసగాడు సచిన్‌పైలట్ అని ఆయన పదేపదే పేర్కొన్నారు. అందులోనూ పార్టీపై తిరుగుబాటు ప్రకటించిన నాయకుడినిముఖ్యమంత్రిని ఎలా చేస్తుందని ప్రశ్నించారు.ఒక పార్టీ అధ్యక్షుడు తన పార్టీ ప్రభుత్వాన్ని తానే పడగొట్టాలని ప్రయ త్నించడం బహుశా భారత చరిత్రలో ఒక్క రాజస్థాన్‌లోనే జరిగిందని పేర్కొన్నారు. 2020లో జరిగిన సచిన్‌పైలట్ తిరుగుబాటునే ఈసంద ర్భంగా ప్రస్తావించారు. అయితే ఇందుకు సంబం ధించి గెహ్లోత్ ఎలాంటి ఆధారాలను మాత్రం చూపించలేకపోయారు. అలాగే బిజెపి ఇందుకు నిధులు సమకూర్చిందన్న ఆరోపణలపైనా ఆధారాలుచూపించలేదు. అయితే కేంద్ర మంత్రి అమిత్‌షాతోపాటు సీనియర్ బిజెపి నాయకులు మొత్తం ఆనాడు కుట్రలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆనాడు పైలట్ రెండేళ్లపాటు డిప్యూటి సిఎంగా పనిచేసిన తర్వాత 19 మంది తన వర్గం ఎమ్మెల్యేలతోకలిసి ఢిల్లీకి సమీపంలోని ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌లో బసచేసి క్యాంపు రాజకీయాలు షురూచేసారు. తనకు సిఎం పదవి ఇవ్వకపోతే తాను పార్టీనుంచే బైటికి వెళ్లిపోతానని ప్రకటించి పార్టీలో చీలికలకు బీజం వేసారని ఆరోపించారు. అందుకు ప్రతిగా అశోక్‌గెహ్లోత్ తన వర్గం 100 మంది ఎమ్మెల్యేలతో చేసిన బలప్రదర్శనతో తన పదవిని కాపాడుకోగలిగారు. పైలట్ చర్యలకుగాను ఆయన్ను పిసిసి పదవినుంచి తొలగించారు. దీనితో ఆయనకేడర్‌పై తీవ్ర ప్రభావంచూపించింది. ఆ తర్వాత ఆయన డిప్యూటి సిఎంగా కూడా ఉద్వాసనకు గురయ్యారు. దీనిపై గెహ్లోత్ తాజాగా మాట్లాడుతూ పైలట్ ఢిల్లీలో ఇద్దరు సీనియర్ కేంద్ర మంత్రులను కలిసారని, అమిత్‌షా, ధర్మేంద్ర ప్రధాన్‌లు ఈ కుట్రలో పాలుపంచు కున్నార న్నారు. ఢిల్లీలో వారు పైలట్‌తో సమావేశం అయ్యారని ఒక్కో ఎమ్మెల్యేకు ఐదు కోట్లు, మరికొందరికి పదికోట్లు కూడా ముట్టచెప్పారని ఆరోపించారు. ఈసొమ్ము ఢిల్లీ బిజెపి కార్యాలయంనుంచే వచ్చిందని అంతేకాకుండా పైలట్‌శిబిరాన్ని కేంద్ర మంత్రి ప్రధాన్ సందర్శించారని అదేసమయంలో కాంగ్రెస్ దూతలకు అక్కడ ప్రవేశం లేకపోయిందని అన్నారు. గెహ్లోత్ వ్యాఖ్యలపై బిజెపి స్పందించిఇవన్నీ నిరాధారమని కొట్టేసింది. గెహ్లోత్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బిజెపిని విమర్శిస్తున్నారని రాజస్థాన్ బిజెపి చీఫ్ సతీష్ పూనియా అన్నారు. పైలట్ కాంగ్రెస్‌లో ఇపుడు అత్యంత దిగువస్థాయికి ఆయన హోదాపడిపోయింది. ఒకవిధమైన అనిశ్చితి ఆయనవర్గంలో నెలకొంది. అశోక్ గెహ్లోత్‌ను ఎఐసిసి అధ్యక్షుడుగా పగ్గాలు చేపట్టాలన్న డిమాండ్‌కు స్పందించిన గెహ్లోత్ రాజస్థాన్ సిఎంగా కూడా కొనసాగితేనే పదవిని ఇచేపట్ట గలనని చెప్పడంతో ఎన్నికల్లో ఖర్గే అభ్యర్థిత్వం నిర్ణయించారు. పార్టీ బాస్‌గా గెహ్లోత్ నియమితులయితే పైలట్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఆయన వర్గం డిమాండ్‌చేసింది. దీనితో గెహ్లోత్ అప్రమత్తం అయి తన వర్గాన్ని కాపాడుకున్నారు. 90 మంది ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి పైలట్‌ను సిఎం చేసేందుకు ససేమిరా వీలులేదని హైకమాండ్‌కు హెచ్చరికలుపంపించారు. అదే జరిగితే తామంతా రాజీనామాలుచేస్తామని కూడా స్పష్టంచేసారు. అసలు ఈ మొత్తం వివాదానికి కారణం 2018 ఎన్నికల్లో సిఎం పదవి రొటేషన్‌ప్రాతిపదికన కొనసాగుతుందన్న నిర్ణ యాలకు రావడమేనని కేడర్‌చెపుతోంది. గెహ్లోత్ తనను కావాలనే ప్రతి అంశంలోను పక్కన పెట్టారని తన మద్దతుదారుల ఫోన్లు కూడా టాప్ చేసి రాజకీయంగా వారిని వేధింపులకు గురి చేసారని ఆరోపించారు. పైలట్‌కు కూడ సిఎంపదవి ఇచ్చేందుకు హామీ ఇచ్చారనడం అవాస్తవమని అది ఆయన అపోహ మాత్రమేనని గెహ్లోత్ చెపుతున్నారు. ఇప్పటికీ అదేభావనలో ఉంటే రాహుల్ గాంధీనే స్వయంగా అడగాలని గెహ్లోత్ చెపుతున్నారు. పైలట్ ఎట్టి పరి స్థితుల్లోను ముఖ్యమంత్రి కాలేరని అదే జరిగితే తమ వర్గంనుంచి తిరుగుబాటు తప్పదని గెహ్లోత్ చెపుతున్నారు. మరో ఏడాదిలో రాజస్థాన్ ఎన్నికలకు వెళుతున్న తరుణంలో ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత లేదని పార్టీ ఎవరికి ప్రచార బాధ్యత ఇస్తే వారే చూసుకుంటారని గెహ్లోత్ చెప్పడంచూస్తే ఏపరిస్థితికైనా తాను సిద్ధమేనని స్పష్టంచేస్తున్నట్లుగా ఉంది.

# అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లపై సుప్రీంలో రివ్యూపిటిషన్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఇడబ్ల్యూఎస్) 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగంలోని 103వ సవరణ రాజ్యాంగ చెల్లుబాటును సమర్థిస్తూ ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేశారు. రాజ్యాంగంలోని 103వ సవరణను సమర్థిస్తూ 2022, నవంబరు 7 జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ జెబి పార్దివాలా జారీచేసిన ఉత్తర్వులు సమీక్షించాలని పిటిషన్ కోరారు. వెనుకబడిన తరగతులను మినహాయించాలనే కారణంతో సవరణను పక్కనపెట్టిన భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి యుయు లలిత్, జస్టిస్ రవీంద్రభట్‌ల వైఖరిని తాము అంగీకరిస్తున్నట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. “భారత రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని మార్చే 103వ రాజ్యాంగ సవరణ తీవ్ర వైరుధ్యం. ఇది ఇంద్ర సాహ్నీఅండ్ ఓర్స్. వి.యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం తీర్పుకు విరుద్ధం తరగతిని ఆర్థిక ప్రమాణాలకు సంబంధించి మాత్రమే. ప్రత్యేకంగా నిర్ణయించడం సాధ్యం కాదు” అని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్ దేశంలో సమానత్వ కోడ్‌ను ఉల్లంఘించడమేనని, ఇది వివక్షకు దారితీస్తుందని పిటిషనర్ పేర్కొన్నారు. మన దేశంలో ఎంతోకాలంగా రిజర్వేషన్లు అమల్లో ఉన్నప్పటికీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతులకు కల్పించే మొత్తం రిజర్వేషన్లు కేవలం 47.46 శాతమేనని అన్నారు. ఇప్పుడు కేవలం ఈడబ్ల్యూఎస్‌కే 10శాతం రిజర్వేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో చాలాకాలంగా రిజర్వేషన్లు అమల్లో ఉన్నప్పటికీ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతుల మొత్తం శాతం 47.46శాతం మాత్రమేనని రివ్యూ పిటిషన్‌లో పేర్కొన్నారు. 3:2మెజారిటీ వీక్షణతో సుప్రీంకోరుట్ట రాజ్యాంగ బెంచ్ ఇటీవల ఇడబ్ల్యూఎస్‌కి 10శాతం అందించే 103వ రాజ్యాంగ సవరణను సమర్థించింది. అయితే మాజీ సిజెఐ లలిత్‌తో పాటు జస్టిస్ ఎస్ రవీంద్ర భట్ ఇడబ్ల్యూఎస్ కోటాను వెనుకబడిన తరగతులను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.

# రాహుల్‌తో జోడోయాత్రలో ప్రియాంక



**న్యూఢిల్లీ, నవంబరు 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతోంది. ఈ యాత్రలో తాజాగా గురువారం రాహుల్ గాంధీ సోదరి కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా, వారి కుమారుడు రైహాన్ వాద్రాలు పాల్గొని ఆయనతోపాటు కదం కలిపారు. కార్యకర్తలు, ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు లోక్‌సభ, 26 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నుంచి యాత్ర సాగుతోంది. మనం కలిసి నడిస్తే మన అడుగులు బలంగా ఉంటాయి అని రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రియాంకతో పాటు కాంగ్రెస్ నేతలు కమల్ నాథ్, సచిన్ పైలట్, దిగ్విజయ్ సింగ్ యాత్రలో పాల్గొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర 380 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. ఆ తర్వాత రాజస్థాన్ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. అన్ని వర్గాల ప్రజలను తన యాత్రలో కలుస్తుండడం తనకు సంతోషంగా ఉందన్నారు రాహుల్ గాంధీ. వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు తాను ఈ యాత్ర చేపట్టినట్లు చెప్పుకొచ్చారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాలను చుట్టేశారు. కన్యాకుమారిలో సెప్టెంబర్ 7న ఈ యాత్ర ప్రారంభమైంది. ఇటీవల మహారాష్ట్ర నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోకి రాహుల్ యాత్ర ప్రవేశించింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజస్థాన్‌లోకి రాహుల్ యాత్ర ప్రవేశిస్తుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బుర్హాన్పూర్, ఖండ్వా, ఖర్గోన్, ఇండోర్, ఉజ్జయినీ, అగర్ మల్వాలలో రాహుల్ యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

# 64.46 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

## 66.31 లక్షలకు చేరిన కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 24:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికి 64.46 కోట్లమందికి కరోనాసోకి66.31 లక్షలమందిచనిపోయారు. మరో 36,326 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 23.72 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 19.57 లక్షలమందిచనిపోయారు. మరో 7610 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.16 కోట్లకుపైగా నమోదుకాగామరో 36.55 లక్షలమందికి సీరియస్‌గా ఉంది. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 11.89 కోట్లమందికి వైరస్‌సోకి 15.62 లక్షలమందిచనిపోయారు. మరో 8120 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.43కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.

# గుజరాత్ మొదటిదశ ఎన్నికల్లో 21% నేరచరితులే

## వందమందిపై తీవ్రస్థాయి నేరాలున్నట్లు ఎడిఆర్ వెల్లడి



**అహ్మదాబాద్, నవంబరు 24:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 21శాతం మంది అభ్యర్థులు నేరచరితులే ఉన్నట్లు తేలింది. వీరంతా మొదటిదశ గుజరాత్‌ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. వీరిలో 100 మందిపై తీవ్రస్థాయి నేర అభియోగాలు ఉన్నాయి. హత్య, అత్యాచారం వంటి కేసులు ఉన్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్) వెల్లడించింది. దీనితో మొత్తం అభ్యర్థుల్లో 21శాతం మందిపై క్రిమినల్‌కేసులున్నట్లుప్రకటించింది. 13 శాతంమందిపై తీవ్రస్థాయి నేరాలున్నాయని వెల్లడి చేసింది. ఆమ్ ఆద్మీపార్టీ 88 స్థానాలకు పోటీచేస్తోంది. 36శాతం మంది ఆప్ అభ్యర్థులపై క్రిమినల్‌కేసులున్నాయి. వారిలో 30శాతం మంది అభ్యర్థులు తీవ్రస్థాయి నేరాల్లో ఉన్నారు. హత్య, అత్యాచారం, దాడి, కిడ్నాప్ వంటికేసులున్నట్లు వెల్లడించింది. క్రిమినల్‌కేసులున్న అభ్యర్థులు ఆప్‌నుంచి 32 మందిపోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో 35శాతం మందిపై తీవ్రస్థాయి కేసులున్నాయి. 20శాతం మంది హత్య, అత్యా చారం, కిడ్నాప్ వంటి అభియోగాలున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో 89స్థానాల్లోపోటీచేస్తోంది. ఆపార్టీనుంచి 31 మంది నేరచరితులు ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. ఇక అధికార బిజెపి కూడా 14 మంది నేరచరితులను పోటీకి దించింది. మొత్తం అభ్యర్థుల్లో 16శాతం మంది బిజెపిలో నేచరితులకు టికెట్లు ఇచ్చింది. 12 శాతంమందిపై తీవ్రస్థాయి నేరాలున్న కేసులున్నాయి. ఇక భారతీయ ట్రైబల్ పార్టీ 14సీట్లకు పోటీచేస్తోంది. నలుగురు అభ్యర్థులపై క్రిమినల్ కేసులున్నాయి. ఏడుశాతంమందిపై తీవ్రస్థాయి అభియోగాలున్నట్లు ఎడిఆర్ వివరించింది. జనక్ తలావియా బిజెపి, వసంత్ పటేల్ కాంగ్రెస్ పార్టీనుంచి పోటీచేస్తున్న వీరిపై తీవ్రస్థాయి నేర అభియోగాలు న్నాయి. మొదటి విడతలో 167 మందిపోటీలో ఉంటే 167 మందిపై క్రిమినల్‌కేసులున్నట్లు వారి అఫిడవిట్లు స్పష్టంచేస్తున్నాయి. మహిళలపై తొమ్మిదికేసులు, 12 హత్యకేసులు, హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. 2017 ఎన్నికల్లో 78 మంది నేరచరితులు పోటీచేసినట్లు ఎడిఆర్‌వివరించింది. మొదటి విడత పోలింగ్ జరుగుతున్న 89స్థానాల్లో 25స్థానాల్లో అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని ఎడిఆర్ రెడ్‌అలర్ట్‌ప్రకటించింది. నేరచరితులను నిలబెట్టినవైనంపై రాజకీయ పార్టీలు విచిత్రంగా వివరణ ఇస్తున్నాయి. వారు మంచి సామాజిక కార్యకర్తలని, ఆస్థానంలో అంతకంటే మంచి అభ్యర్థి లభించలేదని సమర్థించుకోవడం విశేషం.

# రష్యాను ఉగ్రవాద ప్రోత్సాహక దేశంగా ప్రకటించిన ఇయు పార్లమెంట్

**బ్రస్సెల్స్, నవంబరు24:** రష్యాను ఉగ్రవాద ప్రోత్సాహక దేశంగా యూరోపియన్ యూనియన్(ఇయు) పార్లమెంట్ తీర్మానం చేసింది. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నందుకు ఈ తీర్మానం చేసింది. ఉక్రెయిన్‌లో పౌర స్థావరాలు, విద్యుత్, ఆస్పత్రులు, పాఠశాలలపై రష్యా సైన్యం దాడులు చేస్తోందని ఇయు ఆరోపించింది. ఇది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని ఇయు పార్లమెంట్ స్పష్టం చేసింది. రష్యాను ఉగ్రవాద ప్రోత్సాహక దేశంగా ప్రకటించే తీర్మానానికి ఓటింగ్ నిర్వహించగా.. 494మంది సభ్యులు తీర్మానానికి అనుకూలంగా, 58మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. 44మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు.

# మలేసియా ప్రధానిగా అన్వర్‌ఇబ్రహీమ్

**కౌలాలంపూర్, నవంబరు 24:** సుదీర్ఘకాలంపాటు రాజకీయాల్లో కొనసాగిన సంస్కరణల నేత అన్వర్ ఇబ్రహీమ్‌ను మలేసియారాజు ప్రధాన మంత్రిగా నియమిస్తున్నట్లుప్రకటించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హంగ్ పార్లమెంటుదిశగా ఎన్నికల ఫలితాలు రావడంతో రాజకీయ అనిశ్చితిని తొలగించేందుకు మలేసియా రాజు అన్వర్‌ఇబ్రహీమ్‌ను ప్రధానిగా ప్రకటించారు. మెజార్టీకి 112 మంది అవసరమైనా అన్వర్ కూటమి 82 స్థానాలు గెలిచింది. మాజీ ప్రధాని ముహుయుద్దీన్ యాసిన్ వామపక్ష నేషనల్ అలయన్స్ 73స్థానాలు గెలిచింది. మిత్రపక్షం పాన్ మలేసియన్ ఇస్లామిక్‌పార్టీ 49 సీట్లతో గెలుపును సాధించింది. యునైటెడ్ మలైస్ నేషనల్ ఆర్గనేజేషన్ సుదీర్ఘకాలం పాటు మలేసియానుపాలించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అన్వర్ ప్రభుత్వానికి యుఎంఎన్ఒ మద్దతిచ్చేందుకు నిర్ణయించింది. రెండుపార్టీలమధ్య వైరం పతాకస్థాయిలో కొనసాగిన సందర్భాలున్నాయి. ఈసారి యుంఎఎన్ఒ మద్దతివ్వడాన్ని ప్రజలుఆసక్తితో చూస్తున్నారు. మలేసియా రాజు ఈసందర్భంగా అన్ని పార్టీలకు హితవుపలుకుతూ విజేతలు అన్నీ గెలవలేరని, పరాజితులు ప్రతి ఒక్కటీ ఓడిపోలేరని అందరూ గమనించి మసలుకోవాలని పేర్కొన్నారు. అన్వర్ ఆయన కొత్తప్రభుత్వం అన్ని పార్టీలతో సామరస్యంగా కొనసాగాలనిసూచించారు. సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకు మలేసియాలోని రాజకీయ సంక్షోభం నివారణకు కృషిచేయాలనిసూచించారు. 2018 ఎన్నికలనుంచి మలేసియాలో ముగ్గురుప్రధాన మంత్రులు మారారు. మలేసియాలోని 3.3కోట్ల ప్రజానీకంలో మాలేస్ మూడింట రెండొంతులమంది ఉన్నారు. ఎక్కువగా చైనీయులు, భారతీయ మైనార్టీలే ఉన్నారు. ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను సమన్వయంచేసుకుంటూ పార్లమెంటును ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఇపుడు అన్వర్‌పై ఉంది. మాజీ డిప్యూటి ప్రధానిగా పనిచేసిన అనుభవం కూడా ఉంది. 1990లో ఆయన్ను తొలగించి వివిధ అభియోగాలపై జైలుశిక్షను కూడా విధించడంతో అప్పట్లోతీవ్రస్థాయిలో నిరసనలు వెల్లువెత్తాయి. 1957లో బ్రిటన్‌నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత మలేసియాలో రెండోసారి సంస్కరణల ప్రభుత్వం ఏర్పడినట్లుగా ప్రస్తుత అన్వర్ నియామకం స్పష్టంచేస్తోంది.



# కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదం

## ఇరు రాష్ట్రాల కీలక నేతల మధ్య మాటల యుద్ధం

**ముంబయి, నవంబరు24:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని ఎదుర్కొనేందుకు విపక్షాలకు చెందిన పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకమయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటువంటి సమయంలో బిజెపికి విచిత్ర పరిస్థితి ఎదురవుతోంది. మహారాష్ట్ర, కర్ణాటకలో అధికారంలో ఉన్న సొంత పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఆ రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న గ్రామాల వివాదం దీనికి కారణమైంది. సరిహద్దు ప్రాంతంలో ఉన్న కన్నడ, మరాఠి మాట్లాడే గ్రామాలు తమకే చెందినవంటూ ఇరు ప్రాంతాల నేతలు ప్రకటనలు చేయడం, కోర్టు కేసుపై దృష్టి సారించడం తాజా వివాదానికి తెరలేపింది. ఈ క్రమంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యలను తీవ్రంగా పేర్కొన్న కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై రెచ్చగొట్టే ప్రకటనలు మానుకోవాలని హితవు పలికారు. ఇలా పార్టీని పక్కనబెట్టి స్థానిక మనోభావాలే ప్రాధాన్యంగా ఇద్దరు బిజెపి కీలక నేతలు మాటల యుద్ధం కొనసాగిస్తుండడంపై దేశ రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. మహారాష్ట్ర సాంగ్లీ జిల్లాలోని జాట్ తహసీల్‌కు చెందిన గ్రామాలు కర్ణాటకలో విలీనం అయ్యేందుకు తీర్మానం చేశాయంటూ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఇటీవల పేర్కొన్నారు. దీనిపై మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పష్టత ఇవ్వాలంటూ మరాఠా విపక్షనేత అజిత్ పవార్ డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ఫడ్నవీస్ జాట్ తీర్మానం 2021లో జరిగింది. అది పాత ప్రతిపాదన. మహారాష్ట్రలోని ఏ గ్రామం కూడా కర్ణాటకలో విలీనం కావాలనుకోవడం లేదు. సరిహద్దులోని ఏ ప్రాంతం కూడా ఎక్కడికి పోయే ప్రశ్నే లేదు అని పేర్కొన్నారు. ఇక బెల్గాం, కార్వార్, నిపాని వంటి మరాఠి మాట్లాడే ప్రాంతాలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని మరోసారి చెప్పిన ఆయన వాటిని తమ రాష్ట్రంలోకి తీసుకువచ్చేందుకు సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం బలంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల సరిహద్దు సమస్యపై దేవేంద్ర ఫడ్నవీస్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఆయన కలలు ఎప్పటికీ నెరవేరవు. తమ భూమి, నీరు, సరిహద్దులను రక్షించుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది. కర్ణాటకలోని సరిహద్దు జిల్లాల్లోని ప్రాంతాలను వదులుకునే ప్రసక్తే లేదు. మహారాష్ట్రలోని కన్నడ మాట్లాడే ప్రాంతాలైన సోలాపూర్, అక్కల్‌కోట్‌లు కర్ణాటకలో చేర్చాలి. సరిహద్దు అంశాన్ని మహారాష్ట్రలోని అన్ని ప్రభుత్వాలు రాజకీయంగా వాడుకుంటున్నాయి. దీనిపై మహా ప్రభుత్వం 2004 నుంచి సుప్రీంకోర్టులో పోరాడుతోంది. ఇప్పటికీ విజయం సాధించలేదు. అది జరగదు కూడా. న్యాయపరంగా తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం అంటూ కర్ణాటక సిఎం బొమ్మై ఘాటుగా స్పందించారు. గతంలో నీటి సంక్షోభం వచ్చినప్పుడు మహారాష్ట్రలోని కొన్నిగ్రామాలు కర్ణాటకలో విలీనం కావాలని తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

# పాక్‌సరిహద్దుల్లో డ్రోన్లద్వారా పేలుడు సామగ్రి చేరవేత

## రెండు పిస్టళ్లు, బుల్లెట్లు, ఐదు లక్షల నగదు స్వాధీనం




**జమ్ము, నవంబరు 24:** జమ్ముకాశ్మీర్‌లో పోలీసులు అత్యాధునిక మందుపాతర పేలుడు సామగ్రితోపాటు ఐదు లక్షల నగదును కూడా గుర్తించారు. ఒక డ్రోన్‌సాయంతో జమ్ముకాశ్మీర్‌లోని సాంబా జిల్లాలోని సరిహద్దుప్రాంతంలో వీటిని విడిచిపెట్టారని పోలీసులు తెలిపారు. ఎస్ఎస్‌పి అభిషేక్ మహాజన్ మాట్లాడుతూ స్థానిక పోలీసులు ఈ సామగ్రిని గుర్తించారని, రామ్‌ఘర్, విజయ్‌పూర్ మధ్యలో ఈ సామగ్రి లభించిందని తెలిపారు. అంతర్జాతీయ సరిహద్దుకు ఐదారు కిలోమీటర్ల దూరంలోనే ఈఘటన చోటుచేసుకుందని, ఉదయం 6.15 గంటలకు ఈసామగ్రిని గుర్తించి పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారన్నారు. బాంబు నిర్వీర్యంచేసే సిబ్బంది నిర్వీర్యంచేసి ఐఇడిలను డిటొనేటర్లను నిస్తేజం చేసారని, రెండు చైనా పిస్టళ్లు, నాలుగు మ్యాగజైన్లు, 60 రౌండ్ల బుల్లెట్లు, ఐదు లక్షల నగదు గుర్తించారు. కరెన్సీ మొత్తం 500 నోట్లతోనే ఉందని ఎస్ఎస్‌పి తెలిపారు. ఒక చెక్కపెట్టెలో ఉంచి డ్రోన్‌సాయంతో వదిలేసి వెళ్లినట్లు సిబ్బంది తెలిపారన్నారు. సరిహద్దుల్లోడ్రోన్ల ద్వారా జారవిడుస్తున్న కేసుగా గుర్తించి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. బహుశా కుట్రకోసమే ఇలా జారవిడిచి ఉంటారని, అయితేఈ కుట్రను భగ్నంచేసామని ఎస్ఎస్‌పి తెలిపారు. స్థానిక ప్రజలు, పోలీసులకు రివార్డులిస్తున్నట్లు ప్రకటించారు.



# అభిమన్యుడు మానాయకుడు

## పైలట్‌వర్గం నేత మంత్రి రాజేందర్‌సింగ్

**జైపూర్, నవంబరు 24:** కాంగ్రెస్ పార్టీలోను, రాష్ట్రంలోను తమ నేత సచిన్‌పైలట్ అభిమన్యుడని హీరోయిజంతో పోరాడగల సత్తా ఉన్న నాయకుడని రాజస్థాన్‌మంత్రి రాజేందర్‌సింగ్ గూడాపేర్కొన్నారు. పార్టీకి ద్రోహి మోసగాడు అంటూ రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. మానాయకుడు సచిన్‌పైలట్ ఒక అభిమన్యుడిగా పోరాడారని చక్రవ్యూహాన్ని ఎలా ఛేదించాలో ఆయనకు తెలుసునని రాజస్థాన్ మంత్రి పేర్కొన్నారు. వాస్తవానికి ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ సోనియా మాటనను పెడచెవిన పెట్టారని, ఆయన సోనియా మాట వినరని, సచిన్ వర్గం ఎమ్మెల్యేలు పదికోట్లు తీసుకున్నట్లయితే తనను ఎందుకు మంత్రిని చేసారని ఆయన ప్రశ్నించారు.


# ఒక్కరోజులో కరోనా కేసులు 408, మృతులు 5

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,70,483

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 408 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,70,483కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,34, 001 మంది కోలుకోగా 5881 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,601కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# జామా మసీదులో మహిళలు, యువతులకు ప్రవేశం నిషేధం

## మసీదు గేట్లకు వేలాడిన నోటీసులు



**న్యూఢిల్లీ, నవంబరు 24:** దేశరాజధానిలోని అత్యంత ప్రాచుర్యం కలిగిన జామా మసీదులోకి బాలికలు, మహిళలు ఒక్కరుగాకానీ, బృందాలుగా కానీ రావడానికి వీలులేదని మసీదు పాలకకమిటీ గేట్లకు నోటీసు బోర్డులు వేలాడదీసింది. జామా మసీద్ షాహి ఇమామ్ ఇందుకు సంబంధించి వివరణ ఇస్తూ ఎవరైనా ప్రార్థనలకోసం వస్తే వారికి మాత్రం మినహాయింపు ఉంటుందని వివరించారు. ఈ నోటీసులపై ఎలాంటి తేదీలు లేవు కానీ కొన్ని రోజులక్రితమే మసీదు గేట్లకు వేలాడదీసారని చెపుతున్నారు. మసీదుకు మూడు ప్రధాన ప్రవేశద్వారాలున్నాయి. మసీదు షాహీ ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారి మాట్లాడుతూ వాసరత్వ సంపదగా భాసిల్లుతున్న ఈ ప్రాంగణంలో కొన్నిసంఘటనలు చోటుచేసుకున్నందున ఈ చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. జామా మసీదు అంటేనే పవిత్ర ప్రార్థనాస్థలం అని ప్రజలందరూ ప్రార్థనలకు అర్హులేనని పేర్కొన్నారు. అయితే బాలికలు, యువతులు ఇక్కడకు ఒంటరిగా వచ్చి వారి సహచరులకోసం వేచి ఉంటున్నారని అందుకోసం ఈప్రాంతం ఏర్పాటయింది కాదని, మందిర పవిత్రతను కాపాడాలని ఆయన సూచించారు. అందువల్లనే ఆంక్షలు ప్రకటించినట్లు ఇమామ్ బుఖారి మీడియాకు తెలిపారు., ప్రార్థనా మందిరాలు మసీదు, దేవాలయం, గురుద్వారా ఏదైనా కాని ప్రార్థనామందిరాలేనని పనవిత్రతను పరిరక్షించుకోవాలని అన్నారు. ఆప్రయోజనంకోసం వచ్చేవారికి ఎలాంటి ఆంక్షలు ఉండవన్నారు. గురువారం రోజే 20నుంచి 25 మంది బాలికలు మసీదును సందర్శించారని వారిని అనుమతించినట్లు ఇమామ్‌బుఖారి తెలిపారు. ఈ సంఘటనపై ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్ మాట్లాడుతూ మహిళా హక్కులకు భంగం కలిగించడమేనని ఈ సంఘటనపై మసీదు పాలకవర్గానికి నోటీసు జారీచేస్తామని తెలిపారు. జామా మసీదులో మహిళలపై ఆంక్షలు విధించడం తప్పు అని ఆమె పేర్కొన్నారు. ఒక పురుషుడు ప్రార్థనకు అనుమతిస్తే అదే హక్కు మహిళలకు ఉంటుందని మసీదు ఇమామ్‌కు నోటీస్ ఇస్తామన్నారు. ఈతీరులో మహిళలపై ఆంక్షలు, నిషేధం విధించే హక్కు ఎవ్వరికీ లేదన్నారు.

# అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్‌అలీ

## ● మైనార్టీ విద్యార్థుల కోసం గురుకులాల ఏర్పాటు ఘనత సిఎందే: హోంమంత్రి మహమూద్‌అలీ

**గజ్వేల్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గంగ జమున తహసిబ్‌ల మాదిరిగా అందరూ కలిసిమెలసి ఉంటారని తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహ్మూద్‌అలీ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ముందు వరుసలో ఉంచారన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో రూ.75 పెన్షన్, కాంగ్రెస్ హయాంలో రూ.200 పెన్షన్ ఉండగా తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ పాలనలో రూ.2016 పెన్షన్ అందిస్తుందన్నారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి ఎనిమిది సంవత్సరాలలో చేసి చూపించిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఎలాంటి అవినీతి లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకే అందుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడా ఇలాంటి పథకాలు లేవని, సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో రాణిస్తారని అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల కోసం గురుకుల మైనార్టీ పాఠశాలలను, కళాశాలలను ఏర్పాటుచేసి విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. తెలంగాణ రైతాంగానికి రైతుబంధు పథకం, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు, కల్యాణలక్ష్మి, షాదిముబారక్, కెసిఆర్ కిట్ వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ జకియొద్దీన్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యూత్ అధ్యక్షుడు స్వామిచారి, స్థానిక కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో ఎపికి చెందిన 26 కులాలను బిసిలో చేర్చకుంటే మరో ఉద్యమం

### గవర్నర్‌ను కలిసిన రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** తెలంగాణ బీసీ జాబితా నుంచి తొలగించిన ఏపీకి చెందిన 26 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చకపోతే కెసిఆర్ సర్కార్‌పై మరో ఉద్యమం తప్పదని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ హెచ్చరించారు. ఉత్తరాంధ్రకు చెందిన 26 కులాలను బీసీ జాబితాలో తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఏపీ బిజెపి నాయకులతో కలిసి గురువారంనాడు రాజ్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌ను కలిసిన రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఏపీ,తెలంగాణలోని బీసీల సమస్యలను బీజేపి నేతల గవర్నర్ తమిళిసై దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ జాబితా నుంచి తొలగించిన ఏపీకి చెందిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చేలా చూడాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన లక్ష్మణ్... తమ విజ్ఞప్తికి గవర్నర్ తమిళిసై సానుకూలంగా స్పందించారని చెప్పారు. తెలంగాణలో ఉన్న ఆంధ్రా సెటిలర్స్‌ను కడుపులో పెట్టుకుని చూసుకుంటామన్న కెసిఆర్... మాట తప్పారని విమర్శించారు. ప్రభుత్వం ఏకపక్షంగా ఒక్క కలం పోటుతో 26 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించిందని విమర్శించారు. కెసిఆర్ చర్యతో స్కాలర్‌షిప్‌లు లేక బీసీ విద్యార్థులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా కులాల పూర్వీకులకు ఆంధ్రమూలాలు ఉండటమే నేరమా?అని లక్ష్మణ్ ప్రశ్నించారు.

## రాష్ట్రంలో తాజా కేసులు - 10

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 10 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,052 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 6216 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,82,255మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,864మంది కోలుకోగా (99.50శాతం) గురువారం 39 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 77కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో8 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ఎఫ్ఎల్ఎన్‌పై టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుతో

# ఉపాధ్యాయ సంఘాల మండిపాటు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించడం కోసం కొనసాగిస్తున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్)ను పర్యవేక్షించడం కోసం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్య డైరక్టర్ జారీ చేసిన ఉత్తర్వులపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమంటున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయకుండా .. ఎఫ్ఎల్ఎన్ నిర్వహణకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం ఏంటని సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు ఉత్తర్వులను వెనక్కి తీసు కోవాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉత్తర్వులను ఉపసంహరించుకోకపోతే ఉద్యమించక తప్పదని సంఘాలు హెచ్చరిస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు పిల్లల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించడానికి ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ నిర్వహణ తీరును పరిశీలించడానికి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం సరైంది కాదని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే వివిధ హోదాల్లో అధికారులు పరిశీలిస్తున్నప్పటికీ తిరిగి తాస్క్‌ఫోర్స్‌న ఏర్పాటు చేయడం.. మరియు దానిలో ఎన్‌జీవోలను సభ్యులుగా చేర్చడం ఉపాధ్యాయులను అవమానించడమేనని వారు విమర్శించారు. టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను విద్యాశాఖ అధికారులు ఉపసంరించుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలకు కవల్సిన మౌలిక వసతులను పెంపొందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని.. అలాగే రెండవ విడత పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందించాలని శ్రీపాల్, కమలాకర్‌రావులు డిమాండ్ చేశారు. పాఠశాల విద్యలో టాస్క్‌ఫోర్స్ వంటి తల, తోకలేని చర్యలు మానుకోవాలని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి సదానందంగౌడ్, ప్రధాన కార్యదర్శి పర్వత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

### టాస్క్‌ఫోర్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్

పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ముందుగా వాటిని పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అతి వదిలిపెట్టి తల, తోకలేని ప్రయోగాలు చేస్తూ వింత పోకడలకు ప్రయత్నిస్తున్న పాఠశాల విద్య డైరక్టర్ ఇచ్చిన టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఎల్ఎన్ పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను నిలుపుదల చేయాలని సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయ సంఘం(ఎస్‌జీటీయు) రాష్ట్ర అధ్యక్షులు కె మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ వెంకటేశం డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఎస్‌జీటీ ఉపాధ్యాయులపై తీవ్రఒత్తిడి పెంచుతూ తీసుకునే అసంబద్ధ నిర్ణయాలను ఉపసంహంచుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇంధన సర్‌ఛార్జీ పేరుతో కరెంట్ రేట్లు పెంచొద్దు

### తక్షణమే ముసాయిదా ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి: సిపిఎం రాష్ట కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఇంధన సర్‌ఛార్జీ పేరుతో రాష్ట్రంలో కరెంటు ఛార్జీలను పెంచొద్దని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. తక్షణమే ముసాయిదా ఉత్తర్వులను ఉపసంహారించుకోవాలన్నారు. ఇంధన సర్‌ఛార్జీ పేరుతో ప్రతి నెలా యూనిట్‌కు 30 పైసలు వరకు పెంచి వినియోగదారుల నుంచి వసూలు చేయాలని ఈఆర్‌సీ ముసాయిదా ఉత్తర్వులు జారీ చేసిందని తమ్మినేని గుర్తు చేశారు.

గతంలో పెంచిన విద్యుత్ ఛార్జీలతోనే పేద గృహ వినియోగదారులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో ఈఆర్‌సీ ప్రతిపాదనలు అమలు కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తమ్మినేని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రమాదకరమైన విద్యుత్ బిల్లును తెచ్చి, రాష్ట్రాలపై బలవంతంగా రుద్దుతోందన్నారు. ఇందులో భాగంగానే ప్రజలపై వేస్తున్న ఈ విధ్యుత్ భారాలని విమర్శించారు. దొడ్డిదారిన గెజిట్ తెచ్చి ప్రజలపై భారాలు మోపాలని కేంద్రం కుట్ర పన్నుతోందన్నారు. కేంద్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషనర్ సర్‌ఛార్జీలను ప్రతి నెలా పెంచి వినియోగదారుల ద్వారా డిస్కంలు వసూలు చేసుకోవాలని ఈఆర్‌సీల మీద ఒత్తిడి పెంచుతోందన్నారు. కాబట్టి ఈఆర్‌సీ జారీ చేసిన ముసాయిదా ఉత్తర్వులను వెనక్కి తీసుకునే విధంగా అవసరమైన చర్యలు తీసుకొని.. ప్రజలపై భారాలు పడకుండా చూడాలని తమ్మినేని వీరభద్రం రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సిఎం కెసిఆర్ నాయకత్వంలో మార్కెటింగ్ శాఖ పటిష్టం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో మార్కెటింగ్ శాఖను పటిష్టపడింది. తద్వారా రైతులకు గిట్టు బాటు ధరలు లభిస్తున్నాయని పౌరసంబంధాల కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2014 నాటికి కేవలం 7.50 లక్షల టన్నుల సామర్థ్యం కల 750 గోదాములు ఉండగా, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని 364 ప్రాంతాల్లో 10.24 కోట్ల రూపాయల ఖర్చుతో 17.35 లక్ష టన్నుల సామర్థ్యం గల 457 గోదాముల నిర్మాణం చేపట్టిందన్నారు. ఇంత వరకూ 347 ప్రాంతాల్లో వీటి నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు. 2014లో సిడబ్ల్యుసి, ఎఫ్‌సిఐ, స్టేట్ వేరే హౌసింగ్ తదితర విభాగాలకు చెందిన 39.01 లక్షల టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉండగా ఇప్పటికి 73.80 లక్షల టన్నులకు చేరిందని చెప్పారు. అలాగే 58 ఎఎంసిల్లో ఈ నామ్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు.



నిజామాబాద్ యార్డు పిఎం ఎక్సలెన్సీ అవార్డును పొందిందన్నారు. కేసముద్రానికి ఈ నామ్‌లో దేశంలోనే మొదటి స్థానం లభించిని తెలిపారు. ఈ నామ్ ద్వారా 50.18 లక్షల టన్నుల ఉత్పత్తుల ద్వారా 16,977 కోట్ల రూపాయల విక్రయాలు జరిగాయన్నారు. 18 లక్షల రైతులు, 5,832 ట్రేడర్లు, 4,758 కమిషన్‌దార్లు రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. కరీంనగర్ హైవేపై, సిద్దిపేట్‌లో 20 కోట్ల రూపాయలు, గజ్వేల్‌లో 22.85 కోట్ల రూపాయలు, సూర్యాపేట్‌లో 19.85 కోట్ల రూపాయలతో సమీకృత మార్కెట్లను నిర్మించామన్నారు. మార్కెట్ యార్డుల కమిటీ చైర్మన్లను 6 శాతం ఎస్టీ, 15 శాతం ఎస్సీ, 29 శాతం బిసి, 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. కాగా 2014లో 30 రైతు బజార్లు ఉండగా, అదనంగా 30 మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. 13 రైతు బజార్ల నిర్మాణం పురోగతిలో ఉందని వెల్లడించారు.



## మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** కొంగరకలాన్‌లోని నారాయణ సీఓ ఒలింపియాడ్ బాలికల హాస్టల్ వేదికగా మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. రాష్ట్రా స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. గురువారం జరిగిన గ్రాండ్ ఫినాలే కార్యక్రమం ఆసక్తిని రేకెత్తించింది. ఫైనల్‌కి చేరిన 55 మంది విద్యార్థులు గెలిగేట్స్‌గా వ్యవహరించి తమ ప్రతిభను కనబరిచారు. ప్రపంచంలో శాంతిస్థాపన, ఉన్నతవిద్య, మెరుగైన ఆరోగ్యం, మరియు ఆర్థిక సమస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు, సూచనలు పంచుకున్నారు. విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని రేకెత్తించి ప్రపంచ దేశాల పట్ల పరిజ్ఞానాన్ని పెంపొందించటమే ఈ కార్యక్రమం యొక్క ముక్య ఉద్దేశ్యమని నారాయణ గ్రూప్ స్కూల్స్ డీజీఎం గోపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమం అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు, ఆర్ అండ్ డి హెడ్స్, హైస్కూల్ కో ఆర్డినేటర్స్, ప్రిన్సిపాల్స్, సాఫ్ట్‌స్కిల్స డిపార్ట్‌మెంట్ హెడ్స్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో 23,816 మంది ఓటర్లు

### ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ప్రాథమిక ఓటర్ల ముసాయిదాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఓటరుగా నమోదుకు అవకాశం ఇచ్చిన సమయం వరకు 23,816 మంది ఓటరుగా నమోదు చేసుకున్నట్టు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు. వీటిపై అభ్యంతరాలను డిసెంబర్ 9 వరకు స్వీకరించనున్నారు. అభ్యంతరాలతోపాటు కొత్తగా ఓటరు నమోదు ప్రక్రియను కూడా కొనసాగిస్తారు. కొత్త ఓటర్ల నమోదు.. అభ్యంతరాలను పరిశీలను డిసెంబర్ 25న చేపడతారు. అనంతరం డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితాను ప్రకటిస్తారు. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి పదవీ కాలం వచ్చే ఏడాది(2023) మార్చి 29తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున ఓటర్ల నమోదును చేపట్టారు. అందులో భాగంగా ప్రాథమిక ఓటరు ముసాయిదాను ప్రకటించారు. డిసెంబర్ 30తో తుది ఓటరు జాబితా సిద్ధం అవుతున్న నేపథ్యంలో జనవరి 2వ వారంలో సంక్రాంతి పండుగ అనంతరం ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

## ధాన్యం తూకంలో తేడాలు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టించి సాగు చేసిన అన్నదాతలకు కొనుగోలు కేంద్రాల్లో నిర్వహకుల అక్రమాలకు బలికావాల్సి వస్తోంది. ధాన్యం కొనడమే పెద్ద గగనమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలోని పలు కొనుగోలు కేంద్రాల్లో వాటి నిర్వహకులు భారీ మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు అధికారుల అండదండలతో తూకం పేరుతో అక్రమాలకు పాల్పడుతూ రైతులను యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో వాటి నిర్వహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారు చెప్పిందే వేదం, వారు వేసిందే తూకం అనే పద్దతుల్లో పలు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వ్యవహరిస్తున్నారు. అదేమని అడిగిన రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా సవాలక్ష ఆంక్షలు, నిబంధనలు పెడుతూ ముప్పుతిప్పలు పెడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన తూకాలకు, వే బ్రిడ్జిలో వేసిన తూకానికి ధాన్యంలో భారీగా తేడాలు వస్తున్నట్లు రైతులు పలువురు ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగానే సూర్యాపేట్ జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు రైతులు గుర్తించారు. తూకంలో జరుగుతున్న ఈ అక్రమాలను గూర్చి అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే మరో ఇరువురు రైతులకు ఇదే తరహాలో తూకంలో తేడాలు వచ్చాయి. ఈ విధంగా రాష్ట్రంలోని పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నట్లు పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమంపై కెసిఆర్‌కు సోయి లేదు

### రైతులను ఢిపాల్టర్లుగా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే
### భూపాలపల్లి ఎమ్మెల్యేకు భూకబ్జాలపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేదు: వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం



మాట్లాడుతున్న వైఎస్ఆర్‌టి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** తెలంగాణలో పూర్తిగా రైతులను అప్పులపాలు, బ్యాంకు ఢిపాల్టర్‌లుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో స్థానికులతో మాటముచ్చట అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణలో అప్పులేని రైతు లేనే లేడన్నారు. రుణమాఫీ చేయక రైతులు ఢిపాల్టర్‌లుగా మారారన్నారు. స్థినిక ఎమ్మెల్యేలు మాత్రం దోచుకోవడం, దాచుకోవడానికే పనికొస్తారని విమర్శించారు. ముష్టి 5వలు రైతుబంధు ఇచిచ రైతులను కోటీశ్వరుల్ని చేవామనడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో కేసిఆర్ ఏవర్గాన్ని కూడా ఆదుకోలేదన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి భూకబ్జాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల మీద లేదన్నారు. ప్రజలంటే కేవలం ఓట్లు వేసే మిషన్‌లలా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, తెలంగాణ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ఓటు వేయించుకొని గెలిచిన అనంతరం ఒక్కసారి కూడా తొంగి చూడారని అన్నారు. తెలంగాణలో ప్రజలు ఎలా బ్రతుకుతున్నారో వారికి పట్టవన్నారు. అసలు ప్రజలసక్షాన నిలబడే నాయకుడే లేకపోయారన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఉండి కూడా శుద్ధ దండగే అన్నారు. కేసార్‌కు ప్రతిపక్షాలు ఎప్పుడో అమ్ముడు పోయాయని విమర్శించారు. ఎవరి వాటలు వారు తీసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. అందుకే ప్రజా సమస్యలపై ఒక్క పార్టీ కూడా నోరు మెదపడం లేదన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ప్రతిపక్షాలు ఎప్పుడో మానేశాయన్నారు. పార్టీపెట్టి నిరుద్యోగలపై పోరాటం చేస్తేనే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఎనిమిదేండ్లు ఇలాంటి తతంగాలే తెలంగాణలో నడుస్తున్నాయన్నారు.

## స్నేహితుని ప్రాణం తీసిన పేకాట



నాగరాజు (ఫైల్)

**దుబ్బాక, నవంబరు 24, ప్రభాతవార్త:** పేకాట ఆడుతూ డబ్బులు పోతున్నాయనే ఫ్రస్టేషన్‌లో స్నేహితుని ప్రాణాలు తీసిన సంఘటన దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్‌లో జరిగింది. హత్యకు సంబంధించి గామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన జోరబొంతల నాగరాజు(36) పేయింటర్. నాగరాజు తమ స్నేహితులైన దారమైన రామచంద్రం అలియాస్ స్వామి, గడ్డం శ్రీనివాస్, నీరటి బాలయ్య కలసి బుధవారం గ్రామ శివారులోని పల్లె ప్రకృతివనంలో రాత్రి పేకాట ఆడుతూ మద్యం సేవించారు. ఆ సమయంలో రామచంద్రం, నాగరాజు మధ్య డబ్బుల విషయంలో గొడవ జరిగింది. ఆ సమస్యంలో వీరి స్నేహితుడు బాలయ్య ఇంటింకి వెళ్లారు. గొడవను మనసులో పెట్టుకున్న రామచంద్రం బయటికివెళ్లి కర్రతో మళ్లీ పల్లె ప్రకృతి వనంకు తిరిగి వచ్చాడు. రాత్రి నాగరాజును వెనక నుంచి తలపై కొట్టిన రామచంద్రం.. నాగరాజు కిందపడగానే మొహంపై కూడా కర్రతో పదేపదే కొట్టడంతో అతడు మృతి చెందాడు. ఆ తర్వాత రాత్రి పది గంటలకు శ్రీనుతో కలిసి రామచంద్రం తిమ్మాపూర్‌లోని దాబాకు వెళి మళ్లీ మద్యం సేవించారు. తాను కొట్టి చంపిన నాగరాజు శవాన్ని తగలబెట్టేందుకు కిరాణషాపులో పెట్రోలు కొన్నాడు. అనుమానంతో గ్రామస్థులు వారిని పెట్రోలు కొనుగోలుపై ప్రశ్నించి ప్రకృతివనంలో నాగరాజు మృతదేహం చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుబ్బాక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమ్మితం దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా, నిందితులు రామచంద్రం, శ్రీను పరారీలో ఉన్నారు. మృతుని భార్య బాల్‌లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ మున్నూరు కృష్ణ తెలిపారు.

# అవినీతి తిమింగలాల అడ్డుకట్టకే ఇడి, ఐటి దాడులు

## ● దివ్యాంగులకు పరికరాలు అందజేసిన బండి సంజయ్



దివ్యాంగులకు ఉపకరణాలు అందజేస్తున్న బండి సంజయ్

**వేములవాడ, ప్రభాతవార్త :** అవినీతి తిమింగలాలకు అడ్డుకట్ట వేసేందుకే రాష్ట్రంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పేర్కొన్నారు. వేములవాడలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని దివ్యాంగులకు వయోవృద్దులకు పరికరాలను గురువారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రెండు కోట్ల 33 లక్షల 47 వేల రూపాయల విలువ గల వీల్ చైర్లు, వినికిడి యంత్రాలతో సహా వివిధ ఉపకరణాలను అందజేశామని తెలిపారు. ఈ పథకం కింద కేవలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2032 మంది దివ్యాంగులు, వయోవృద్దులకు ప్రయోజనం చేకూరింది అన్నారు. దాడుల విషయంలో రాజకీయ విమర్శలు చేసుకునే అవసరం లేదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అక్రమంగా దోచుకునే వారి గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయని పేర్కొన్నారు. దోచుకున్న వారిపై దాడులు జరిగితే నిజాయితీని నిరూపించుకోవాలి కానీ అధికార పార్టీ తెరాస బిజెపిపై విమర్శలు చేయడం సబబు కాదన్నారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థలకు ఫిర్యాదులు రావడంతో అవినీతికి పాల్పడే వారిపై దాడులు చేస్తే వాటిని బిజెపికి ముడి పెట్టడం దురదృష్టం అన్నారు. రాజకీయ పార్టీలకు దర్యాప్తు సంస్థలకు సంబంధం లేదన్నారు. రోడ్డు, భూముల సమస్యలు పరిష్కరిస్తానన్న కేసీఆర్ ఇప్పటివరకు గిరిజనులకు పట్టాలు ఇవ్వలేదన్నారు. వెంటనే గిరిజనులకు పట్టాలు అందించాలన్నారు. గిరిజనులు, అటవీ అధికారుల మధ్య గొడవ జరగడానికి ముఖ్య మంత్రి కారణమన్నారు. ఫారెస్ట్ అధికారి హత్యకు ముఖ్యమంత్రి బాధ్యుడు అన్నారు. కేసీఆర్ పరిపాలనను గాలికి వదిలేసాడని కేవలం కేంద్ర ప్రభుత్వం బిజెపి నాయకులపై విమర్శలు చేయడమే పరిపాటయింది అన్నారు. పోడు భూముల సమస్యను కూడా బిజెపిపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. లిక్కర్ కేసులో కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నాడనే దానిపై ప్రజలు ఆలోచించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోని మంత్రులు ఎమ్మెల్యేలు ఆయన కుటుంబం పూర్తిగా అవినీతికి పాల్పడుతున్నారని త్వరలోనే తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ రాష్ట్ర బిజెపి నాయకురాలు తుల ఉమ, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లాలోని బిజెపి నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## 'హిమోఫిలియా-బి'కి అత్యంత ఖరీదైన ఔషధం.. ఎఫ్‌డిఎ ఆమోదం

**వాషింగ్టన్, నవంబరు 24 :** 'హీమోఫిలియా బి' అనే అరుదైన ఆరోగ్య సమస్యకు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఔషధం అందుబాటులోకి వచ్చింది. హెమ్‌జెనిక్స్ పేరుతో రూపొందించిన ఈ ఔషధానికి అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్‌డిఎ) ఆమోదం తెలిపింది. దీన్ని తయారు చేసే ఆస్ట్రేలియా సంస్థ సిఎస్ఎల్ లిమిటెడ్ .. ఈ ఔషధ ధరను 3.5 మిలియన్ డాలర్లు(రూ.28.61 కోట్లు)గా నిర్ణయించింది. దాంతో, ఇప్పటివరకు ఖరీదైన చికిత్సగా ఇది నిలువనుంది. రక్తం గడ్డ కట్టడంలో ఉండే లోపాల్ని హీమోఫిలియా బిగా చెబుతారు. దీనికి తాజాగా అందుబాటులోకి వచ్చింది జన్యు థెరపీ చికిత్సా విధానం. ఈ సమస్యకు ఇదే మొదటి జీన్ థెరపీ చికిత్స. ప్రతి 40 వేలమందిలో ఒకరికి మాత్రమే ఈ సమస్య తలెత్తే అవకాశమున్నది. కాలేయంలో ఉత్పత్తి అయ్యే ఫ్యాక్టర్ 9 అనే ప్రోటీన్ లోపం కారణంగా ఈ సమస్య ఏర్పడుతుంది. ఈ లోపానికి ఇప్పటివరకూ అందుబాటులో ఉన్నవాటికన్నా ఇది మెరుగైన ఫలితాలు ఇస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ థెరపీలో భాగంగా జన్యుపరంగా మార్పులు చేసిన ఓ వైరస్ ద్వారా లివర్‌లోకి ప్రత్యేకమైన జన్యు పదార్థాన్ని ప్రవేశపెడ్తారు. దాంతో, కాలేయంలో ఫ్యాక్టర్ 9 విడుదలవుతుంది. రక్తం గడ్డ కట్టడంలో ఇబ్బందులు తొలగిపోతాయి.

## అండమాన్ నికోబార్ దీవుల్లో జి-20 సదస్సుకు ఏర్పాట్లు ముమ్మరం

**పోర్టుబ్లెయిర్, నవంబరు 24:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జి-20 సమావేశాలకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ సమావేశాలు ఈ నెల 26న సుందరమైన అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో జరగనున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. జి-20 సమావేశాలు స్వరాజ్‌ద్వీప్‌లో జరగనున్నాయని ఆ వర్గాలు తెలిపాయి. ఇక్కడికి చేరుకోవడానికి పోర్టుబ్లెయిర్ నుంచి సముద్రంలో ప్రభుత్వ పడవలు లేదా ప్రైవేటు క్రూయిజ్‌లతో దాదాపు రెండున్నర గంటలు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈ నెల 25న (శుక్రవారం) వివిధ దేశాల ప్రతినిధులు ఓ అధికారిక విమానంలో పోర్ట్‌బ్లెయిర్‌కు చేరుకుంటారని, ఆ మరుసటిరోజే జి-20 సమావేశాలు ప్రారంభమవుతాయని అధికార వర్గాలు తెలిపారు. ఈ నెల 27న అర్చిపెలాగో నుంచి ఆయా ప్రతినిధులు వెళ్లే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి. న్యూఢిల్లీలోని జి-20 సెక్రటేరియట్ తన సమావేశాల్లో ఒక దాన్ని స్వరాజ్‌ద్వీప్‌లో నిర్వహించాలని, నిర్ణయించిందని అధికార వర్గాలు తెలిపాయి. అండమాన్ నికోబార్ దీవుల్లోని సహజ సుందరమైన పర్యాటకులను మంత్రముగ్ధులను చేసే ఈ ద్వీపం ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని ఇక్కడ ఆయా దేశాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని జి-20 సెక్రటేరియట్ నిర్ణయించింది. జి-20 సమావేశం సందర్భంగా ఆయా దేశాల ప్రతినిధులకు సంప్రదాయసిద్ధమైన నృత్యాలు, సంగీతం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, వాటితోపాటు స్థానికంగా ఉండే మనసు దోచే వంటకాలతో కూడిన విందు కూడా ఉంటుందని వారు అన్నారు. అలాగే ప్రతినిధులు అండమాన్, నికోబార్ దీవుల్లో బస చేస్తున్న సందర్భంగానే వారు సెల్యూలార్ జైలును పర్యటించనున్నారు. కాగా, ఈ సందర్భంగా అండమాన్ నికోబార్ కేంద్రపాలిత ప్రాంతమంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. విదేశీ ప్రతినిధులకు రాక కోసం, వారికి సాదర సా ్వగతం పలికేందుకు అండమాన్ నికోబార్ దీవుల ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని ఎంపి కుల్‌దీప్‌రాయిశర్మ అన్నారు. తమ ప్రాంతంలో జి-20 సమావేశాల్లో ఒకదాన్ని నిర్వహించాలని తాను ప్రధాని మోడీకి చేసిన విజ్ఞప్తి కార్యరూపం దాల్చుతున ్నందుకు తాను సంతోషిస్తున్నానని ఆయన అన్నారు. ఈ నెల మొదట్లో ఇండోనేసియాలోని బాలిలో జరిగిన జి-20 సదస్సులో వచ్చే ఏడాది జి-20 అధ్యక్ష బాధ్యతలను భారత్‌కు అప్పగించిన సంగతి విదితమే.

## నేపాల్ ఎన్నికల్లో ఆధిక్యం దిశగా అధికార కూటమి

**కాఠ్మండ్, నవంబరు 24 :** నేపాల్ పార్లమెంట్ దిగువసభకు ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా(77) నేతృత్వంలోని కూటమి సంపూర్ణ మెజార్టీ దిశగా దూసుకుపోతోంది. పాలక నేపాలీ కాంగ్రెస్ 36 సీట్లలో గెలుపొందగా, 17 సీట్లలో ఆధిక్యంలో ఉంది. దాని మిత్ర పక్షాలైన సిపిఎన్ మావోయిస్ట్ 9 సీట్లలో గెలుపొందగా,8 సీట్లలో ఆధిక్యంలో..సిపిఎన్ యూనిఫైడ్ సోషలిస్ట్ 9 సీట్లలో గెలుపొందగా, ఒక్క సీటులో ఆధిక్యంలో..లోక్‌తాంత్రిక్ సమాజ్‌వాదీ పార్టీ 2 సీట్లలో గెలుపొందగా, మరో 2 సీట్లలో ఆధిక్యంలో ఉన్నాయి. ప్రతిపక్ష కూటమిలోని సిపిఎన్ యుఎంఎల్ 22 సీట్లు గెలుపొందగా, 25 సీట్లలో ఆధిక్యంలో.. రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ 4 స్థానాల్లో గెలుపొందగా, 2 స్థానాల్లో ఆధిక్యంలో, జనతా సమాజ్‌వాదీ పార్టీ 2 స్థానాల్లో గెలుపొందగా, 4 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. 275 సీట్లు గల నేపాల్ పార్లమెంట్‌లో 165 సీట్లకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. మిగతా 110 సీట్లకు దామాషా పద్ధతిన సభ్యులను ఎన్నుకుంటారు.



## అసోం నాగాలాండ్ సరిహద్దుల్లో అగ్నిప్రమాదం

### 200పైగా ఇళ్లు దగ్ధం

**గువాహతి, నవంబరు 24:** అస్సోంలో ఘోర అగ్నిప్రమాదంజరిగింది. ఈ ఘటనలో 200కిపైగా ఇళ్లు కాలిబూడిద అయిపోయాయి. కర్బీ అంగ్లాంగ్ జిల్లాలో ఈప్రమాదం సంభవించింది. దిమాపూర్,బోకజాన్‌ప్రాంతాలనుంచి అగ్నిమాపక సిబ్బంది వాహనాలతో ఘటనాస్థలానికి హుటాహుటినవెళ్లి మంటలను అదుపుచేసేందుకు ప్రయత్నించారు. అసోం నాగాలాండ్ సరిహద్దుల్లోని కర్బీ ఆంగ్లాంగ్‌జిల్లాలోని బోకాజన్‌ప్రాంతంలో జరిగిన ఈప్రమాదంలో 200కుపైగా ఇళ్లు దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిజ్వాలలు చెలరేగడంతోపాటు ఇళ్లలోని పలు గ్యాస్ సిలిండర్లుకూడా పేలాయి. దాంతో మంటలు మరింత ఉధృతం అయ్యాయి. మంటలకు పలుబైకులు కార్లు దగ్ధం అయ్యాయి. ఈ మంటలకు ఇళ్లలోని నగదు, వస్తువులు దుస్తులు విలువైన డాక్యుమెంట్లు మంటల్లో దహనం అయిపోయాయి. నష్టం ఏస్థాయిలో ఉంటుందో ఇపుడే చెప్పలేమని అధికారులు చెపుతున్నారు. విద్యుదా ఘాతం వల్ల అగ్నికీలలు సంభవించి ఉంటాయని పోలీసుల అంచనా. ఈజిల్లాలోగత జూన్‌లోకూడా జెంగ్ఖా బజార్‌ప్రాంతంలోను, అక్టోబరులో గోలాఘాట్‌ప్రాంతంలో కూడా భారీ అగ్నిప్రమాదాలుజరిగాయి.

# దృష్టి లోపం ఉన్నా.. కోర్టులో సౌకర్యాలు

- సుప్రీంకోర్టులో ఆసక్తికర సంభాషణలు
- సిజెఐ డివై చంద్రచూడ్‌కు సూచనలు..

**న్యూఢిల్లీ, నవంబరు 24:** దేశవ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో ప్రస్తుతం దృష్టిలోపం ఉన్న లాయర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి తగిన సౌకర్యాలు లేకపోవడంతో వృత్తిని నెరవేర్చలేకపోతున్నట్లు సుప్రీంకోర్టు గుర్తించింది. ఈ మేరకు వారికి దేశంలో కోర్టుల్ని అందుబాటులోకి తెచ్చే విషయంలో సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ గురువారం సీనియర్ న్యాయవాది ఎస్కే రుంగ్తా నుంచి కీలక సలహాలు తీసుకున్నారు. దృష్టి వైకల్యం ఉన్న న్యాయవాదులు రోజూ కోర్టుల్లో పనిచేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అర్థం చేసుకోవడానికి తనకు సలహాలు ఇవ్వాలని సీనియర్ న్యాయవాది ఎస్కే రుంగ్తాను తాజాగా సిజెఐ చంద్రచూడ్ కోరారు. దీంతో ఆయన ఈ విషయంపై అధ్యయనం చేసి సిజెకు తన సలహాలు అందించారు. ఈ సలహాలు ఇచ్చిన సీనియర్ న్యాయవాది రుంగ్తాకు మరో ప్రత్యేకత ఉంది. ఆయన యేడాది వయస్సు ఉన్నప్పుడే తన కంటిచూపు కోల్పోయారు. అయినా ఎన్నో ఇబ్బందులకోర్చి లాయర్ కావడమే కాకుండా పలు కేసులు కూడా వాదిస్తున్నారు. దీంతో సిజెఐ ఆయన్ను సలహాలు కోరారు. అలాగే గురువారం మరో ఘటన కూడా చోటు చేసుకుంది. సిజెఐకు సలహాలు ఇచ్చేందుకు కోర్టుకు హాజరైన ఎస్కే రుంగ్తాను జస్టిస్ చంద్రచూడ్ ఓ ప్రశ్న అడిగారు. మిమ్మల్ని ఓ వ్యక్తిగత ప్రశ్న అడుగుతున్నారు. మీరు ఏమీ అనుకోనంటే, మీరు ఇతర న్యాయవాదుల్లా కోర్టులో ఇతర కేసుల డాక్యుమెంట్లు ఎలా సేకరిస్తున్నారని అడిగారు. దానికి ఆయన నేను ఇంటర్నెట్ ద్వారా పెన్ డ్రైవ్‌లో సమాచారం తీసుకుని దాన్ని బ్రెయిలీ లిపిలోకి మార్చి వాడుకుంటున్నట్లు జవాబిచ్చారు. దీనికి స్పందించిన సిజెఐ తాను ఓ ఇ-కమిటీని ఏర్పాటు చేస్తానని, ఈ సమస్యను పరిష్కారం చూపడమే తన ముందున్న కర్తవ్యమన్నారు. ఈ సందర్భంగా రుంగ్తా సిజెఐకు ఓ సలహా ఇచ్చారు. కోర్టుల్లో వాడుతున్న పిసిల్లో సాఫ్ట్‌వేర్ దృష్టిలోపం కలిగిన న్యాయవాదులకు అనువుగా ఉండాలని కోరారు. ప్రస్తుత డిజిటల్‌యుగంలో దృష్టిలోపం కలిగిన లాయర్లు ఈ సమాచారాన్ని బ్రెయిలీ లిపిలోకి సులభంగా మార్చుకోగలరని సూచించారు. సాఫ్ట్‌వేర్‌లో సమాచారం వాయిస్ ఇన్ పుట్‌గా మార్చే అవకాశం ఉన్నా దాన్ని కోర్టులో వాడలేమని గుర్తుచేశారు. దీనిపై స్పందించిన సిజెఐ, నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ఎన్ఐసిలో హెచ్ సైంటిస్ట్‌ను మీతో సమన్వయం చేసుకుని కోర్టుల్ని దృష్టిలోపం ఉన్న న్యాయవాదులకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తామన్నారు.



## హోటల్‌సిబ్బందిపై ఎంఎన్ఎస్ కార్యకర్తల దాడి

**ముంబయి, నవంబరు 24:** హోటల్‌లోమరాఠి పాటలు వినిపించలేదని రాజ్‌థాకరేకు చెందిన మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన కార్యకర్తలు హోటల్‌సిబ్బందిపై దాడికి దిగారు. ఎంఎన్ఎస్ కార్యకర్తలు, హోటల్‌సిబ్బంది మధ్య వాగ్వాదంచోటుచేసుకుంది. మరాఠి పాటలు వేయాలన్నడిమాండ్‌పై కొందరు మహిళలు చేసిన వాగ్వాదానికి ఎంఎన్ఎస్ కార్యకర్తలు కూడా వీరికి జతకలిసారు. సిబ్బంది, మేనేజర్ వారికి పరిస్థితిని వివరించేందుకు ప్రయత్నించారు. అయితే వివాదం కాస్తా పెద్దదిగా మారి హింసాత్మకంగా మారింది. ఈ సంఘటనను కొందరు మొబైల్‌లో విడియోతీసి సోషల్‌మీడియాలో పోస్టుచేయడంతో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. విడియోలో కొందరు మహిళలు హోటల్ సిబ్బందితో ఇతర పాటలు వేయడంపై వాగ్వాదానికి దిగారు. మేనేజర్ మహిళల విజ్ఞప్తిని తిరస్కరించి ఎవరైతే షో బుక్‌చేసుకున్నారో ఆ వ్యక్తి బుక్‌చేసిన పార్టీకి మాత్రమే వేస్తామని చెప్పారు. అదేసమయంలో ఎంఎన్ఎస్ కార్యకర్త పక్కనే ఇదంతాచూస్తూ వెంటనే వచ్చాడు. మనం మహారాష్ట్రలో ఉన్నాం కేవలం మరాఠి పాటలు మాత్రమే వేయాలని వాదించాడు. మేనేజర్ కుదరదని చెప్పడంతో ఎంఎన్ఎస్ కార్యకర్త గూబ పగలగొట్టాడు. ఇతర కార్యకర్తలు కూడా జతకలిసి మేనేజర్‌ను చితక్కొట్టారు. అయితే ఇప్పటివరకూ ఎలాంటిపోలీస్ కేసు మాత్రం నమోదుకాలేదు.



## కమీషన్లు దండుకుని లెక్కలు చెప్పకుంటే

# ఇడి దాడులు జరపొద్దా?

### బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ



**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రాజెక్టులపై కమిషన్లు దండుకుని లెక్కలు చెప్పకుండా ఈడి దాడులు జరపొద్దా? అంటూ బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ ప్రశ్నించారు. గురువారం నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసినమీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కు ఉన్న ఆస్తిపాస్తులు రాష్ట్రం కోసం రాసిచ్చి కట్టుబట్టలతో బయటకు వస్తారు, సిఎం కెసిఆర్ ఆయన రాసిచ్చి కట్టుబట్టలతో బయటకి వచ్చేందుకు సిద్ధమా? అంటూ ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ అలా చేస్తే మేము ఆయనకు పాలాభిషేకం చేస్తామన్నారు.

ఈడి వాళ్ల మీద దాడి చేయమని స్వయంగా సిఎం చెప్తున్నారన్నారు. టిఆర్ఎస్ నాయకులు దోచుకున్న సంపదలతో కెసిఆర్ కుటుంబానికి వాటా ఉందన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపిలు అక్రమంగా సంపాదించడం వాళ్లే ఐటి దాడులు జరుగుతున్నాయన్నారు. జీవితం మొత్తం దేశానికి అంకితం చేసిన సంతోష్‌ని లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు అహంకార పూరితంగా ఉన్నాయన్నారు. బిజెపి నాయకులు గురించి మాట్లాడుకుంటే గుర్తింపు రాదనే టిఆర్ఎస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ప్రజలు తెలంగాణలో ప్రత్యామ్యాయంగా బిజెపి వైపు చూస్తున్నారన్నారు. జాతీయ రాజకీయాల్లోకి గుర్తింపు కోసం మాత్రమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కవిత వ్యాఖ్యలు గురివింజ గింజ సామెతల ఉన్నాయన్నారు. ప్రధాని మోడి దేశం కోసం త్యాగం చేసిన వ్యక్తి అన్నారు. అటువంటి వ్యక్తిమీద మాట్లాడతారా అంటూ ప్రశ్నించారు.

## రూ.573 కోట్లతో టిఎస్, ఎపిలో రహదారులకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జాతీయ రహదారుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రెండు రాష్ట్రాల్లో మొత్తం 573.13 కోట్ల రూపాయలతో జాతీయ రహదారుల విస్తరణ ప్రాజెక్టులను చేపట్టేందుకు ఆమోదం ఇచ్చినట్లు ఈ మేరకు కేంద్ర రోడ్లు, రవాణా మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలోజాతీయ రహదారి-163లోని హైదరాబాద్-భూపాలపట్నం సెక్షన్ విస్తరణ ప్రాజెక్టు నిమిత్తం 136.22 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ నిర్ణయించినట్లు పేర్కొంది. ఈ రహదారి విస్తరణ కారణంగా లక్కవరం, బొగత జలపాతం వంటి పర్యాటక ప్రాంతాలకు అనుసంధానం పెరుగుతుందని తెలిపింది. అంతేకాకుండా ములుగు జిల్లాలో నక్సల్స్ ప్రభావం ఎక్కువని, దాన్ని నియంత్రణలో ఉంచేందుకు తెలంగాణ-చత్తీస్‌ఘడ్ మధ్య అంతరాష్ట్ర అనుసంధానం మెరుగుపరుస్తుందని వెల్లడించింది. అదేవిధంగా జాతీయ రహదారి-167కేలో తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ ప్రాంతాన్ని కలుపుతూ కొల్లాపూర్ వద్ద కృష్ణా నదిపై బ్రిడ్జిని నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

ఇందు కోసం 436.91 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి వివరించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా జాతీయ రహదారి-167కే హైదరాబాద్, కల్వకుర్తి, తిరుపతి, నంద్యాల, చెన్నై వంటి ముఖ్యమైన గమ్యస్థానాల మధ్య దూరం దాదాపు 80 కిలోమీటర్లు తగ్గుతుందని తెలిపారు.

నల్లమల ఫారెస్ట్‌కు సమీపంలోని నంద్యాల వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులకు ముఖ్యమైన వాణిజ్య కేంద్రంగా ఉండటం, కొల్లాపూర్‌లో మంజూరైన ఐకానిక్ బ్రిడ్జి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు గేట్ వే అవుతుందని, అంతేకాకుండా పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో దోహదపడుతుందని కేంద్ర మంత్రి గడ్కరీ పేర్కొన్నారు.

## గ్రూప్-2, 3లో మరికొన్ని పోస్టులు చేర్చిన ప్రభుత్వం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రూప్-2, 3, 4ల ద్వారా భర్తీ చేసే ఉద్యోగాల్లో మరికొన్ని రకాల పోస్టులను చేర్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సాధారణ పరిపాలనా శాఖ సవరించింది. గ్రూప్-2లో మరో 6 రకాల పోస్టులు, గ్రూప్-3లో మరో 4 రకాల పోస్టులను చేర్చింది. గ్రూప్-2లో రాష్ట్ర ఎన్నికల సంఘం, ఇతర శాఖలకు చెందిన ఏఎస్‌వో, జువైనల్ డిస్ట్రిక్ట్ ప్రొబేషనరీ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు కూడా ఉంటాయి. గ్రూప్-3లో గిరిజన సంక్షేమ శాఖ అకౌంటెంట్, హెచ్‌వోడీల్లోని సీనియర్ అసిస్టెంట్, సీనియర్ అకౌంటెంట్, జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అకౌంటెంట్ పోస్టులను చేర్చారు. గ్రూప్-4లో జిల్లా కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్, అకౌంటెంట్, జువైనల్ సర్వీసెస్ సూపర్ వైజర్ మేల్, జువైనల్ సర్వీసెస్ మాట్రన్, స్టోర్ కీపర్, సాంకేతిక విద్యా శాఖ మ్యాట్రన్ పోస్టులు చేర్చినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## టిఆర్ఎస్, బిజెపి రెండూ దౌర్భాగ్యపాలన అందిస్తున్నాయి

- ప్రజల కష్టాలను గాలికి వదిలేశారు: ఎమ్మెల్యే జగ్గారెడ్డి



**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** దేశంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్‌లు రెండు పార్టీలు దౌర్భాగ్య పరిపాలన అందిస్తున్నాయంటూ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల కష్టాలను గాలికి వదిలేశారని అన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడి పోయాయని ప్రశ్నించారు. నల్లధనం తెస్తానన్న మోడి ఏం చేశాడన్నారు. పెరిగిన ధరలకు సమాధానం లేదన్నారు. మాటలగారడి, మతచిచ్చు ఇదేపని అన్నారు. ప్రజలు ఇవన్ని ఎందుకు ఆలోచన చేయడం లేదో అర్థం కావడం లేదన్నారు. అమ్మవారి పేరు చెప్పగానే సిటీలో 45 సీట్లు వచ్చాయన్నారు. 45 మంది కార్పోరేటర్లు ఏంచేస్తున్నారు అని ప్రజలు కూడా ఆలోచన చేయాలన్నారు. 57 సంవత్సరాల వారికి పెన్షన్ ఇస్తామని ఇవ్వలేదన్నారు. ఉద్యోగాలు లేవు, ప్రజలు కూడా ఇవేం పట్టించుకోవడం లేదన్నారు. బిజెపి, టిఆర్ఎస్ రాజకీయ డ్రామాలు చేస్తున్నాయన్నారు. అమిత్ షా, కెసిఆర్ మధ్య నువ్వు గిచ్చినట్లు చేయ్, నేను కొరికినట్లు చేయ్ అన్నారు. ఇద్దరి మధ్య అవగాహానతోనే రాజకీయం నడుస్తుందన్నారు. రెండు పార్టీల మధ్య పంచాయతీలో కాంగ్రెస్‌ని లేకుండా చేయాలని బిజెపి కుట్ర చేయాలన్నారు. మా బలహీనతలు అడ్డంపెట్టుకుని బిజెపి రాజకీయ ఎత్తుగడ అవలంబిస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఉండోద్దని కుట్ర చేస్తుందన్నారు. ఈడి, ఐటి, డిపార్ట్‌మెంట్‌లతో దాడులు చేస్తుందని బిజెపి అన్నారు. ఈడి, ఐటి అధికారులు మాట్లాడాల్సిన మాటలు కూడా బండి సంజయ్ మాట్లాడుతున్నారన్నారు. ఈరెండు డిపార్ట్‌మెంట్‌లకు బండి సంజయ్ ఛీఫ్ అయ్యారా అనేది అర్థం కావడం లేదన్నారు. మల్లారెడ్డి ఇప్పుడు సంపాదించిన పైసలు, టిఇపిలో ఉన్నప్పటి నుంచి సంపాదించారన్నారు. ఎనిమిది సంవత్సరాలలో లేని దాడులు ఇప్పుడు ఎందుకు చేస్తున్నారన్నారు. ఎనిమిది సంవత్సరాల నుంచి ఎందుకు ఐటి దాడులు జరగలేదన్నారు. డబ్బులు ఇస్తే కాంగ్రెస్‌లో పదవులు రావు, రాహుల్‌గాంధీపై మర్రి శశిధర్‌రెడ్డి మాట్లాడటం తప్పు అన్నారు. కెసి వేణుగోపాల్, ఠాగూర్‌ను తిప్పినా తప్పే అన్నారు. నేను ఠాగూర్‌ను తిట్టినా తప్పే అన్నారు. మర్రిచెన్నారెడ్డి డబ్బులు ఇచ్చి సిఎం అయ్యాడా అంటూ ప్రశ్నించారు. ఉత్తమ్ మంచి ఆర్గనైజర్అన్నారు.

## మర్రి శశిధర్‌రెడ్డికి లీగల్ నోటీసులు పంపిన కాంగ్రెస్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ వీడి, బిజెపిలో చేరేనున్న మర్రి శశిధర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీకి చెందిన అగ్రనేతలపై ఇష్టానురీతిలో వ్యాఖ్యలు చేయడంపై కాంగ్రెస్‌శ్రేణులు భగ్గుమంటున్నారు. అందులో భాగంగా మాజీ విప్ ఈరపత్రి అనిల్ మర్రి శశిధర్‌రెడ్డికి లీగలు నోటీలు పంపించారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్‌పైన చేసిన వ్యాఖ్యలపై అనిల్ మర్రి శశిదర్‌రెడ్డి నోటీసులు పంపించారు.

## యోగా మహర్షి పతంజలి పేరుతో వ్యాపారం చేయొద్దు

### రామ్‌దేవ్‌బాబాకు బిజెపి ఎంపి హెచ్చరిక

**గోండా, నవంబరు 24:** యోగా పితామహుడిగా భావించే మహర్షి పతంజలి పేరును రామ్‌దేవ్‌బాబా తమ వ్యాపారాలకు వాడుకోవద్దని బిజెపి ఎంపి బ్రిజ్‌భూషన్ శరణ్‌సింగ్ డిమాండ్ చేశారు. ఆ మహనీయుడి పేరుతో వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న రామ్‌దేవ్.. పతంజలి పుట్టిన మగ్రామమైన గోండా జిల్లాలోని కొండార్‌కు ఏమీ చేయలేదని శరణ్‌సింగ్ విమర్శించారు. గురువారం ఆ గ్రామానికెళ్లిన సింగ్ ఈ డిమాండ్ చేశారు. రామ్‌దేవ్, పతంజలి ఎండి బాలకృష్ణ తమ బ్రాండ్‌కు ఆ పేరును వాడటం వెంటనే నిలిపివేయాలని శరణ్‌సింగ్ హెచ్చరించారు. నెయ్యి, సబ్బులు, ప్యాంట్లు, లోదుస్తులకు పతంజలి పేరు వాడటం ఎంతవరకు సమంజసం..? వారికి ఆ హక్కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. పేరు మార్చకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ప్రారంభిస్తానని, చట్టపరమైన చర్యలకు దిగుతానని సింగ్ తెలిపారు. అయోధ్యకు వచ్చే యాత్రికులు కొండార్‌ను సందర్శించాలని సింగ్ కోరారు.



## అటవీ శాఖ సిబ్బందికి భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ సన్నద్ధం

### డిజిపి మహేందర్‌రెడ్డిని కలిసిన అటవీ సంరక్షణాధికారి డోబ్రియాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** ఎఫ్ఆర్‌ఓ శ్రీనివాస్‌రావు హత్య ఘటన, పరిణామాల నేపథ్యంలో డిజిపి మహేందర్‌రెడ్డితో అటవీ సంరక్షణ ప్రధానాధికారి, అటవీ దళాల అధిపతి (పిసీసీఎఫ్ అండ్ హెచ్‌ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్ గురువారంనాడు సమావేశమయ్యారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న అటవీ సిబ్బందికి పోలీస్ శాఖతో మరింత సమన్వయం, సహకారం కావాలని ఆయన కోరారు. సున్నిత ప్రాంతాల్లో తగిన భద్రతను ఆయన కోరారు. దీనికి డిజిపి అంగీకరించారు. పోలీస్ శాఖ సిబ్బందికి తగిన ఆదేశాలు ఇస్తామని డిజిపి హామీ ఇచ్చారు.

## ఫామ్‌హౌస్ కేసు.. నిందితుల కస్టడీ పిటిషన్ కొట్టివేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫామ్‌హౌస్ ప్రలోభాల కేసులో నిందితుల కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో ముగ్గురు నిందితులు రామచంద్ర భారతి, సింహయాజి,నందకుమార్‌లను కస్టడీకి కోరుతూ సిట్ దాఖలు చేసిన పిటీషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. నిందితులను ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని సిట్ పిటీషన్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో మరోసారి కస్టడీకి ఇవ్వలేమని కోర్టు స్పష్టం చేసింది. సిట్ వేసిన పిల్‌ను తోసిపుచ్చిన ఏసీబీ కోర్టు పిటీషన్‌ను కొట్టివేసింది. గతంలో నిందితులను రెండు రోజులపాటు పోలీస్ కస్టడీకి న్యాయస్థానం అనుమతిచ్చిన విషయం తెలిసిందే.

## ప్రత్యేక రైలు సర్వీసులు డిసెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 24 ప్రభాతవార్త:** .ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, రైల్వే శాఖ ప్రస్తుతం నడుపుతున్న పలు ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను డిసెంబర్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి మహబూబ్ నగర్ వెళ్లే నెంబర్ 08585 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 6, 13, 20, 27 తేదీల్లో ప్రతి మంగళవారాల్లో సాయంత్రం 5:35 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, బుధ వారం ఉదయం 10:30గంటలకు మహబూబ్‌నగర్ చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి విశాఖవెళ్లే నెంబర్ 08586 ప్రత్యేకఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు డిసెంబర్ 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి బుధవారం సాయంత్రం 6:20 గంటలకు మహబూబ్ నగర్ నుంచి బయల్దేరి గురువారం ఉదయం 9:50 గంటలకు విశాఖ పట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యలో దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయ వాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, మల్కాజిగిరి, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 08580 ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 29 వరకు, విశాఖపట్నం నుంచి బెంగుళూరు కంటోన్‌మెంట్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 08543 ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 25 వరకు, బెంగుళూరు కంటోన్‌మెంట్ నుంచి విశాఖపట్నం ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్08544 ఎక్స్‌ప్రెస్‌ను డిసెం బర్ 26 వరకు భువనేశ్వర్ నుంచి తిరుపతికి ప్రతి శనివారం బయల్దేరే నెంబర్02809 ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 31 వరకు, తిరుపతి నుంచి భువనేశ్వర్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 02810 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 01 వరకు పొడిగించారు.

# ఎన్‌సి22 టైటిల్ 'కస్టడీ'

అక్కినేని నాగ చైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్ లో తెలుగు, తమిళ భాషల్లో రాబోతున్న చిత్రం రెండు నెలల కిందటే సెట్స్‌పైకి వెళ్లింది. ఎన్‌సి22 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందు తున్న ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోం ది. నాగచైతన్య కెరీర్ లో అత్యంత భారీ చిత్రాల్లో ఎన్‌సి 22 ప్రాజెక్టు ఒకటి.. శ్రీని వాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. నాగ చైతన్య పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ శుభాకాంక్షలు తెలు పుతూ అభిమానులకు సర్‌ప్రైజ్ అందించారు. ఈచిత్రానికి 'కస్టడీ' టైటిల్‌ను లాక్ చేశారు. ఈసందర్భంగా విడు దల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో నాగచైతన్య ఫెరోషియస్



అవతార్‌లో కన్పిం చారు. నిజాయితీ, దృఢ నిశ్చయంతో ఉన్న పోలీసు ఆఫీసర్ ఎ.శివ పాత్రలో అతను చూడాలనుకునే మార్పు కోసం అన్ని అసమానతలకు వ్యతిరేకంగా నిలబడి పోరాడతాడని పోస్టర్‌ను చూస్తే అర్థమైపోతోంది. శివ తాను నమ్మే విధానం కోసం తన సొంత వ్యవస్థతో పోరాటం చేస్తాడని ఫస్ట్‌లుక్‌లో స్పష్టమవు తోంది.. అరవింద్‌స్వామి విలన్ పాత్రలో నటిస్తుండగా, ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించ నుంది.. ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పి స్తున్నారు.




# ఇంద్ర సినిమా గుర్తుకొస్తోంది

## 'రణస్థలి' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అశ్వనీదత్

సురెడ్డి విష్ణు సమర్పణలోన ఏజె ప్రొడక్షన్ పతాకంపై హీరో ధర్మ, హీరోయిన్స్ అమ్ము అభిరామ్, చాందిని రావు, నటులు సమ్మెట గాంధీ , బెనర్జీ, దిల్ రమేష్ , ఆర్‌ఆర్‌ఆర్ చంద్రశేఖర్, మధువ ఒణి, ప్రశాంత్ , శివ జామి, అశోక్ సంగా, నాగేంద్రతదితరులు నటిస్తున్న చిత్రం రణస్థలి.. పరశురామ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. అనుపమ సూరెడ్డి నిర్మి స్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని ఈచిత్రం ఈనెల 26న విడుదలకు సిద్ధమైంది. ఈచిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ రిలీజ్ చేస్తోంది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వ హించారు. ప్రముఖ నిర్మాత అశ్వనీదత్, హీరోలు ఆకాష్ పూరి,నందు , గౌతమ్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అశ్వనీదత్ మాట్లాడుతూ, విజయ పిక్చర్స్ అధినేత వెంకటరత్నంగారు ఆ సంస్థను చాలా సక్సెస్‌ఫుల్‌గా 50 సంవత్సరాలు నడిపిన గౌరవ ప్రదమైన వ్యక్తి అనాన్రు. ఆయన తమకు గురుతుల్యులు వంటివారి అన్నారు. వారి అబ్బాయి విష్ణు విజయవాడలో కన్‌స్ట్రక్షన్ బిజినెస్‌లో ఎంతో పేరుతెచ్చుకుని ఇపుడు సినిమా రంగంలోకి రావటం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఆయన తీసిన రణస్థలం సినిమా ట్రైలర్ , టీజర్‌లోని



కొన్ని సన్నివేశాలు చూస్తుంటే ఇంద్ర సినిమా గుర్తుకొస్తోం దన్నారు. కచ్చితంగా ఈసినిమా హిట్ అవుతుందని అన్పిస్తోం దన్నారు.విష్ణు ఏకధాటిగా 50 సినిమాలు తీయాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. వీడియో బైట్ ద్వారా దర్శకుడు పూరి జగన్నాథ్, హీరో ఆకాష్ పూరి, హీరో నందు, చిత్ర నిర్మాతలు విష్ణు, జ్యోతి, చిత్ర దర్శకుడు పరశురామ్ శ్రీనివాస్, నటుడు సమ్మెట గాంధీ, చిత్ర హీరో ధర్మ, హీరోయిన్ చాందిని, మరో హీరోయిన్ అభిరామి, కెమెరామెన్ జాస్టి బాలాజీ, ఆకాశ వీధుల్లో హీరో గౌతమ్ తదితరులు మాట్లాడారు.

# చక్కటి ప్లానింగ్‌తో 'మణిశంకర్'

శివ కంఠమనేని, సంజన గల్రాని , ప్రియా హెగ్డే చాణక్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం మణిశంకర్.. డబ్బు చూట్టూ తిరిగే ఒక ఆసక్తికరమైన కథ, కథనాలతో యాక్షన్ ఎలిమెంట్స్ తో ఒక డిఫరెంట్ మూవీగా తెరకెక్కింది. ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలను జివికె నిర్వహించారు. లైట్ హౌస్ సినీ క్రియేషన్స్ పతాకంపై కెఎస్ శంకరరావు, ఆచార్య శ్రీనివాసరావు, ఎం.ఫణిభూషణ్ సంయుక్తంగా నిర్మించారు. ఈచిత్రం యూనిట్ మీడియాతో



మాట్లాడింది.. హీరో శివ కంఠమనేనిమాట్లాడుతూ, సినిమా బాగా వచ్చింది.. ఒక సంఘటన చుట్టూనే ఈసినిమా అంతా తిరుగుతుందన్నారు. ఇందులో ఓ ఫిలాసఫీ కూడ ఉంటుందన్నారు. సినిమా ఫస్ట్‌సీన్ నుంచి చివరి సీన్ వరకు ప్రేక్షకుడు లీనమయ్యేలా ఉంటుం దన్నారు. సినిమా రెడీగా ఉందని, జనవరి మొదటివారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోం దన్నారు. సంజన మాట్లాడుతూ, కరోనా తర్వాత తనకు ఈ ఆఫర్ వచ్చిందన్నారు. మేకర్స్‌కు థాంక్స్ అని అన్నారు. శివ కంఠమనేని గారు ఎంతో బాగా నటించారన్నారు. ఆయన ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుం టున్నానని, ప్రభాకర్‌రెడ్డిగారితోపనిచేయటం హ్యాపీగా ఉందన్నారు. మా నిర్మాతలు చక్కటి ప్లానింగ్‌తో సినిమాను నిర్మించినట్టు తెలిపారు. దర్శకుడు టి.వెంకట్ కృష్ణన్ మాట్లాడారు.

# 'మట్టి కుస్తీ' నుంచి అందమైన పెళ్లిపాట

విష్ణు విశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా 'మట్టి కుస్తీ'.. ఆర్‌టి టీం వర్క్స్, విష్ణు విశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల నిర్మించిన ఈచిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. మట్టికుస్తీలో విష్ణు విశాల్‌కు జోడీగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే



విడుదలైన ఈచిత్రం ట్రైలర్‌కు అద్భుతమై స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి చల్ చక్కటి చిలక ..పాటను విడుదల చేశారు. విష్ణు విశాల్ , ఐశ్వర్యలక్ష్మి ల అందమైన పెళ్లిపాట ఇది.. జస్టిస్ ప్రభాకరన్ ఈ పెళ్లి పాటను మళ్లీ మళ్లీ వినాలన్పించే క్యాచీ టూన్‌గా కంపోజ్ చేశారు.. రెహమాన్ పాటకు చక్కని సాహిత్యం అందించారు. హేమచంద్ర వాయిస్ పాటకు మరింత ఆకర్షణ తెచ్చింది. ఈ పెళ్లి పాటలో విష్ణు విశాల్, ఐశ్వర్యలక్ష్మిల కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది..

# మీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తా నాన్నా: మహేష్ ట్వీట్





సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజాగా తన తండ్రి కృష్ణను గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో స్పందించారు. కృష్ణ బ్లాక్‌అండ్ వైట్ ఫొటోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.. ఓ ఎమోషనల్ నోట్‌తోపంచుకున్నారు. .. ' నేను మీ వారస త్వాన్ని ముందుకు తీసుకెళతాను. నేను నిన్ను ఇంకా గర్వపడేలా చేస్తాను. లవ్ యూ నాన్న.. మై సూపర్‌స్టార్ అని పేర్కొన్నారు.. 'మీ జీవితం గొప్పగా సెలబ్రేషన్‌గా సాగింది. ఇది మీ గొప్పతనం.. మీరు మీ జీవితాన్ని నిర్భయంగా గడిపారు. డేరింగ్ అండ్ డాషింగ్ మీ స్వభావం.. నా స్ఫూర్తి నా ధైర్యం.. నేను చూసుకున్నదంతా.. నిజంగా ముఖ్యమైనవన్నీ అలాగే వెళ్లిపో యాయి.. కానీ విచిత్రమేమింటే.. నేను ఇంతకు ముందెన్నడూ లేనంగా బలంగా ఉన్నానని పిస్తోంది.. ఇపుడు నేను నిర్భయంగా ఉన్నాను. మీ కాంతి నాలో ఎప్పటికీ ప్రశాశిస్తుంది.. నేను మీ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళతాను. అంటూ మహేష్

# స్టైలిష్‌గా మెగా పవర్‌స్టార్ లుక్!

మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ తాజాగా తన తదుపరి చిత్రం ఆర్‌సి 15 వర్కిం గ్ టైటిల్ మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈచిత్రానికి కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ షణ్ముగం దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోది.. తాజాగా గురు వారం మెగా హీరో తన సోషల మీడియాలో అతని హెయిర్ స్టైలిస్ట్ అలిమ్ హకీమ్‌తో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకు న్నారు.. మరో వారం పాటు న్యూజి లాండ్‌లో పాటల చిత్రీకరణ ఉండనుంది. డిసెంబర్ మొదటి వారంలో యూనిట్ తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనుంది..కాగా మిలిగిన భాగం చిత్రీకరణ డిసెంబర్ చివరివారంలో ప్రారంభంకానుంది.. ఈమేరకు కొత్త షెడ్యూల్‌ను రూపొందిం చనున్నారు. దిల్‌రాజుఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ సంగీతం అందిస్తున్నారు.



# విశ్వక్‌సేన్ తొలిపాన్ ఇండియా మూవీ



యంగ్ ప్రామిసింగ్ హీరో విశ్వక్‌సేన్ తొలిపాన్ ఇండియా మూవీ 'దాస్ కా ధమకీ'.. షూటింగ్ పూర్తిచేసుకుని ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది.. ఈచిత్రాన్ని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని నిర్మాతలు ఇది వరకే వెల్లడించారు. కాగా గురు వారం మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 17న ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్టు తెలిపారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ లుక్ ఆకట్టుకుంది.. ఆయన టైటిల్ రోల్ పోషిం చటంతోపాటు చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వన్మయే క్రియేషన్స్, విశ్వక్ సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు. ఈసినిమాలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ డైలాగులు అందిసున్నారు. ఇటీవల మేకర్స్ విడుదల చేసిన ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. యాక్షన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ కూడిన రోమ్-కామ్‌గా రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ తదితరులు నటిస్తున్నారు.

# అందరూ చూడాల్సిన సినిమా

అల్లరి నరేష్ తాజా చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' ఈనెల 25న విడుదల కానుంది. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహించారు. ఆనంది హీరోయిన్‌గా నటించింది. ఈ సందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఈచిత్రం ఒక నిజాయితీగల సినిమా అన్నారు. మన చుట్టూ జరిగే కథ అన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. దర్శకుడు మోహన్ ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మకడలి, మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్ అందరూ మంచి వర్క్‌చేశా



రన్నారు. చివరి 20 నిముషాల్లో చాలా కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయన్నారు. నిర్మాతగా రాజేష్‌కుమంచి పేరొస్తుందని అన్నారు. అందరూ కష్టపడి ఇష్టపడి చేసిన సినిమా అన్నారు. కొత్త ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రం తప్పకుండా అందరూ చూడాల్సిన సినిమా అన్నారు. కార్యక్రమంలో ఆనంది, నిర్మాత రాజేష్ దండా, దర్శకుడు ఏఆర్ మోహన్, నిమ్మకాయల ప్రసాద్, శ్రీచరణ్ పాకాల, అబ్బూరి రవి తదితరులు ప్రసంగించారు.

# చలిలో చర్మకాంతికి వెన్న

శీతగాలుల ప్రభావం చర్మంపై ఎక్కువగా ఉంటుంది. పొడారి, దురద, దద్దుర్లు వంటి సమస్యలు మొదలవుతాయి. అందుకే దీని పరిరక్షణ విషయంలో మొక్కల ఆధారిత బటర్‌ను



ఎంచుకుంటే మంచిదంటున్నారు నిపుణులు.

మొక్కల ఆధారిత బటర్‌లో ఫ్యాటీ యాసిడ్లు, పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా ఉంచుతూ, చల్లగాలి నుంచి చర్మం పొడారనివ్వకుండా కాపాడతాయి. వాటిలో షియాబటర్ ఒకటి. ఇది అన్ని చర్మతత్వాలకూ నప్పుతుంది.

**కోకోవా బటర్..** బటర్స్ అన్నింటిలోకీ తేలికగా, చర్మంలో త్వరగా ఇంకిపోవడం కోకోవా బటర్ ప్రత్యేకత. సున్నిత లేదా జిడ్డు చర్మతత్వం ఉన్నవారికి కూడా ఇది మంచి ఫలితాలనిస్తుంది. పొడారడం, జీవం లేనట్లుగా అనిపించడం, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలకు ఈ బటర్ పరిష్కారాన్నిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మచ్చలనూ మాయం చేస్తాయి. చర్మాన్నీ తళుకులీనేలా మార్చేసే శక్తి కోకోవా బటర్‌కుంది. ఇది చర్మంపై ఏర్పడే స్ట్రెచ్ మార్కులను పోగొడుతుంది. ఇందులోని యాటీ ఆక్సిడెంట్స్ చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.

**మ్యాంగో సీడ్ బటర్..** మామిడి గింజల నుంచి తయారుచేసే ఈ బటర్‌ను ఎక్కువగా ఫేస్‌క్రీం, మాయిశ్చరైజర్లలో వినియోగిస్తారు. జిడ్డును దూరం చేసి తేమగా ఉంచే చేసే శక్తి ఈ బటర్‌లో పుష్కలంగా ఉంటుంది. ఎ,సి, ఈ విటమిన్లు, ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలతో ఈ బటర్ చర్మానికి మెరుపునిచ్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. మొటిమలూ, మచ్చల్ని తగ్గిస్తుంది. దీన్ని రోజూ రాసుకుంటుంటే.. క్రమంగా ముఖంపైన ముడతలూ, గీతలూ మాయవుతాయి. ❑

# ఆరోగ్య, ఔషధ రంగాల్లో కృషి



'ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగలం.. విజయం సాధించగలం..' అంటారు ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త, పిరమల్ గ్రూప్ వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ స్వాతి పిరమల్. ఆరోగ్యం, ఔషధ రంగాల్లో ఎన్నో సరికొత్త ఆవిష్కరణలకు తెరతీసిన ఆమె.. బాలికలు, మహిళల్లో సంపూర్ణ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడానికి విభిన్న కార్యమ్రకాలు నిర్వహిస్తుంటారు. నిరాడంబరతకు మారుపేరుగా నిలిచే ఆమె.. వక్తగా, రచయిత్రిగానూ ఎంతోమందికి సుపరిచితం! ఇలా వైద్య, ఆరోగ్య రంగాల్లో తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఇదివరకే ఎన్నో పురస్కారాలు అందుకున్న స్వాతి సిగలో ఇటీవలే మరో ప్రతిష్ఠాత్మక అవార్డు చేరింది. అదే.. ఫ్రాన్స్ అత్యున్నత పౌర పురస్కారం! పైగా ఇది ఆ దేశ ప్రభుత్వం ఆమెకు అందించిన రెండో పౌర పురస్కారం కావడం విశేషం. ఈ నేపథ్యంలో ఆరోగ్య, ఔషధ రంగాల్లో స్వాతి చేసిన కృషి గురించి తెలుసుకుందాం !

గుజరాతీ సంప్రదాయ కుటుంబం నుంచి వచ్చిన స్వాతి పిరమల్ది వ్యాపార నేపథ్యమున్న కుటుంబం. ఆమె తల్లిదండ్రులిద్దరూ వ్యాపారవేత్తలే. దాంతో తానూ ఈ రంగంలోనే స్థిరపడాలని కోరుకున్నారు స్వాతి. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ నుంచి పబ్లిక్ హెల్త్‌లో మాస్టర్స్ పూర్తిచేసిన ఆమె.. ముంబయి యూనివర్సిటీ నుంచి ఎంబిబిఎస్ పట్టా అందుకున్నారు. 1976 ప్రముఖ వ్యాపారవేత్త అజయ్ పిరమల్ను పెళ్లి చేసుకున్నాకే ఎంబిబిఎస్ పూర్తిచేశారు స్వాతి. వృత్తిరీత్యా డాక్టర్ అయిన ఆమె. 'గోపాల్‌కృష్ణ పిరమల్ హాస్పిటల్‌ను నెలకొల్పారు. 1992 నుంచి 'పిరమల్ గ్రూప్'కు వైస్ ఛైర్‌పర్సన్‌గానూ కొనసాగుతున్నారు.

**అవగాహనతోనే చైతన్యం !** 'ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలం' అంటారు స్వాతి. మూడు దశాబ్దాలకు పైగా తన సంస్థ అభివృద్ధిలోనూ ఇదే సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నారామె. ఓ శాస్త్రవేత్తగా తన పరిశోధనలు, అనుభవం, వ్యాపార దక్షతతో ప్రపంచంలోనే అతిపెద్ద ఔషధ తయారీ ఉత్పత్తి సంస్థగా పిరమల్ గ్రూప్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు స్వాతి. తాను నెలకొల్పిన ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెంచడానికి ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారామె. ఇందులో భాగంగానే.. దీర్ఘకాలిక వ్యాధులు, ఆస్టియోపోరోసిస్, మలేరియా, మధుమేహం, ట్యూబర్క్యులోసిస్, ఎపిలెప్సీ, పిల్లలకు టీకా ప్రాధాన్యం.. వంటి అంశాలపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఇలా ఆరోగ్యాన్ని అందరికీ చేరువ చేయడానికి అనుక్షణం పరితపిస్తుంటారు స్వాతి.

**అది చూసి చలించిపోయా !....** వక్తగా జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఆరోగ్యానికి సంబంధించిన అంశాలపై ప్రసంగించే స్వాతి.. రచయిత్రి కూడా! పోషకాహారం, ఆరోగ్యానికి సంబంధించి పలు పుస్తకాలు రాసిన ఆమె.. మీడియాకు కథనాలు రాస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ ఆర్టికల్‌లో తనకు ఎదురైన ఓ అనుభవాన్ని ఇలా పంచుకున్నారు. 'నేను మెడిసిన్ చదివే సమయంలో ఓ ప్రాంతానికి వెళ్లాను. అక్కడ పోలియో కారణంగా శరీరం కింది భాగం పక్షవాతానికి గురైన ఓ అమ్మాయిని చూశా. చాలా బాధనిపించింది. అప్పుడే టీకాల గురించి తల్లుల్లో అవగాహన పెంచాలనిపించింది. ఇదే 'నో పోలియో జోన్' అనే కార్యక్రమానికి తెర తీసింది. నాతో పాటు మెడిసిన్ చదువుతున్న స్నేహితులతో కలిసి వీధి నాటకాలు, ఇతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ టీకాల ప్రాధాన్యం గురించి అవగాహన కల్పించడం మొదలు పెట్టాం. టీకా డోసులు తీసుకోని చిన్నారుల్ని గుర్తించి వారికి ఇప్పించాం. ఆ తర్వాత కూడా హెచ్ఐవి/ఎయిడ్స్, అమ్మాయిల్లో రక్తహీనతను నివారించడం, వ్యాయామాలు.. వంటి అంశాలపై అవగాహన పెంచడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించాం..' అంటూ చెప్పుకొచ్చారు స్వాతి.

**మహిళల కోసం 'హెల్ప్‌లైన్'** గ్రామీణ/గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు టెలీమెడిసిన్ సేవలతోపాటు వారికి సురక్షిత గర్భనిరోధక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో 'ఐ-కెన్‌హెల్ప్' అనే హెల్ప్‌లైన్ సేవలూ అందుబాటులోకి తెచ్చారు స్వాతి. ఇక అమ్మాయిల్లో అవాంఛిత గర్భధారణ, అసురక్షిత గర్భస్రావ పద్ధతుల గురించి వివరించడానికి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం మరోవైపు 'పిరమల్ ఫౌండేషన్' డైరెక్టర్‌గా గ్రామీణ ప్రాంత మహిళల సాధికారతకు కృషి చేస్తున్నారామె. ఇలా తన సేవలతో సమాజంలో ఆరోగ్య స్పృహ పెంచే దిశగా కృషి సలుపుతోన్న స్వాతి. ప్రస్తుతం హార్వర్డ్ బిజినెస్ స్కూల్ డీన్ అడ్వైజర్స్ బోర్డు సభ్యురాలిగా కొనసాగుతున్నారు. గతంలోనూ పలు సంస్థల్లో బోర్డు మెంబర్‌గా ఉన్నారీ సూపర్ ఉమన్.

**సేవకు సత్కారం ...**
వైద్యారోగ్య, ఔషధ రంగాల్లో చేస్తోన్న కృషికి గుర్తింపుగా ఇదివరకే ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు స్వాతి. ❑

# క్యాప్సికంలో పోషకాలెన్నో..

చాలామంది మొహం చిట్లించుకుంటూ తినే కూరగాయల్లో 'క్యాప్సికం' కూడా ఒకటి. ఇది పెద్ద సైజు మిరపకాయను పోలి ఉండడంతో కొంతమంది కారంగా ఉంటుందేమోనని తినకుండా ఉండిపోతారు. కానీ క్యాప్సికం అసలు కారమే ఉండదు. పైగా ఇందులో శరీరానికి కావలసిన విటమిన్ సి,



పీచు, యాంటీఆక్సిడెంట్లు.. తదితర పోషకాలు, ఇతర ఖనిజాలు అధికంగా లభిస్తాయి. కాబట్టి కనీసం ఇప్పటి నుంచైనా ఇంట్లో క్యాప్సికం కూర చేసినప్పుడు మొహం చిట్లించకుండా హ్యాపీగా తినేయండి. ఇంతకీ ఇందులో ఉండే పోషకాలేంటో చూద్దాం రండి..

**క్యాలరీలు తక్కువ...**
క్యాప్సికంలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి ఇది తింటే బరువు పెరుగుతామనే భయం ఉండదు. అలాగే ఇది శరీరంలోని కొవ్వును కరిగించి జీవక్రియల్ని వేగవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. కాబట్టి దీన్ని సలాడ్ల రూపంలో, కూరల్లో వేసుకుని తినడం మంచిది.

**గుండెకు రక్షణగా...** గుండె ఆరోగ్యాన్ని పెంచడంలోనూ క్యాప్సికం పాత్ర కీలకమే. కొవ్వు పేరుకుపోవడం వల్ల రక్తనాళాల్లో, ధమనుల్లో బ్లాకేజ్‌లు ఏర్పడకుండా గుండెకు రక్షణనిస్తుంది. గుండెను సురక్షితంగా ఉంచుకునేందుకు ప్రతిరోజూ ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. ప్రతిరోజూ తింటే బోర్ కొడుతుంది కదా! అంటారా?





అయితే ఇతర కూరగాయల్లో కూడా దీన్ని వేసుకుని తినచ్చు. అలాగే క్యాప్సికంలో ఉండే క్యాప్సాయిసిన్స్ అనే సమ్మేళనం శరీరంలో కార్సినోజెన్ అభివృద్ధిని నిరోధిస్తుంది. ఫలితంగా క్యాన్సర్ రాకుండా జాగ్రత్తపడచ్చు.

**అదుపులో మధుమేహం....** మధుమేహం సమస్యతో బాధపడుతున్న వారికి రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉండవు. ఇది చాలా ప్రమాదకరం. మరి దీన్ని వెంటనే అదుపు చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. క్యాప్సికం రక్తంలోని చక్కెర స్థాయుల్ని.. తద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచేందుకు తోడ్పడుతుంది. అలాగే ఇందులో క్యాలరీలు, కొవ్వులు చాలా తక్కువ మొత్తంలో ఉండడం వల్ల



శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయులు పెరుగుతాయనే బయం ఉండదు.

**ఆందోళనను తగ్గిస్తుంది....** కొంతమంది చిన్న చిన్న విషయాలకే ఆందోళన చెందుతుంటారు. దీంతో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది తగ్గాలంటే క్యాప్సికం తినాలి. ఎందుకంటే ఇందులో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం ఆందోళనను, ఉద్రేకాన్ని తగ్గించి మనసుకు ప్రశాంతతను చేకూరుస్తాయి.

**కంటికి మంచిది...** క్యాప్సికంలో ఉండే విటమిన్ ఎ వల్ల కంటి సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అలాగే చర్మంపై ఏర్పడే దద్దుర్లు, మొటిమలు వంటివి తొలగించడంలో కూడా ఇది.

**కండరాలు దృఢంగా...**
పొటాషియం అధికంగా లభించే ఆహార పదార్థాల్లో క్యాప్సికం ఒకటి. ఈ ఖనిజం శరీరంలో ఖనిజాల స్థాయుల్ని బ్యాలన్స్ చేయడంలో సహకరిస్తుంది. అలాగే పొటాషి యం వల్ల బిపి అదుపులో ఉండడంతోపాటు కండరాల పనితీరు మెరుగుపడుతుంది.

**జీర్ణవ్యవస్థ పటిష్టం..**
కొంతమందికి తిన్న ఆహారం జీర్ణం కాకపోవడం, గ్యాస్ట్రిక్ సమస్య.. లాంటి జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎదురవుతుంటాయి. ఇలాంటి వాళ్లు క్యాప్సికంను ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. ఎందుకంటే దీనికి జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఏ సమస్యనైనా నయం చేసే శక్తి ఉంది. ❑

# మంగళూరు బోండా




**కావలసిన పదార్థాలు :**
మైదా-కప్పు, వరిపిండి-అర స్పూను, అల్లం ముక్కలు-స్పూను, పచ్చిమిర్చి ముక్కలు-అరస్పూను, కరివేపాకు, కొతిమీర తరుగు- రెండు స్పూన్లు, పచ్చి కొబ్బరి తురుము-కప్పు, పుల్ల పెరుగు - అరు స్పూన్లు, చక్కెర-స్పూను, సోడా-చిటికెడు, నీర్లు, నూనె.

**తయారు చేసే విధానం :** ఓ గిన్నెలో మైదా, వరిపిండి, పుల్ల పెరుగు, అల్లం ముక్కలు, కొత్తిమీర, కరివేపాకు, అల్లం, కొబ్బరి, ఉప్పు, చక్కెర బాగా కలపాలి. కాస్త జోరుగా ఉండేందుకు కొద్దిగ నీళ్లను కలిపి మూత పెట్టి మూడు గంటలు పక్కన బెట్టాలి. ఆ తరవాత పాన్‌లో నూనెను కాచి ఈ పిండిని బోండాల్లా నూనెలో వేసి తీస్తే సరి.

## చెలి చిట్కా

చపాతీలు మిగిలిపోతే మర్నాడు వాటిని నూనెతో కాకుండా వెన్నతో కొద్దిగా కాల్చితే రుచిగా ఉంటాయి.



# పిల్లలకు కోపం వచ్చిందా..

**కొంత మంది పిల్లలు తల్లిదండ్రుల మాట లెక్క చేయకపోయినా పట్టలేని కోపమొస్తుంది. వెంటనే చేతిలో ఉన్న ఏ వస్తువునైనా విసిరి కొడతారు. అంతలోనే బాధ పడతారు కోపాన్ని ఎలా అదుపు చేయాలో తెలుసుకోవాలంటున్నారు నిపుణులు.**



ఎదుటి వ్యక్తులు మర్యాదనివ్వకపోయినా, నిర్లక్ష్యం చేసినా, మాట వినకపోయినా వెంటనే కోపమొస్తుంది. సకాలంలో దీన్ని సమన్వయం చేయలేకపోతే ఎన్నో అనర్థాలకు దారి తీసే ప్రమాదం ఉంది. కోపం అనేది భావోద్వేగాలకు ప్రతిరూపం. ఇలా కోపం రాకపోయినా అది మరొక అనారోగ్యంగా మారే అవకాశం ఉంది. కోపాన్ని నియంత్రించుకోవడం కన్నా, దాన్ని హుందాగా వ్యక్తీకరించే మార్గాల్ని తెలుసుకుని ఆచరించడం మంచిదంటున్నారు నిపుణులు. అవధుల్లేని ఆవేశం, గోడకేసి చేతిని గుద్దుకోవడం, చేతిలో ఏదుంటే దాన్ని విసిరి కొట్టడం, నోటికొచ్చినట్టు మాట్లాడటం వంటివి చేయకపోతే మంచిది.

**గుర్తించాలి..** ఎటువంటి సందర్భాల్లో కోపం వస్తుందో గుర్తించాలి. అటువంటప్పుడు సంభాషణ పొడిగించద్దు. ఆ కాసేపు మౌనంగా ఉండాలి అక్కడి నుంచి నాలుగడుగులు దూరంగా వెళ్తే, ఎమోషనల్ ఎనర్జీ తగ్గుముఖం పడుతుంది. ఆ తర్వాత ఒంటరిగా, ప్రశాంతంగా ఆలోచించాలి. అసలు సమస్య ఎక్కడ పుట్టింది. చర్చ ఎలా సాగింది, పరిస్థితి ఇలా మారడానికి కారణాలు.. వంటివన్నీ సమీక్షించుకోవాలి. ఈ విరామం మనసును లోతుగా ఆలోచించేలా చేసి, కోపానికి సరైన కారణాన్ని తెలిసేలా చేస్తుంది. తప్పు ఎవరివైపు ఉందో తెలుసుకోవచ్చు. ఆవేశాన్ని ప్రదర్శించినందుకు అవతలి వారిని క్షమించమని అడగడంతో ఆవేశం చోటులో ప్రశాంతత నెలకొంటుంది.

**భావాలను..** ఎన్ని రకాలుగా ప్రయత్నించినా కోపం నియంత్రణలోకి రావడం లేదంటే మనసు ఆలోచించే స్థాయికి చేరుకోలేదని అర్థం. ఆ సమయంలో వచ్చే ఆలోచనలు, భావోద్వేగాలను ఓ కాగితంపై రాయాలి. ఎవరిపై కోపం వచ్చిందో, ఎందుకొచ్చిందో వంటి వాటికి అక్షర రూపమివ్వాలి. ఇలా చేసినప్పుడు కోపం స్థాయి తగ్గి, మెదడు ప్రశాంతంగా ఆలోచించే స్థితికి చేరుతుంది.

**నిర్ణయాలొద్దు..** సందర్భమేదైనా కోపం వచ్చినప్పుడు ఎదుటి వారితో చర్చ కొనసాగించొద్దని, కాసేపాగి మాట్లాడదామని చెప్పాలి. ఆ కొంతసేపు ఒంటరిగా ఉండటానికి ప్రయత్నించాలి. నెమ్మదిగా ఒత్తిడి దూరమవుతుంది. ఇటువంటప్పుడు ఆత్మనింద వద్దు. మనసుతో మాట్లాడటానికి ప్రయత్నిస్తే, పరిష్కారం దొరుకుతుంది. కోపంలో నిర్ణయాలు తీసుకోకుండా, కొస్తంత విరామం తర్వాత తిరిగి ఆలోచించి అడుగేయాలి. ❑

# సకాలంలో నిర్ణయం..

ఆఫీస్‌లో ఉద్యోగుల ఎంపికలో కొంత మంది మహిళలు చేసే తాత్సారంతో సంస్థకు ఇబ్బంది కలుగుతూ ఉంటుంది. ఇలా నిర్ణయం తీసుకోవడానికి గంటలూ, రోజులు వెచ్చిస్తే, అది స్థాయిని తగ్గించడమే కాదు, ఉద్యోగానికే ప్రమాదం కలిగిస్తుందంటున్నారు నిపుణులు.

**ఉద్యోగ బాధ్యతలు** నిర్వర్తించేటప్పుడు వేసే ప్రతి అడుగూ అప్రమత్తంగా ఉండాలి. అంతే వేగంగానూ.. అడుగులేయాలి. ఎక్కువ సమయాన్ని వృథా కానివ్వకుండా విలువైన నిర్ణయాన్ని అందించాలి. అప్పుడే సామర్థ్యం ఉన్న ఉద్యోగిగా పేరు పొందొచ్చు. విధుల్లోనూ నిరూపించుకోవచ్చు. ఉద్యోగులను ఎంపిక చేసే మేజర్ స్థాయిలో మీరున్నప్పుడు అర్హతతోపాటు నైపుణ్యాలున్న వారిని తేలికగా గుర్తించి వారిని చేర్చుకోవడంలో ఆలస్యం చేయకూడదు. వేగంగా ఆలోచిస్తూ, అవతలి వారి సామర్థ్యాలను వెంటనే గుర్తించగలిగేలా ఉంటేనే మీవల్ల సంస్థకు ప్రయోజనమెక్కువ.

**ఆలోచనలో...** సమయానికి తగినట్లుగా, విశ్లేషణాత్మకంగా అలాగే వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్చుకోవాలి. కొత్తగా చేపట్టే ప్రాజెక్టును తీసుకోవాలా వద్దా అనే అధికారం మీకిచ్చినప్పుడు వీలైనంత త్వరగా నిర్ణయం చెప్పగలగాలి. ఆ అంశంపై కూలంకషంగా పరిశోధన చేస్తే పూర్తి అవగాహన పొందొచ్చు. దీంతో ధైర్యంగా ముందడుగు వేయొచ్చు. అలాగే బృందంతో కలిసి ఆలోచించడం మంచిది. ఎందుకంటే ఈ ప్రాజెక్టును వాళ్లతోనే కలిసి చేయాల్సి ఉంటుంది. అందుకే వారేం చెబుతున్నారో వినాలి. మీ అభిప్రాయమే కాకుండా, కొన్ని చోట్ల సహచరుల అభిప్రాయాల్నీ, ఆలోచనల్నీ తీసుకుంటూ ఉండాలి. ఏదైనా అంశంపై



త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సినప్పుడు గడువుని నిర్దేశించుకోవాలి. దాని ప్రకారం ఓ ప్రణాళిక వేసుకోవాలి. సంస్థకు సంబంధించి బయట నుంచి ఏదైనా ఆర్డరు తీసుకోవాల్సినప్పుడు దాని వల్ల ప్రయోజనాలు ఎక్కువా, తక్కువా అని వేగంగా తెలుసుకోవాలి. లేదంటే ఆ తర్వాత ఆర్డరు దొరకకపోవచ్చు. దీనివల్ల సంస్థకు నష్టం రావొచ్చు. ఇటువంటప్పుడు ఆ ఆర్డరు ఎంతవరకు ఉపయోగపడుతుందో గుర్తింగలగాలి. దీనికి నిపుణులతో చర్చించాలి. మీ బృందంతో మాట్లాడి, మీ నిర్ణయాన్ని త్వరగా చెప్పగలగాలి. అప్పుడేన సామర్థ్యం, వేగంగా ఆలోచించగలిగే నైపుణ్యాలు అలవడతాయి. ❑

# శ్రీమహాలక్ష్మి అనుగ్రహం

ఆధ్యాత్మికం



సంపదలకు అధినేత్రి శ్రీ మహాలక్ష్మి. ఆ అమ్మవారి అనుగ్రహం ఎవరిపై వుంటుందో వారి జీవితాలు సాఫీగా నడిచిపోతాయన్నది భక్తుల విశ్వాసం. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా వుంటాయి. సంపద వుంటే ఆరోగ్యంతో పాటు అన్ని సుగుణాలు కలుగుతాయి. సాగరమథనంలో ఉద్భవించిన లక్ష్మీదేవిని శ్రీమహావిష్ణువు తన హృదయేశ్వరిగా చేసుకున్నాడు. ఆమె కటాక్షం కోసం మనం అనేక పూజలు, వ్రతాలు చేస్తుంటాం. శుచి, శుభ్రత, నిజాయితీ కలిగిన ప్రదేశాల్లోకి ఆమె ప్రవేశిస్తుంది. శ్రీమహావిష్ణువును పూజించే వారిని అనుగ్రహిస్తుంది. అందుకనే శ్రీరామ అవతారంలో కొదండరామునికి ఇతోధిక సేవలందించిన విభీషణుడు, హనుమంతుడికి భవిష్యత్ బ్రహ్మ వరాన్ని ఇచ్చింది. అమ్మవారు కావడం విశేషం. గృహంలో ప్రశాంతత, మహిళలను గౌరవించడం, తెల్లవారు ఝామునే లేవడం, పూజాధికాలను క్రమం తప్పకుండా జరపడం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహానికి పాత్రులు కావచ్చు. ఇంటికి సిరి ఇల్లాలు ఆమె వయసన్సును ఎటువంటి పరిస్థితుల్లో నొప్పించకూడదని ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఆమె కంట తడి పెడితే లక్ష్మి వెళ్లిపోతుంది. అమ్మ కటాక్షం కోసం అగస్త్యచ మహాముని ప్రవచించిన లక్ష్మీదేవి స్తోత్రం, ఆదిశంకరాచార్యులు ఐదేళ్ల వయస్సులో పఠించిన కనకధార స్తోత్రాం, లక్ష్మీదేవి అష్టోత్తరాలను ప్రార్థన చేయాలి. మనకున్న దానిలో దానం చేయాలి ఇలా చేసేవారికి శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం ఎల్లప్పుడూ వుంటుంది. ❑

# మేకులు కొట్టకుండానే ..

హ్యాండ్ బ్యాగులు, దుస్తులు మరేవైనా వస్తువులు గోడ లేదా తలుపులకు తగిలిస్తే అడ్డు లేకుండా ఉంటాయి. కానీ మేకులు కొట్టడం పెద్ద సమస్య. కొడితే గోడలు అందమూ తగ్గుతుంది. దీనికి పరిష్కారమే 'డోర్ హుక్ హ్యాంగర్'. దీనికోసం మేకులు కొట్టక్కర్లేదు. ఎదురుగా కనిపిస్తూ చిరాగ్గానూ ఉండవు. తలుపునకు తగిలిస్తే సరిపోతుం ది. దీనికి 6 నుంచి 9 కొక్కే లుంటాయి. తలుపు వెనుక ఉంటుంది కనుక గది శోభ తగ్గదు. అవసరమూ తీరుతుంది. ❑



## కేన్‌మామను కొనేవారెవరు?



**న్యూఢిల్లీ:** భారత్‌తోమూడు టి20ల సిరీస్‌లో కివీస్‌జట్టు ఓడిపోయిన నేపథ్యంలో వచ్చేనెల 23వ తేదీ జరిగే ఐపిఎల్ మినీ వేలంలో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్‌విలియమ్సన్‌ను ఎవరు కొంటారన్న సందేహాలు పెరుగుతున్నాయి. ఐపిఎల్ గురించి కేన్‌మామనే మీడియా ప్రతినిదులు ప్రశ్నిస్తే స్పందించిన కేన్ విలియమ్సన్ అదంతా నాచేతుల్లో ఉండదుకదా ఆజట్లు తమకు తమ జట్టుకు ఏంకావాలో అదే వెదుక్కొంటారు. ఆస్థాయిలోనే నిర్ణయాలు తీసుకుంటారు. అలాంటివన్నీ అక్కడేజరుగుతాయి. నేను వేచి చూడటం తప్ప ఏమీ చెయ్యలేను కదా అని జవాబిచ్చాడు. మినీవేలానికిముందు కేన్‌మామను సన్‌రైజర్స్ జట్టు వేలానికి వదిలేసింది. తన కెప్టెన్సీలో గత ఏడాది ఆరెంజ్ ఆర్మీ పెద్దగా రాణించలేదు. ఆడిన 14 మ్యాచ్‌ల్లో కేవలం ఆరింటిలోనే నెగ్గింది. కేన్‌మామకూడా అంతగా రాణించలేదు. జట్టును నడిపించాల్సిన కెప్టెన్ అయినా 19.64 సగటుతో కేవలం 216 పరుగులుమాత్రమేచేసాడు. వీటిలో ఒక అర్థశతకం ఉంది. మిగిలినమ్యాచ్‌లన్నీ కలిపి కేన్‌మామచేసింది 160ప్లస్‌పరుగులే. పేలవంగా ఆడటం వల్లనే ఆతడిని సన్‌రైజర్స్ వదిలించుకుంది. ఆతనితో పాటు రూ.10 కోట్లుపెట్టి కొన్న నికోలస్ పూరన్‌ను కూడా వదిలేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో ఎంతమాత్రం నికోలస్ రాణించలేదు.



## జిమ్‌లో బోల్డ్‌గా కోహ్లీ కసరత్తులు

**ముంబయి:** టి20 ప్రపంచకప్‌తర్వాత విశ్రాంతి తీసుకున్న విరాట్‌కోహ్లీ కొద్దిరోజులపాటు కుటుంబంతో సంతోషంగా గడిపి త్వరలోనే బంగ్లాదేశ్ టూర్‌కు సిద్ధం అవుతున్నాడు. ఈనేపథ్యంలో జిమ్‌లో కోహ్లీ చెమటోడుస్తూ ఫిట్‌నెస్‌పై శ్రద్ధపెట్టాడు. జిమ్‌సెషన్‌లో పాల్గొన్న విడియోను విరాట్ ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. ట్రెడ్‌మిల్‌పై పరిగెడుతూ చొక్కా విప్పి బరువులను లాగుతున్న దృశ్యాలను కోహ్లీ అభిమానులకు చూపించాడు. ఈ విడియోకు కోహ్లీ ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. కోహ్లీ సహచరుడు సూర్యకుమార్ యాదవ్‌అయితే చిరుత ఎమోజీని పోస్టుచేసి మాజీ కెప్టెన్‌ను చిరుతతో పోల్చాడు. కండలు తిరిగే దేహం సొంతంచేసుకున్న కోహ్లీ శాకాహారి కావడం గమనార్హం. ఒకప్పుడు బటర్‌చికెన్‌ను ఇష్టంగా ఇనత్న విరాట్ నాన్‌వేజ్‌మానేశాక కూరగాయలు ఎక్కువ తింటున్నాడు. గుడ్లు, రెండుకప్పుల కాఫీ, క్వినోవా, స్పినాక్‌తోపాటు దోసెలు ఆహారంగా తీసుకుంటున్నట్లు తెలిపాడు. 2018 దక్షిణాఫ్రికా పర్యటనలో కోహ్లీకి సెర్వికల్ స్పైన్ సమస్య వచ్చింది. ఈ సమస్య తీవ్రంగా ఇబ్బందిపెట్టి సరిగా నిద్రపట్టేదికాదని అందువల్లనే మాంసాహారం మానేసానని ఎంతో ఉపకరించిందన్నాడు.



## కెనడాపై బెల్జియం విజయభేరి

### గెలిచే ఛాన్స్ వినియోగించుకోలేని కెనడా

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో కెనడా బెల్జియం జట్లమధ్య జరిగిన పోటీలో బెల్జియం విజేతగా నిలిచింది. ఆట ప్రారంభంనుంచీ తన జోరుచూపించిన కెనడా జట్టు చివరికి వాటిని గోల్స్‌గా మలుచుకోలేకపోయింది. అదేసమయంలో తమకు దక్కిన ఛాన్స్‌ను బెల్జియం ప్లేయర్ మిచీ బాట్సుషాయి గోల్స్‌గా మలిచాడు. దీనితో తొలి అర్థభాగం చివరికి బెల్జియం 1:0తో ఆధిక్యతంతో నిలిచింది. అంతకుముందు బెల్జియం ఆటగాడు యానిక్ కారస్కో బాక్సులోచేసిన తప్పువల్ల ఆతనికి ఎల్లోకార్డుచూపించడంతో కెనాడాకు పెనాల్టీకిక్‌కూడా లభించింది. అయితే బెల్జియం గోల్‌కీపర్ థిబాట్ కర్టాయిస్ ముందుకు ఉరికి గోల్ అడ్డుకున్నాడు. ఈ ఛాన్స్‌ను కెనడా ఉపయోగించుకోలేకపోయింది. తొలి అర్థభాగంలో అధిక్యంతోనిలిచిన బెల్జియం జట్టు రెండో హాఫ్‌లో కూడా అదే రెట్టించిన ఉత్సాహంతో నిలిచింది. ఫస్టాఫ్‌తో పోలిస్తే ఆటతీరుకూడా మెరుగుపరుచుకున్నారు. కెనడా కూడా తీవ్రస్థాయిలోనే పోరాడింది కానీ గోల్స్ చేయలేకపోయింది. ఈవిజయంతోగ్రూప్‌ఎఫ్‌లో తొలివిజయంసాధించిన జట్టుగా బెల్జియం నిలిచింది. ఫిఫా వరల్డ్‌కప్ గ్రూప్‌దశలో వరుసగా ఎనిమిది విజయాలు సాధించిన జట్టుగా బ్రెజిల్ రికార్డును బెల్జియం సమంచేసింది. జట్టు మిడ్‌ఫీల్డర్ డిబ్రూన్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది. ఈగ్రూప్లఓమూడు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అంతకుముందు ఈగ్రూప్‌లో క్రోయేషియా, మొరాకోలు కూడా తలపడ్డాయి. కానీ ఈ మ్యాచ్‌డ్రాగా ముగిసింది. దీనితో రెండుజట్లకు చెరొకపాయింట్ లభించింది.

## కామెరూన్‌పై స్విట్జర్లాండ్ గెలుపు



**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ పోటీల్లో స్విట్జర్లాండ్ బోణీ కొట్టింది. గ్రూప్‌జిలో భాగంగా గురువారం కామెరూన్‌తోజరిగిన మ్యాచ్‌లో స్విట్జర్లాండ్ 1:0తో విజయంసాధించింది.మ్యాచ్‌లో తొలి అర్థభాగం ఎలాంటి గోల్‌లేకుండానే ముగిసింది. అయితే రెండో అర్థభాగం మొదలైన కాసేపటికే ఆట 47వ నిమిషంలో స్విట్జర్లాండ్ ఆటగాడు బ్రీల్ ఎంబోలో తన సహచర ఆటగాడినుంచి వచ్చిన సూపర్‌పాస్‌ను చక్కగా వినియోగించుకుని గోల్‌చేసాడు. దీనితో స్విట్జర్లాండ్ 1:0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత పలుమార్లు రెండుజట్లు అటాకింగ్ స్థాయిలో ఆడినా మరో గోల్‌రాలేదు. నిర్ణీత సమయం ముగిసాక ఇచ్చినఅదనపు సమయంలోకూడా స్విట్జర్లాండ్‌కు గోల్‌ఛాన్స్ వచ్చినా మిస్‌చేసుకుంది. ఈలోగా గడువుపూర్తికావడంతో స్విట్జర్లాండ్ విజేతగా నిలిచింది. అయితే మ్యాచ్‌లో గోల్ కొట్టినా జట్టులోని ఆటగాడు బ్రీల్ ఎంబోలో తన సక్సెస్‌ను ఎంజాయ్‌చేయలేకపోయాడు. కారణం ఆతడు కామెరూన్ వాస్తవ్యుడు కావడం. తన సొంతదేశంపైనే గోల్‌కొట్టిన ఎంబోలో కామెరూన్‌లోనే పుట్టిపెరిగాడు. పరిస్థితుల ప్రభావంతో స్విట్జర్లాండ్‌కు వచ్చాడు. అక్కడే ఫుట్‌బాల్‌కెరీర్‌ప్రారంబించి ఇపుడు స్విట్జర్లాండ్‌కు ప్రాతినిద్యం వహిస్తున్నాడు. అందుకే గోల్‌చేసినా సొంతదేశంపై గోల్‌రావడంతో సెలబ్రేట్‌చేసుకోలేకపోయాడు.

## కివీస్‌తో నేడు వన్డేసిరీస్‌కు భారత్‌జట్టు రెడీ




**ఆక్లాండ్:** న్యూజిలాండ్‌తోజరిగే మూడు వన్డేల సిరీస్‌కోసం భారత్ జట్టు సిద్ధం అవుతోంది. కెప్టెన్‌గా శిఖర్‌ధావన్‌సేన ఇప్పటికే ఆక్లాండ్‌చేరుకుని ప్రాక్టీస్‌ప్రారంభించింది. టి20లకు కెప్టెన్‌గా ఉన్న హార్థిక్ పాండ్యా వన్డేలకు ఎంపిక కాలేదు. ఆతడితోపాటు ఇషాన్‌కిషన్, భువనేశ్వర్‌కుమార్, హర్షల్‌పటేల్‌లకు వన్డేజట్టులో స్థానం ఇవ్వలేదు. వన్డేసిరీస్‌లో భారత జట్టును శిఖర్‌దావన్ నడిపిస్తున్నాడు. ఈనేపథ్యంలో ఓపెనర్లుగా ధావన్‌తోపాటు శుభ్‌మన్‌గిల్‌లు వస్తారనిఅంచనా. ఇక బౌలింగ్‌లోకూడా మార్పులు జరుగుతాయి. భువీ, హర్షల్‌పటేల్‌ల స్థానాల్లో శార్థుల్ ఠాకూర్, దీపక్‌చాహర్‌లు ఉంటారని చెపుతున్నారు. అదేసమయంలో ఉమ్రాన్ మాల్లిక్ వన్డేల్లో అరంగేట్రంచేయవచ్చనికూడా అంచనా. ప్రధాన స్పిన్నర్‌గాయుజువేంద్రచాహల్ ఉంటాడు. రెండోస్పిన్నర్‌గా దీపక్ హుడాను ఆడిస్తారని చెపుతున్నారు. దాంతో వాషింగ్టన్‌సుందర్‌కు నిరాశతప్పదు. సంజుశాంసన్ తన చివరి అంతర్జాతీయ సిరీస్‌ను దక్షిణాఫ్రికాతోజరిగే వన్డేసిరీస్‌లో ఆడాడు. మూడు మ్యాచ్‌ల్లోనూ నాటౌట్‌గా నిలిచాడు. అయినా శాంసన్‌కు మళ్లీ ఛాన్స్ రాలేదు. కివీస్‌తోముగిసిన మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో బెంచ్‌కే పరిమితం అయ్యాడు. అదేసమయంలో వరుసగా విఫలం అవుతున్న రిషబ్‌పంత్‌కు ఛాన్స్‌లు ఇస్తున్నారు. ఇదే ఇపుడు విమర్శలకు తావిస్తోంది. కనీసం వన్డేసిరీస్‌లో అయినా శాంసన్‌కు ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈక్రమంలో పంత్‌వైపే ఉంటారా లేక శాంసన్‌ను ఆడిస్తారా అన్నది అంతుబట్టకుండా ఉంది.ఆక్లాండ్‌లో వర్షం పడేసూచనలున్నాయి.అయితేశుక్రవారం అంతగా ఉండకపోవచ్చని వాతావరణ శాఖప్రకటించింది. భారత కాలమానం ప్రకారం ఉదయం ఏడుగంటలకు ప్రారంభం అవుతుంది. తుదిజట్టులో శిఖర్‌ధావన్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్‌అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, సంజూసామ్సన్, రిషబ్‌పంత్, దీపక్‌హుడా, శార్థుల్‌ఠాకూర్; దీపక్ చాహర్, అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారని అంచనా.

## పసికూనపై చెలరేగిన స్పెయిన్

### 7:0తో మ్యాచ్ గెలుపు



**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచ కప్‌పోటీల్లో స్పెయిన్‌జట్టు చెలరేగింది. పసికూన కోస్టారికాను 7 గోల్స్‌తో చిత్తుచేసింది. అంతకుముందు ఇదే గ్రూప్‌లో బలమైన జర్మనీకి జపాన్‌షాకిచ్చింది. ఈ తర్వాత జరిగిన మ్యాచ్‌ను స్పెయిన్ సీరియస్‌గా తీసుకుంది. కోస్టారికాకు ఏమాత్రం ఛాన్స్ ఇవ్వకూడదని ముందునుంచే చెలరేగింది. మ్యాచ్ మొదటి అర్థభాగంలో బంతి 85శాతం స్పెయిన్ ఆటగాళ్లవద్దనే ఉందంటే వాళ్లు ఎంత దూకుడుచూపించారో తెలుస్తోంది. స్పెయిన్ చివరగా ఆడిన ఐదు మ్యాచ్‌లో నాలుగు విజేతగా నిలిచి ఒక్కమ్యాచ్‌లో ఓడింది. అదేజోరును ప్రపంచకప్‌లోకూడా కొనసాగించేందుకు నిర్ణయించింది. కోస్టారికా కూడా తక్కువేమీ తినలేదు. చివరి ఐదు మ్యాచ్‌ల్లో నాలుగింట గెలిచి ఒకటి డ్రాచేసుకుంది. ఈ ప్రపంచకప్‌లోకూడా పెద్ద ఆఫ్‌సెట్‌లు చూపించాలని భావించినా వారి జోరుకు స్పెయిన్ కళ్లెంవేసింది. స్పెయిన్‌కెప్టెన్ లూయిస్ ఎన్రిక్ ఆలోచించిన తర్వాతనే ఆడేజట్టును ఎంపికచేసుకున్నాడు. జట్టును వరల్డ్‌కప్ చివరిదశకు తీసుకెళ్లేందుకు వ్యూహాత్మకంగా ఉన్నాడు. ఆటమొదలైన 11 నిమిషాల్లోనే స్పెయిన్ తొలిగోల్‌చేసింది. కోస్టారికా తేరుకునేలోపే మరో రెండు గోల్స్‌చేసింది. తొలి అర్థభాగం 3:0తో ఆధిక్యంలో ఉంది. భారీ ఆధిక్యం సాధించాక స్పెయిన్ కొంత నెమ్మదిస్తుందని కోస్టారికాకు ఊరటకలుగుతుందని భావించినా స్పెయిన్‌జట్టు వేరే ప్లాన్‌తో బరిలోకి దిగింది. రెండో అర్థభాగంలో ఎడాపెడా గోల్స్‌కోసం ప్రయత్నించింది. ఒకరితర్వాత ఒకరుగా స్పెయిన్ ఆటగాళ్లు గోల్స్‌కోసం ప్రయత్నించారు. చివరకు రెండో అర్థభాగంలో మరో నాలుగు గోల్స్ పూర్తిచేసారు. మ్యాచ్‌ను 7:0తో ముగించి మిగిలిన జట్లకు హెచ్చరికలు పంపించింది. స్పెఇయన్ ఆటగాళ్లలో ఆరుగురు ఈఏడు గోల్స్‌చేసారు.

## విక్రయానికి బిస్లరీ కంపెనీ

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ప్రముఖ ప్యాకేజ్డ్ వాటర్ వ్యాపార సంస్థ బిస్లరీని విక్రయించనున్నట్లు ఆ కంపెనీ చైర్మన్ రమేష్ చౌహాన్ తెలిపారు. కొనుగోలుదారుల కోసం అన్వేషణ జరుగుతోందన్నారు. అందులో భాగంగా టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సహా మరికొన్ని కంపెనీలతో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. అయితే ఇప్పటికే టాటా గ్రూప్‌తో రూ.7వేల కోట్లకు డీల్ ఖరారైందంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన తేల్చి చెప్పారు. బిస్లరీ విక్రయానికి గత కారణాన్ని వివరిస్తూ తన కుమార్తె వ్యాపార నిర్వహణపై పెద్దగా ఆసక్తి చూపడం లేదని, అందుకే దీన్ని నిర్వహించడానికి ఎవరో ఒకరి చేతుల్లో పెట్టాలి కాబట్టి అమ్మాలనుకుంటున్నట్లు కూడా ఆయన తెలిపారు. మూడు




దశాబ్దాల క్రితం చౌహాన్ తమ సాఫ్ట్ డ్రింగ్స్ వ్యాపారాన్ని బెవరేజెస్‌లో దిగ్గజ సంస్థ కోకా-కోలాకు విక్రయించారు. థమ్సప్, గోల్డ్ స్పాట్, సిట్రా, మాజా, లిమ్‌కా బ్రాండ్లను 1993లో కోకా-కోలాకు బదలీ చేశారు. ఇందులో థమ్సప్ ఇప్పటికే బిలియన్ డాలర్ బ్రాండ్‌గా అవతరించింది. 2024 నాటికి కల్లా మాజా కూడా ఈ మైలురాయిని అధిగమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2016 లో బిస్లరీ ద్వారా చౌహాన్ తిరిగి సాఫ్ట్ డ్రింక్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టారు.

## ఉద్యోగులకు అమెజాన్ బెదిరింపులు

**వాషింగ్టన్, నవంబరు 24:** భారత్‌లో తమ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను అమెజాన్ వేగవంతం చేసింది. ఈ నెల 30వ తేదీలోపు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని కొంతమంది ఉద్యోగులను కోరింది.తద్వారా కంపెనీ అందించే బెనిఫిట్స్‌తో అమెజాన్‌ను విడిచి వెళ్లిపోవాలని చెప్పింది.

అమెజాన్ ప్రపంచవ్యాప్తంగా ఈ వారం దాదాపు 10వేల మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించింది. భవిష్యత్తులో మరింత మందికి ఉద్వాసన పలికే అవకాశం ఉంది. ఈ నేప




థ్యంలో కంపెనీలో పని చేస్తున్న అనేక మంది భారతీయ ఉద్యోగులు స్వచ్ఛంద విభజన కార్యక్రమం (వీఎస్పీ)కోసం ప్లాన్ చేస్తున్నారు. కంపెనీ వారి ఒప్పందాన్ని ముగించే బదులు స్వచ్ఛందంగా రాజీనామా చేయ వలసిందిగా అమెజాన్ కూడా కోరుతోంది. అమెజాన్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ టీమ్‌లో ఎల్1 నుంచి ఎల్7 బ్యాండ్‌లో పని చేస్తున్న కొంతమంది భారతీయ ఉద్యోగులు కంపెనీ స్వచ్ఛంద విభజన కార్యక్రమానికి అర్హులు అంటూ ఒక నోటీసు అందుకున్నారు. దీన్ని కోరే ఉద్యోగులు ఈ నెల 30వ తేదీలోపు సంతకం చేయాల్సి ఉంటుంది. నిర్ణీత గడువులోపు తమ సమ్మతి తెలిపేఉద్యోగులు కంపెనీ అందించేఇతర ప్రయోజనాలు పొందేందుకు కూడా అర్హులు అవుతారు. భారత కాలమానం ప్రకారం నవంబరు 30వ తేదీ ఉదయం 6.30 గంటలలోపు స్మార్ట్ ఫారమ్‌ల వచ్చే వీఎస్పీ దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తామని అమెజాన్ స్పష్టంచేసింది. ఉద్యోగులు వీఎస్పీపై సంతకం చేసినట్లయితే వారు 22వారాల వరకు మూల వేతనం పొందేందుకు అర్హులు. అలాగే ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు ఒక వారం మూల వేతనం అందుకుంటారు. ఇన్సూరెన్స్ బెనిఫిట్ పాలసీ ప్రకారం ఆరు నెలల పాటు మెడికల్ ఇన్సూరెన్స్ కవరేజీని లేదా దాని బదులుగా సమానమైన బీమా ప్రీమియం మొత్తాన్ని పొందేందుకు ఉద్యోగులు అర్హులు అవుతారు.


## ఐపిఒకు ధర్మజ్ కార్ప్ గార్డ్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ఆగ్రో కెమికల్స్ తయారీ సంస్థ 'ధర్మజ్ కార్ప్ గార్డ్' ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ఈ నెల 28 నుంచి మొదలు కానుంది. 30వ తేదీన ఇష్యూ ముగుస్తుంది. ఒక్కో షేరుకు ధరల శ్రేణిగా3 రూ.216-237ను ప్రకటించింది. గరిష్ఠ ధర ప్రకారం చూస్తే ఈ ఐపిఒ ద్వారా కంపెనీ రూ.251 కోట్ల వరకు సమీకరించనుంది. రూ.216 కోట్ల విలువ చేసే షేర్లను తాజా జారీ ద్వారా, మరో 14.83 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనుంది. ఐపిఒ రూపంలో కంపెనీకి సమకూరే రూ.216 కోట్లను గుజరాత్‌లోని బరూచ్‌లో తయారీ కేంద్రం ఏర్పాటుకు వినియోగించనుంది. అలాగే మూలధన అవసరాలకు, రుణాలను చెల్లించేందుకు ఉపయోగించుకోనుంది. పురుగు మందులు, శిలీంధ్ర సంహారిణి రసాయనాలు, సూక్ష్మ ఎరువులు తదితర ఉత్పత్తులను ధర్మజ్ తయారు చేస్తోంది. 25కుపైగా దేశాలకు తన ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది.



## భారత్‌కు అప్పగింతపై సుప్రీంకు వెళతా: నీరవ్ మోడీ!

**లండన్, నవంబరు 24:** పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ తనను భారత్‌కు అప్పగించాలన్న తీర్పును యుకే సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకోవడానికి అనుమతి కోరుతూ లండన్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలుచేశారు. మానసిక అనారోగ్యం దృష్ట్యా తనను భారత్‌కు అప్పగించొద్దంటూ ఆయన చేసుకున్న విన్నపాన్ని ఇటీవలే కోర్టు తిరస్కరించిన విషయం విదితమే. ఆత్మహత్య చేసుకునే ముప్పు ఉందన్న కారణంతో నీరవ్‌ను భారత్‌కు అప్పగించకుండా ఉండడం సరికాదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.11వేల కోట్ల మేరకు మోసగించి నీరవ్ మోడీ బ్రిటన్‌కు పారిపోయిన విషయం విదితమే. నీరవ్‌ను భారత్‌కు అప్పగించడానికి సమ్మతిస్తూ గతేడాది అప్పటి హోంమంత్రి ప్రీతి పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ నీరవ్ లండన్ హైకోర్టులో అప్పీల్ చేసుకున్నారు. ఈ అప్పీల్‌పై ఈ యేడాది ఆరంభం నుంచి విచారణ జరిపిన న్యాయస్థానం ఆయన అభ్యర్థనను తిరస్కరించింది. అయితే హైకోర్టు తీర్పును 14 రోజుల్లోగా నీరవ్ సుప్రీంకోర్టులో సవాల్ చేసుకునే వెసులుబాటు ఉండడంతో తాజాగా ఆయన అందుకు అనుమతి కోరారు. అక్కడ కూడా ఆయనకు ప్రతికూల నిర్ణయం వెలువడితే యూరోపియన్ కోర్టు ఆఫ్ హ్యూమన్ రైట్స్ నుంచి 39వ రూల్‌ను కోరుకునే అవకాశం కూడా ఉంటుంది.



## బీమా కంపెనీలకు ఐఆర్‌డిఎఐ ఆదేశాలు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ఔట్ పేషెంట్ (ఒపిడి), ఇతర సేవలను అందించేందుకు డాక్టర్ల నెట్‌వర్క్, ఇతర ఆరోగ్య రంగ నిపుణులతో రిజిస్ట్రీ ఏర్పాటు చేసుకోవాలని, బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డిఎఐ) కోరింది. 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద నేషనల్ హెల్త్ అథారిటీ ఆరోగ్య సంరక్షణ నిపుణుల రిజిస్ట్రీ(హెచ్‌పిఆర్)ని ఏర్పాటు చేసింది. ఇందులో నమోదిత డాక్టర్లు, ఇతర ఆరోగ్య రంగ నిపుణుల వివరాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఆధునిక, సంప్రదాయ ఆరోగ్య సేవలను అందించేందుకు ఇది సాయపడుతుంది. సాధారణ, ఆరోగ్య బీమా కంపెనీలు కూడా పాలసీదారులకు ఒపిడి, ఇతర సేవలు అందించేందుకు వీలుగా, ఈ హెచ్‌పిఆర్ సాయంతో డాక్టర్లు లేదా ఆరోగ్య రంగ నిపుణులతో నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఐఆర్‌డిఎఐ తన ఆదేశాల్లో పేర్కొంది. మెడికల్ ప్రాక్టీషనర్ల గుర్తి, ధృవీకరణకు హెచ్‌పిఆర్ ఐడిని ఉపయోగించుకోవాలని సూచించింది.



## రిలయన్స్, టిసిఎస్, ఐటిసి కొనుగోళ్ల మద్దతు

**ముంబై, నవంబరు 24:** అంతర్జాతీయ సానుకూల సందేశాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు లాభాలతో రికార్డుల మోత మోగించాయి. సెన్సెక్స్ 62,252 పాయింట్ల వద్ద రికార్డు గరిష్టానికి చేరింది. నిఫ్టీ కూడా యేడాది గరిష్టానికి చేరింది. అలాగే బ్యాంకింగ్ షేర్లు లాభాలంతో బ్యాంకు నిఫ్టీ రికార్డు హైకి చేరింది. చివరి నిమిషాల్లో రిలయన్స్, టిసిఎస్, ఐటిసిల్లో కొనుగోళ్లు జోరందుకోవడంతో కూడా మార్కెట్లకు ఊతమిచ్చినట్లయింది. చివరికి సెన్సెక్స్ 762 పాయింట్లు పెరిగి 62,272 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 247 పాయింట్ల లాభంతో 18,514 పాయింట్ల వద్ద నిలిచింది. ముఖ్యంగా ఐటి, ఎఫ్‌ఎంసిజి రంగాల షేర్లు లాభాలతో సెన్సెక్స్ 62 వేల పాయింట్లు సునాయాసంగా అధిగమించింది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అపోలో హాస్పిటల్స్, బిపిసిఎల్, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, టిసిఎస్ వంటి షేర్లు లాప్ విన్నర్స్‌గా నిలిచాయి. బిస్లరీ కొనుగోలు వార్తలతో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ దాదాపు 4శాతం పెరిగింది. సిప్లా, కోల్ ఇండియా, కోటక్ మహీంద్రా, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు నష్టాల్లోముగిసాయి. డాలరుతోమారకంలో రూపాయి విలువ 26పైసలు పెరిగి రూ.81.63 వద్ద నిలిచింది.



## వాణిజ్యం

### కీస్టోన్‌కు లిస్టింగ్ జోష్

**ముంబై, నవంబరు 24:** గురువారం మార్కెట్లోకి అడుగుపెట్టిన కీస్టోన్ రియల్టర్స్ రియాల్టీ రంగంలో వ్యాపారం నిర్వహిస్తోంది. ఈ కంపెనీ 'రుస్తోమ్‌జీ' బ్రాండ్ పేరుతో ఆస్తులను విక్రయిస్తోంది. ఈ నెల 14న ప్రారంభమైన ఈ ఐపిఒ 16న ముగిసింది. ఐపిఒలో కంపెనీ 86,47,858 షేర్లను ఆఫర్ చేయగా, 1,73,72,367 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. కీస్టోన్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఐపిఒ స్టాక్ మార్కెట్లలో గురువారం లిస్ట్ చేయబడింది. లిస్టింగ్‌తో పాటు ఇన్వెస్టర్లకు కంపెనీ మంచి లాభాలను అందించింది. ఎన్‌ఎస్‌ఇలో ఒక్కో




షేరు రూ.555 చొప్పున, బిఎస్ఇలో షేర్ రూ.541 చొప్పున లిస్టయింది. లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో స్టాక్ రూ.568 మార్కుకు చేరింది. మార్కెట్లో లిస్టయిన తర్వాత స్టాక్ ప్రస్తుతం ఫ్లాట్‌గా కొనసాగుతున్నాయి. కీస్టోన్ రియల్టర్లు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.190 కోట్లకుపైగా సేకరించారు. యాంకర్ ఇన్వెస్టర్లు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, మోర్గాన్ స్టాన్లీ, సెంట్ కేపిటల్ ఒక్కొక్కటి 35శాతం వాటా కలిగి ఉన్నారు. యాంకర్ ఇన్వెస్టర్ పోర్షన్‌లో దేశీయ మ్యూచువల్ ఫండ్స్ ఆదిత్య బిర్లా మ్యూచువల్ ఫండ్, ఐడిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్, క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్ చేశాయి. వీటితోడు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా యాంకర్ ఇన్వెస్టర్లలో భాగంగా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.